NEET - 2026
అన్ని కేటగిరీలలో
10 లోపు 7 ర్యాంకులు
100 లోపు 45 ర్యాంకులు
1000 లోపు 163 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నారాయణ విద్యార్థుల్లో 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ !
NEET - 2026
AIR 1 ARYAN GUPTA App. No. 260410023990 (CIP)
AIR 9 GAURAV SINGH App. No. 260410079810 (nPrep)

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 12+4 వెల: 6.50

47 YEARS OF EXCELLENCE
SRAMAYEVA JAYATHE
NARAYANA® EDUCATIONAL INSTITUTIONS
nLearn® Online learning app

NEET 2026లో తెలుగు రాష్ట్రాల నుండి 2135 వరకు డాక్టర్లను సృష్టించి

నారాయణ విద్యార్థులలో ప్రతి ముగ్గురిలో ఒకరిని డాక్టర్‌ని చేసి 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ

ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో

AIR 1 AIR 2 AIR 3 AIR 9 AIR 9

ARYAN GUPTA App. No. 260410023990 (CIP)
RANVEER KUMAR App. No. 260410035204 nPrep (Gen EWS)
ADITYA SHARMA App. No. 260410342685 nPrep (Gen EWS)
GAURAV SINGH App. No. 260410079810 nPrep
ANUSHKA CHOUDHARY App. No. 260410021314 nPrep (OBC-NCL)

ఓపెన్ కేటగిరీలో
ఆల్ ఇండియా టాప్ 10లో 2 ర్యాంకులు
ఆల్ ఇండియా టాప్ 50లో 10 ర్యాంకులు
ఆల్ ఇండియా టాప్ 100లో 18 ర్యాంకులు

nPrep : Narayana Digital Learning Programme
CIP : Coaching Integration Programme

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

NEET 2026 ఓపెన్ కేటగిరీలో 500 లోపు టాప్ ర్యాంకులు

AIR 15 Krish Gupta App. No. 260411104787 nPrep
AIR 16 Kartik Chaudhary App. No. 260410189559 nPrep
AIR 22 Harshil Gupta App.No. 260410024522 nPrep
AIR 30 Akshit K. Gaur App.No. 260410850821 nPrep
AIR 31 Prakhar Bansal App.No. 260410156444 nPrep
AIR 35 Sabyasachi Laskar App.No. 260410945197 nPrep
AIR 39 Ranveer Kumar App.No. 260410035204 nPrep
AIR 50 Arnav Jindal App.No. 260410211081 nPrep
AIR 56 Bhavika Gupta App.No. 260410343476 nPrep
AIR 58 Anushka Choudhary App.No. 260410021314 nPrep
AIR 71 Bhavyaa Gunwal App.No. 260410001881 Classroom
AIR 72 Krish Chauhan App.No. 260410298589 nPrep
AIR 76 Aditya Sharma App.No. 260410342685 nPrep
AIR 78 Thanth K Vijaybhai App.No. 260410543156 nPrep
AIR 79 Divit Jain App.No. 260410146253 nPrep
AIR 97 Vinayak Garg App.No. 260410140823 nPrep
AIR 125 Srinivasa Reddy. V App.No. 260410246065 Classroom
AIR 142 Chaithra Y App.No. 260410013102 Classroom
AIR 145 Nidhi Yadav. App.No. 260410255961 Classroom
AIR 150 N Sai Shravya App.No. 260411027019 Classroom
AIR 188 R Jaswanth Ram. App.No. 260410271452 Classroom
AIR 194 Lohith Kumar. Y App.No. 260410511141 Classroom
AIR 199 M B Vardhan Reddy. App.No. 260410262142 Classroom
AIR 219 Shreya Kale. App.No. 260410028123 Classroom
AIR 237 Tanush V App.No. 260410280979 Classroom
AIR 238 Eashan Jagdeep D App.No. 260410100984 Classroom
AIR 258 Nishita App.No. 260410340507 Classroom
AIR 316 S Rohith Raju. D App.No. 260410723484 Classroom
AIR 347 Vaibhav Jindal App.No. 260411216433 nPrep
AIR 357 Saisha Jain. App.No. 260410096340 Classroom
AIR 371 Prashil Makwana. App.No. 260410346182 Classroom
AIR 434 Guru Bala Akhil. A App.No. 260411007179 Classroom
AIR 486 M Yashika. App.No. 260410226839 Classroom

Disclaimer: Some students are featured more than once for securing both Open Category and Category ranks.

NEET LONG TERM 2026-27 MERIT CONCESSION

| MARKS IN NEET-2026 | % ON CONCESSIONS | MARKS IN NEET-2026 | % ON CONCESSIONS |
|---|---|---|---|
| >370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 10లో 7 ర్యాంకులు
NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 100లో 45 ర్యాంకులు
NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 1000లో 163 ర్యాంకులు

nConnect Tech-enabled performance tracking

NEET LONGTERM 1st BATCH STARTS FROM 20-07-2026

#YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344
www.narayanagroup.com


47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

NARAYANA® EDUCATIONAL INSTITUTIONS

nLearn® Online learning app

# NEET-2026 ఫలితాల్లో 600 ఆపైన మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు




And Many More...

CIP : Coaching Integration Programme

nPrep : Narayana Digital Learning Programme

## EXTRAORDINARY PERFORMANCE FROM LONG TERM - VAIDYA 2025-26

| STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF | STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF |
|---|---|---|---|---|---|---|---|
| SHRIPARNA KADAM | 130 | 527 | 397 | UTTAKALLA SIRISHA | 242 | 521 | 279 |
| BHUKYA VASINI | 144 | 474 | 330 | ABDULLA SHAIK | 194 | 473 | 279 |
| JALTHARU PRANITHA | 145 | 473 | 328 | BATTULA MADHURI CH | 180 | 452 | 272 |
| KANUMURI VARUN TEJA | 143 | 465 | 322 | LIKHITHA SREE K | 214 | 485 | 271 |
| AKSHITHA | 143 | 459 | 316 | CHITTEM VENNELA | 162 | 433 | 271 |
| SINGANAMALA HARISH | 113 | 422 | 309 | G H RAMASWAMY NAI | 165 | 435 | 270 |
| SINDHU DORNADHULA | 158 | 465 | 307 | KOLEPAKA SMITHA | 155 | 424 | 269 |
| SOWMYA SREE PRATHAKOTA | 120 | 417 | 297 | SIVAKARTHIKEYAN I | 222 | 487 | 265 |
| YUVASRI V | 134 | 426 | 292 | MANNE DHANALAKSHMI | 162 | 425 | 263 |
| KARTHIK M | 154 | 444 | 290 | THARUNI NEELOTPALA K | 200 | 461 | 261 |
| TANISHA MANDLOI | 125 | 409 | 284 | KUMMARI AKHILA | 170 | 428 | 268 |

SCAN QR FOR ADMISSIONS

nConnect Tech-enabled performance tracking

## ADMISSIONS ARE IN PROGRESS FOR ALL COURSES 2026-27

JEE (MAIN+ADV.) | NEET | FOUNDATION | BOARDS

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

As per the information received at the time of publication

#YourDreamsAreOurDreams

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Marks improvement in Long-term Students

| Student Name | NEET 25 (Marks) | Re-NEET 26 (Marks) | Increase in marks |
|---|---|---|---|
| GOLLA SREESANTH | 170 | 557 | 387 |
| EDIGA AKSHITHA | 204 | 620 | 416 |
| J CHARAN KUMAR | 200 | 525 | 325 |
| J RAJ KRISHNA | 224 | 583 | 359 |


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 12+4 వెల: 6.50

Sri Chaitanya

NEET-LONG TERM
VAIDYAH 2027
ADMISSIONS OPEN



NEET 2026 Results

శ్రీచైతన్య మైక్రో షెడ్యూల్స్... క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీలపై తిరుగులేని పట్టు! పక్కా ప్రణాళికతో NEET 2026లో ర్యాంకుల ప్రభంజనం సృష్టించిన ఏకైక సంస్థ శ్రీచైతన్య!

# వేలాది ర్యాంకులతో విద్యార్థులను గెలిపించిన ఉత్తరాంధ్ర శ్రీచైతన్య



NEET 2026 టాప్ ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులతో అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన, శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ బొప్పన

## ఆలిండియా ఆల్ కేటగిరీల్లో టాప్ 10 లోపు ర్యాంకులు

- 2 RANK — RANVEER KUMAR, APPL.NO: 260410035204 (Gen-Ews) (DLP)
- 2 RANK — తెలంగాణ విద్యార్థి — PORIKA SUNNY, APPL.NO: 260410688632 (ST)
- ALL INDIA 3 RANK — UPLAKSHYA GOYAL (DLP), Appl No: 260410040821
- ALL INDIA 3 RANK — KETHAVATH PRANITH (ST), Appl No: 260410224962
- 5 RANK — ఆంధ్రప్రదేశ్ విద్యార్థి — BURA SAI SHARAN, Appl No: 260410265143
- 6 RANK — తెలంగాణ విద్యార్థి — K HANEESH, Appl No: 260410276126 (OBC-NCL)
- 9 RANK — GAURAV SINGH, Appl No: 260410079810 (DLP)

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు 85 ర్యాంకులు

| RANK | Name | APP. NO. |
|---|---|---|
| 103 | K HARIKA DEVI SRI ANUHYA | 260410287893 |
| 108 | PRIYANSHU LAMBA | 260410653073(DLP) |
| 118 | ABHIRAM M | 260410873752 |
| 123 | D SHREEGOPAL AGRAWAL | 260410037261 |
| 126 | VADDEPALLI DUSHYANT | 260410770172 |
| 156 | K V MAHANT AKSHAJ REDDY | 260410218503 |
| 158 | MAMIDI CHAITANYA | 260410474980 |
| 159 | UNNATHI JONNALA | 260410253585 |
| 167 | RAGHURAM M | 260410875192 |
| 184 | SPARS GARG | 260410011215(DLP) |
| 214 | HARSH SINGH | 260410003723(DLP) |
| 223 | VANNALI SIRI CHANDANA | 260410856184 |
| 239 | THALARI SAAI KATHIK | 260410229656 |
| 244 | H VENKATESH SHOLAPURKAR | 260411356794 |
| 259 | SAFIYASH | 260410954332(DLP) |
| 271 | SAI JITESH GOLLA | 260410938692 |
| 276 | AYUSH PRASAD | 260410471726 |
| 277 | T AJAY GOUD | 260410984359 |
| 282 | KAMIREDDY GNANA VENKAT | 260411027168 |
| 283 | GORRELA SAMPATH DIKSHIT | 260410393054 |
| 287 | SELVANITHIESH N | 260410118301 |
| 291 | K S DHEVESH KARTHIK | 260410350590 |
| 292 | M VENKATA NAGASAI RUPAK | 260410293252 |
| 352 | SEELAVALASA UTTAMRAMSAI | 260410295190 |
| 359 | ATYAM SAKET | 260410297514 |
| 368 | AVANEESH C CHINIWAL | 260410168350 |
| 393 | SUDHARSAN MS | 260410847664 |
| 406 | YERRA ABHIGNA SREENIDHI | 260410448865 |
| 416 | DURGA BS | 260410077099(DLP) |
| 423 | JAVVAJI SIVA NISHANTH | 260410852525 |
| 436 | LIKHITH P GOWDA | 260410864203 |
| 472 | SAGAN J S | 260410735807 |
| 494 | PORIKA SUNNY | 260410688632 |
| 513 | SHAIK MOHAMMAD REHAN | 260410449604 |
| 521 | SRIKRISHNA S | 260410517939 |
| 533 | PAILLA REVANTH REDDY | 260410449523 |
| 549 | M MARUTHI SATYA SRIKAR | 260410805228 |
| 596 | HEMATEJ JANGAM | 260410425523 |
| 599 | N SASHIVADAN REDDY | 260410783943 |
| 610 | KETHAVATH PRANITH | 260410224962 |
| 621 | SAHITI GEETIKA GUNITHI | 260410461348 |
| 624 | SAMBANGI JASWANTH NAIDU | 260410378440 |
| 625 | VENUTHURLA JANVITHA | 260410331110 |
| 639 | GUDEPU KRISHNA ADVIKA | 260410366840 |
| 645 | VARSHITA SRI SAI VEMULAPALLI | 260410908906 |
| 658 | PERIKETI ANURAAG | 260410303523 |
| 663 | S M NOOR UL HASSAN | 260410299940 |
| 694 | KAPADIA DARSHIL VIMAL | 260410131865(DLP) |
| 711 | GODA ADITYA | 260410491232 |
| 754 | TARUN S S | 260410040567 |
| 759 | PAARTH KUMAR CHOUDHARY | 260410261254 |
| 764 | UPPALAPATI BHAVITHA | 260410250065 |
| 769 | DANDAMUDI JAGRUTHI | 260410451841 |
| 823 | NAGABOOPATHY A N | 260410450529 |
| 862 | J KRISHNA CHAITANYA | 260410257706 |
| 864 | SURYA S | 260411051017 |
| 873 | ERINA FARAZ FARISHTA | 260410719096 |
| 890 | NARRA NIKHIL | 260410254661 |
| 891 | LOHIT GANDRA | 260410257394 |
| 905 | AVULA HARSHITH | 260410229729 |
| 959 | DAYANITHA P | 260411326918 |
| 962 | KIRTI | 260410327306 |
| 965 | ELAVALA BHAVADEEP REDDY | 260410415225 |
| 966 | K SIDHARTH | 260410279457 |
| 967 | SRIPATHI VAISHNAVI | 260410784148 |
| 970 | KOTTANA SAI BHAVYA | 260410391615 |
| 992 | H SINGH SARANGDEVOT | 260411038488(DLP) |

*Congratulations to Students, Parents & Staff*

మన విజయవాడ గాయత్రి నగర్ క్యాంపస్‌లో NEET-2026 లో 720 కి 720 మార్కులు సాధించడమే లక్ష్యంగా లాంగ్‌టర్మ్‌లో 330 మందికి తెలుగురాష్ట్రాల బాలికల కొరకు స్పెషల్ బ్యాచ్

## Sri Chaitanya VAIDYAH MISSILE-720 Programme

మరిన్ని వివరాలకు: 91779 54222, 98843 94035, 80082 32244, 89772 88668

Merit concessions based on NEET-2026 Marks in Andhra Pradesh

| Marks range | Concession |
|---|---|
| >450 | 90% |
| 440 to 449 | 80% |
| 430 to 439 | 70% |
| 420 to 429 | 60% |
| 410 to 419 | 50% |
| 400 to 409 | 30% |
| 390 to 399 | 20% |

Note: above concessions are applicable upto 24th July 2026

VISAKHAPATNAM: BOYS RESI: SRI PADHA BHAVAN, DWARAKANAGAR-9177524187, 8106034888| GIRLS RESI: SRI VAIBHAVI CAMPUS, WALTAIR UPLANDS-8790563336, 7396555694 | SRI PADHA BHAVAN, BOYAPALEM 9494012024, 7989126399, 9177201369 | DAYS: SRI PADHA BHAVAN, DWARAKANAGAR 9177524187, 8106034888 | SOUDHAMINI SOUDHA CAMPUS, GAJUWAKA 9177643514, 9908953988 | RAMAN BHAVAN, KURMANNAPALEM-8985645131,9848375896 | VIJAYAWADA: GIRLS RESI: SRI VYBHAVI-8008232244, 9515914411 | BOYS RESI: SRIPRADHA BHAVAN-9177954222,8977288668, 9100085360 | DAYS: INDRA TOWERS - 9676398777, 8142566888, 9849488444 |TIRUPATHI: DAYS & RESI BOYS:MAIN CAMPUS: 0877-2284474, 0877-2252535, 9966445018, 9912340877 | VEDA VYAS BHAVAN-3-8978333491 | DAYS & RESI GIRLS: VEDA VYAS BHAVAN-1- 9100091734, 9398279448 | NELLORE-9701977666 | KURNOOL: DAYS: PADMAVATHI BHAVAN-9494668663, 9515982277 | ANANTHAPUR-9100026952, 9704511666 | KAKINADA: DAYS & RESI: KAKINADA CAMPUS - 9494666361, 9493788099 | RAJAHMUNDARY: 9652990151, 9177665465 | GUNTUR: DAYS & RESI: NEET LONG TERM CAMPUS- 9704288444, 9502875525, 9177503618, 9100918604 | TIRUPATHI: VEDAVYAS-1: 9100091734, 9398279448 | VEDAVYAS-3: 8978333491 | MAIN CAMPUS: 0877-2284474, 0877-2252535, 9966445018, 9912340877

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Scan the QR code for Registration

Sri Chaitanya ACADEMY — India's Most Trusted Result-Oriented Coaching Center! — ADMISSIONS OPEN NEET & IIT-JEE 1 & 2 Years Courses

VISAKHAPATNAM: DWARAKA NAGAR - 91774 44307, 95151 11047 | GAJUWAKA - 95152 22373, 70931 85111

Know Your Place Among Crores of Students

Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...

India's largest scholarship amount — Get UPTO 100% SCHOLARSHIP* • NASA Trips • Gadgets • Cash Prizes

SCORE 2026 FOR GRADES 3-11 — INDIA'S LARGEST TALENT SEARCH EXAM — Sri Chaitanya Outstanding Achiever Reward Examination

For students of classes 3 to 11 (CBSE & STATE) — శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్ — Sri Chaitanya Educational Institutions — Infinity Learn

రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి — Scan the QR code for Registration

Exam Dates 4 అక్టోబర్ & 11 అక్టోబర్ 2026

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50


విజయవాడ జిజిహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు 7లో

సాంస్కృతిక ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్: మంత్రి దుర్గేష్

# కూత పెట్టిన తొలి హైడ్రోజన్ రైలు

### హర్యానాలోని జింద్‌లో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

### పచ్చదనం పరిరక్షణ కోసం రైల్వేలో ఇది చరిత్రాత్మకం: ప్రధాని

### జపాన్, చైనా, అమెరికా తర్వాత భారత్‌లోనే హైడ్రోజన్ రైలు

**చండీగఢ్,జులై 17:** దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని మోడీ శుక్రవారం హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోడీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని >>7


శుక్రవారం హర్యానాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# దక్షిణాదిలో నం.1 రాష్ట్రంగా ఏపి

### మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

### వర్చువల్‌గా 75 స్టేషన్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర అని, రైల్వే స్టేషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంకింద12.56 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రగ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల >>7


శుక్రవారం కమ్యూనికేషన్ అధికారులతో మాట్లాడుతున్న సిఇసి జ్ఞానేశ్ కుమార్

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

### బెంగాల్‌లో అత్యధికంగా 93.7% పోలింగ్

### మీనాక్షి నటరాజన్ నామినేషన్ నిర్ణయం ఆర్వోదే

### 'సర్' తర్వాత సిఎం రేవంత్‌కు రెండు ఓట్లుండవు

### మీడియా, కమ్యూనికేషన్ అధికారుల మీట్‌లో సిఇసి జ్ఞానేశ్ కుమార్

**హైదరాబాద్,జులై 17: ప్రభాతవార్త, ప్రధానప్రతినిధి:** దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ఈప్రక్రియలో భాగస్వాములందరికీ కీలక బాధ్యతలుంటాయని ఎన్నికల కమిషన్ అందరినీ సమన్వయం చేసుకుంటూ సజావుగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు నిరంతరం కృషిచేస్తుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయంలో దేశ వ్యాప్తంగా మీడియా, కమ్యూనికేషన్ అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన అనేక విషయాలను వెల్లడించారు. ఎన్నికలసంఘం ప్రతి ఒక్క కార్యాచరణ కూడా రాజ్యాంగానికి లోబడి ఉంటుందని, ఎన్నికల చట్టాలు, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా జారీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు, అభ్యర్థుల్లో అవగాహన పెంచేందుకుగాను >>7

# ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త

### వికసిత్ భారత్ ఎన్డీయే లక్ష్యం

### సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి సహకరిస్తున్నాం: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

### ప్రజల వద్దకే రుణాలు అసాధారణం: సిఎం చంద్రబాబు

### వివిధ వర్గాలకు రూ.3,216 కోట్ల రుణాలు పంపిణీ


శుక్రవారం నరసరావుపేటలో జరిగిన రుణమేళాలో చెక్కులు పంపిణీ చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, సిఎం చంద్రబాబు తదితరులు

**నరసరావుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నరసరావుపేటలో భారీ రుణమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకేవెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలేకాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చ డానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేర డానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీషెడ్యూలుచేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు.ఇందులో భాగంగా 15వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకురుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం.మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా >>7



# 'తల్లికి వందన'ం 22న ఖాతాల్లో జమ

### 1 నుంచి ఇంటర్ దాకా 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి

### గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీలకూ వర్తింపు: మంత్రి లోకేష్

**విజయవాడ.జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం అర్హుల వివరాలు మనమిత్ర, లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకూ 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు.తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవోను విద్యామంత్రి నారా లోకేష్ విడుదల చేసారు.చదువుకునే ప్రతి చిన్నారికి తల్లికి వందనం పథకం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంచేశారు. ఏ మంచి పని చేపట్టాలన్నా తల్లిని తల చుకుని ప్రారంభిస్తారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.పిల్లల బంగారు భవిష్యత్తుకు భరోసానిచ్చేందుకు విద్యాశాఖను చేపట్టిన నారా లోకేష్..పిల్లల చదువులకు మూలధనంగా అందించే ఆర్థిక సాయం పథకానికి తల్లికి వందనంగా నామకరణం చేశారు. చదివే పిల్లలు అందరికీ వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఎన్నికలకు ముందు యువగళంపాదయాత్రలో ఇచ్చిన మాట తూచా తప్పకుండా అమలుచేశారు. రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా జీవో విడుదల చేశారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రూపొందించేందుకు లోకేష్ ఒక బృహత్తర యజ్ఞం చేపట్టారు. తల్లికి వందనం దేశంలోనే విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అతి ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకంగా నిలుస్తోంది. ఎటువంటి ఆంక్షల్లేకుండా..పిల్లలను చదివించడమే అర్హతగా రూపొందించిన తల్లికి వందనం పథకం నిధులు ఈనెల 22వతేదీ నుంచి 24వరకు తల్లుల ఖాతాలకు జమ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. వరసగా రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే నిధులు విడుదల చేయడం పిల్లల >>7



# బ్రిటన్ కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్ ఎన్నిక

### 59వ పిఎంగా 20న బాధ్యతల స్వీకారం

**లండన్,జులై 17:** బ్రిటన్ అధికార లేబర్ పార్టీకి కొత్త నాయకుడిగా ఆండీబర్న్‌హామ్ ఎన్నికయ్యారు. దీంతో ఆయనసోమవారం అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ 59వ ప్రధానమంత్రిగా బాధ్య తలు చేపట్టనున్నారు. లండన్‌లో నిర్వహించిన లేబర్ పార్టీ ప్రత్యేకసమావేశంలో పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్‌పర్సన్ షబానా మహమ్మద్ అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా షబానా మహమ్మద్ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ ఒక్కరే ఉన్నారు. అందువల్ల ఈ ఎన్నికలో ఎలాంటి ఉత్కంఠ నెలకొనలేదని వ్యాఖ్యానించారు. సోమవారం >>7

# రొయ్యల మేత ధరలు తగ్గించండి..

### పొగాకు రైతులను వెంటనే ఆదుకోండి: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** రొయ్యల మేత తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను స్థిరీకరించేందుకు కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రొయ్యల మేతకు వినియోగించే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగటం ఆక్వా సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కారణంగా సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా తన ఇంటికి వచ్చినప్పుడు ఘనస్వాగతం పలికారు.ఈ క్రమంలోనే అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకొచ్చారు. లక్షలాది మంది రైతులు, కార్మికులు, ప్రాసెసింగ్ కేంద్రాలు, ఎగుమతి దారులు, హేచరీలు, మేత తయారీ దారులు ఇతర అనుబంధ రంగాలకు ఆక్వా పరిశ్రమ ఉపాధి కల్పిస్తోందని సీఎం వివరించారు. మేత లభ్యతలో చిన్న అంతరాయం కూడా ఆక్వా రైతుల మనుగడ, ఎగుమతులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతోందని తెలిపారు. రొయ్య మేత తయారీదారుల >>7




# నేడు నింగిలోకి విక్రమ్-1రాకెట్


### ఉదయం 6 గంటల నుంచి కౌంట్ డౌన్

**సూళ్లూరుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రథమంగా ఇస్రో, స్వదేశీ ప్రైవేట్ కీలక భాగస్వామ్యంతో రూపొందించిన విక్రమ్ వన్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శనివారం ఉదయం 6 గంటలకు కౌంట్ డౌన్ మొదలుపెట్టి 11గంటల 30నిమిషాలకు రాకెట్ను నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని ప్రథమ లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరుగునున్నది. చిన్నపాటి రాకెట్ కావడంతో కేవలం ఐదున్నర గంటల కౌంట్ డౌన్‌తో ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇస్రోశాస్త్రవేత్తలు పూర్తిచేశారు. హైదరాబాదుకు చెందిన స్పేస్ టెక్‌స్టార్ట్ అప్ సమస్థ రూపొందించిన విక్రమ్1 అనే ఈ రాకెట్ భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జ్ఞాపకార్థం విక్రమ్ అని పేరు పెట్టారు. ఈ చారిత్రత్మకమైన ప్రయోగానికి మిషన్ ఆగమన్ అనే నామకరణం చేశారు. విక్రమ్ రాకెట్ 24మీటర్ల ఎత్తు గల మల్టీ స్టేజ్‌లు కలిగి ఉన్న రాకెట్.రాకెట్ బరువును తగ్గించి,ఎక్కువ బరువును మోసుకెళ్లే విధంగా ఆల్ కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో ఈ రాకెట్ ను తయారు చేశారు.ఈ రాకెట్ ప్రయోగంలో నాలుగు దశలు ఉంటాయి మూడుదశల్లో ఘన ఇంధనం నాలుగో దశలో కక్ష్యను కచ్చితంగా సర్దుబాటు చేయడం కోసం హైపర్ గోలిక్ ద్రవ ఇంధనాన్ని ఉపయోగిస్తారు. ఈ రాకెట్‌లో త్రీ డి ప్రింటెడ్ ఇంజన్లు ఉపయోగించడంతో ఇది 350 కేజీల బరువు గల చిన్న ఉపగ్రహన్ని భూమికి 450కిలో మీటర్ల ఎత్తులో గల లియో ఆర్బిట్‌లోకి లేదా 250 కిలో మీటర్ల దూరంలోని సూర్య సమ కాలిన కక్షలోనికి ప్రవేశ పెట్టేందుకువీలుగా ఈ రాకెట్ను రూపకల్పన చేశారు.ఈ రాకెట్ ద్వారా ఒకే ప్రయోగంలో బహుళ ఉపగ్రహాలు వేర్వేరు కక్షలోకి ప్రవేశపెట్టే సామర్థంతో ఈ రాకెట్ పనిచేస్తుంది.

# 26న రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి


ప్రగడ కోటయ్య(ఫైల్)

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాబంధు, రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నారు. ఈ మేరకు కూటమి ప్రభు త్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో చేనేత రంగ పటిష్టత ప్రగడ కోటయ్య ఆది నుంచి అలుపెరగని కృషి చేశారు. స్వాతంత్రం రాకముందు, వచ్చిన తరవాత రాష్ట్రంలో నేతన్న జీవన ప్రమా ణాలు మెరుగుపరచడానికి, నూలు సరఫరాకు ఉద్యమాలు నడిపిన చరిత్ర ప్రగడ కోటయ్యది. 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30వరకు కోటయ్య సత్యాగ్రహం నిర్వహించారు. పదివేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.దీంతో ఆనాటి కేంద్రప్రభుత్వం దిగి వచ్చి, ప్రగడ కోటయ్య డిమాండ్లకు అంగీకారం తెలపడంతో 75రోజుల పాటు సాగిన సత్యగ్రహం ఉద్యమాన్ని కోటయ్య విరమించారు. నేతన్నలకు మెరుగైన జీవనం అందించడానికి కోటయ్య జైలు జీవితం సైతం అను భవించారు. నెల్లూరు, చీరాల,రాజమండ్రిలో సహకార నూలు మిల్లుల ఏర్పాటుకు కృషి చేశారు. >>7




# రాజ్యాంగ సవరణ బిల్లుకు బ్రేక్

### • ప్రభుత్వ ప్రతినిధుల క్రిమినల్ కేసుల వ్యవహారంపై బిల్లు • వర్షాకాలం సమావేశాల నుంచి మినహాయింపు! • జెపిసి నివేదిక ఆలస్యమయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,జులై 17:** దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఈ వివాదాస్పద బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకూడదని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) తన నివేదిక సమర్పణకు మరికొంత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ అనెక్స్‌లో బిజెపి ఎంపీ, జెపిసి ఛైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన శుక్రవారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025పై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, న్యాయపరమైన చిక్కులు, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలించేందుకు మరింత సమయం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. దీంతో అదనపు సమయం కోసం కేంద్రాన్ని కోరింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు, అరెస్టుల అంశానికి సంబంధించి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. బిల్లు ప్రకారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైలులో ఉండి బెయిల్ పొందలేని పరిస్థితి ఏర్పడితే పదవులు కోల్పోయే విధంగా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయవర్గాల్లో తీవ్రచర్చకు కారణమైంది. ప్రతిపక్షాలు ఈబిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా అధికార పక్షం మాత్రం పాలనలో పారదర్శకత, నైతికత పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వాదిస్తోంది. 130వ సవరణ బిల్లుపై ఏర్పాటైన జెపిసి ఇటీ వల సభ్యులకు పంపిణీ చేసిన తన ముసాయిదా నివేదికలో ఐదు సిఫారసులు చేసింది.శుక్రవారం ఒక్కో సిఫారసుపై కమిటీ విడివిడిగా ఓటింగ్ నిర్వహిస్తున్న సమయంలో మరిన్ని సంప్రదింపులు, సభ్యుల మధ్య చర్చ అవసరమని నిర్ణయించారు. ముసాయిదా ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడంతో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ,ఎన్‌సిపి శరద్‌పవార్‌పార్టీ ఎంపి సుప్రియా సూలే తాము సమర్పించిన అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్నారు.

వార్త


ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

న- బెర్ట్రండ్ రస్సెల్

# స్వయంకృతాపరాధమే!

ఎవ్వరికోసం ఎవరున్నారు పొండిరా పొండి! అన్న 'ధర్మదాత' సినిమాలో ఓ తండ్రి తన్నొదిలి వెళ్లిపోతున్నబిడ్డల్ని ఉద్దేశించి చేసిన ఆక్రందన చరణాలు గుర్తొస్తున్నాయంటే అంతకు మించిన ఉదంతమేదో మదిలో కదలాడుతున్నట్లే ఉంది. ఇప్పుడలాంటి మాటలే పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నోటంట వినిపిస్తున్నాయి. ఎంత మంది తన్నొదిలి వెళ్లిపోయినా తనకేంకాదని ఎంతో నిర్భీతిగా చెప్తున్నారు. ఆమె, ఆమె పార్టీ ఓటమి చెందినప్పట్నించీ రోజుకొక్కరుగా, లేకుంటే సమూహాలుగా తృణమూల్ కాంగ్రెస్‌ను వదిలిపెట్టి బయటపడిపోతున్నారు. అయినా ఆమెకు జంకూబొంకూలేదు. ఇంకెంత మంది వెళ్లిపోతారో మొహమాటం లేకుండా వెళ్లిపోవచ్చునంటున్నారు. ఎంత ధీమాయో ఆమెకి.ఇంత క్రితం వ్యవహారశైలిలో ఇంతే ధీమాగా ఉండే మాజీ ప్రధాని ఇందిరాగాంధీని చూసాం. భారతదేశంలో,ప్రాంతీయ రాజకీయ పార్టీల పుట్టుక, ఎదుగుదల ఎంత విచిత్రంగా ఉంటుందో దాని ఉత్థానపతనాలూ అంతే విచిత్రంగా ఉంటాయి. అదే సమయంలో 'అధికారాంతమున చూడవలెనన్నట్లు ఎంతటి వారికైనా అధికారం చలాయించినంత కాలమే తమ మాట చెల్లుబాటు అవుతోంది తప్ప ఆ తర్వాత వారికి మాటలు చెల్లుబాటు కావు. అధికారమున్నప్పుడు వందిమాగధులు, బజాభజంత్రీలు సర్వసాధారణం. ఆ తర్వాతే వారి తిప్పలు చూడాలి. పలుకరించే వారుండరు. వారు అధికారంలో ఉన్నప్పటి మంచి చర్యలు కూడా ప్రజావ్యతిరేక చర్యలుగా చిత్రీకరించబడతాయి. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓడినా ఆమె ఎమ్మెల్యేగా గెలిచి వుంటే పార్టీలో చీలికలు వచ్చి ఉండేవి కాకపో వచ్చు. ఎప్పుడైతే తాను ఓడారో అప్పుడే ఆమెకు చీడ మొదలైంది. పార్టీ అధ్యక్షురాలిగా ఉంటే ఉందు లేకుంటే అన్నంత స్థాయిలో ఆమెకు అంతక్రితం పరిపాలనలో ఉన్న సందర్భంలో ఆమె అడుగులకు మడుగులొత్తినవారే ఎదురు తిరిగారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన నిర్ణయాలను ఇప్పుడు విమర్శిస్తున్నారు. అదే ఆమె మళ్లీ నెగ్గి అధికారంలో ఉండిఉంటే వీళ్లంతా మళ్లీ పదవుల కోసంఆమెను దండకాలతో వల్లించేవారు. కానీఇప్పుడైతే తాజా పరిస్థితుల రీత్యా దండ ఎప్పుడు వేద్దామా? అని ఎదురు చూస్తున్నారని చెప్పకతప్పదు. పార్టీ ఓటమి తర్వాత మమతా బెనర్జీ నాయకత్వానికి కొత్త సవాళ్లు ఎదురయ్యాయి. తిరుగుబాటు వర్గాల ఉనికి, బహిష్కృతులైన వారో, రాజీనామాలు సమర్పించిన వారికి అధికారబిజెపి ఇస్తున్న వత్తాసు కారణంగా ఆమె మిక్కిలి నలిగిపోతున్నారు. ఇవన్నీ అవకాశ రాజకీయాలకు పరాకాష్ఠ. ఇందుకు ఎవరికీ, ఏరాజకీయ పార్టీకీ మినహాయింపు లేదు. ఆమెతో విబేధించిన లోక్‌సభ సభ్యులు చాకచక్యంగా మరో గ్రూపు కట్టడంతో వారి కోసం ఎన్నికల కమిషన్‌లో నమోదైన దేశవ్యాప్త ప్రజలెవరికీ తెలియని ఓ రాజకీయ పార్టీ. నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఒక్కసారిగా తెరపైకొచ్చేసింది.వామపక్షాల సుదీర్ఘ పాలనకు ముగింపుతెచ్చి అధికారంలోకి వచ్చిన తృణమూల్‌కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మమతాబెనర్జీ దాదాపు 3టర్మ్‌లు ఏకఛ్ఛత్రాధిపత్యంగా పాలించారు. వామపక్షాల కంచుకోటను బద్ధలుకొట్టడం చాలాకష్టమని తెలిసినా ఎదురొడ్డి పోరాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏకు ఆధిపత్యం వహిస్తున్న భారతీయజనతా పార్టీపశ్చిమబెంగాల్‌లో ప్రాభవం కోసం ఎప్పుడైతే పావులు కదుపుతుందో అప్పట్నించే తృణమూల్ కాంగ్రెస్ కాస్త డిఫెన్స్‌లో పడింది. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండి సజావుగా రాష్ట్రపాలన సాగించడంలో ఆమె వెను కడుగు వేశారు. పైగా సాధారణ పరిపాలనాంశాలను రాజకీయ యోచన వైపు నడిపించి నవ్వులపాలయ్యారు. జనంలో ఆమెకు నిరాదరణ ఉందన్న విషయాన్నిగుర్తించ లేకపోయారు. స్వరాష్ట్రంలో 15ఏళ్లపాటు ఆధిపత్యం చలాయించి తాజా ఎన్నికల్లో ఓటమి ఆమె స్వయంకృతా పరాధమే అయినా తన శక్తినంతా కూడకట్టి కేంద్ర ప్రభుత్వం మీద ప్రయోగించారే తప్ప పార్టీ నిర్మాణం కోసం, కార్యకర్తల్లో విశ్వాసం కల్పించే ప్రయత్నం చేయలేకపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాయకత్వశైలి, సంస్థాగత బలహీనతలను సమీక్షించుకుని మళ్లీ కూడగట్టుకు నేందుకు ప్రయత్నించడం అవసరం.కానీ మమతాధోరణిలో రాజీవైఖరి కనపడడం లేదు. మళ్లీ వామపక్షాలు పుంజుకోడానికిఅవకాశాలు కల్పిస్తున్నట్లుగా విశ్లేషకులు సైతం భావిస్తున్నారు.పశ్చిమ బెంగాల్లో నిరుద్యోగంపాలు ఎక్కువే. పరిశ్రమల అభివృద్ధిపై ఆశలు అడియాసలయ్యాయి. అవినీతి ఆరోపణలను పెద్దగాపట్టించుకోలేదు. ప్రతిపక్షాల మాటంటేపడేది కాదు. అధికార కేంద్రీకరణతో పాటు, బంధుప్రీతిగా చెప్పబడిన తన మేనల్లుడికి అధికార కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించడం పార్టీ శ్రేణులకు రుచించలేదు. సంస్థా గత ఐక్య విషయంలో అడ్డొచ్చిన అన్నిఅంశాలను పరిశీలించి విశ్లేషించుకుని తగు నిర్ణయాలు తీసుకుంటే ఆ పార్టీకి మనుగడ ఉండే అవకాశముంది. లేకుంటే ఏ రాజకీయ పార్టీయైనా ప్రజాదరణకు దూరమై కాలగర్భంలో కలిసిపోయినా ఆశ్చర్యం లేదు. ఇప్పుడు అధికారం లేకపోవచ్చు.కొద్దోగొప్పో చెప్పుకోదగినస్థాయిలోఎమ్మెల్యేలు గెలిచారు. ఎఇపీలు కూడా ఉన్నారు. ఎంపీలుగ్రూపులుగా వేరే ఊరూ పేరులేని రాజకీయ పార్టీకి చేరబడిపోయి అనర్హతవేటు నుంచి గట్టెక్కారు.ఎవరినీ నమ్మలేక కలకత్తాలోని పార్టీ కార్యాలయాల భవనాలనూ కాపాడుకోలేని పరిస్థితి ఉంది. అధికారం ఉన్నా లేకున్నా తాము జనంతోటేనన్న స్పష్టమైన సంకే తాలు పంపాల్సిన బాధ్యత మమతాబెనర్జీపైఉంది. రాజ కీయాలనడపడంలో సంఘర్షణ వైఖరి తగ్గించుకోవడం కలిసొస్తుంది.

జ్ఞానం ఉపదేశాల వల్ల, ఉపన్యాసాలు వినడం వల్లరాదు, అనుభవపూర్వకంగా మాత్రమే వస్తుంది.



మార్షల్

తనకోసం జీవించువాడు సామాన్యుడు, ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు, మహనీయుడు.



బైరన్

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

**తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈ పరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయం విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమై ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధై పోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నం పెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగి కృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరిద్దరు కాదు వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటి నుండి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశించిన మేరకు రైతులకు ఊరట కల్పించలేకపోతున్నారు. మానవుడు చేస్తున్న దగాలే కాదు ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడా రైతన్నలపై పిచ్చిబట్టి, పగబట్టి, వ్యవహరిస్తున్నదేమోనని పిస్తున్నది. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు ఛాయలు నెలకొన్నాయి. ఎల్‌నినో కారణంగా దేశంలో వ్యవసాయం సంక్షోభంలో పడే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఈ ఖరీఫ్ సీజన్‌పై ప్రభావం చూపుతున్నది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడిన ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ సంక్షోభం ఏర్పడి వ్యవసాయానికి కోలుకోలేని దెబ్బతగులుతుందని చెప్తున్నారు. దేశ వాతావరణ పరిస్థితులపై 'క్లైమేట్ ట్రెండ్' సంస్థ ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. భారత్‌లో అంతంత మాత్రంగా ఉన్న వర్షపాతం సూపర్ ఎల్‌నినో ఏర్పడడంతో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. దేశంలో నైరుతి రుతుపవనాల అంతరాయంతో పాటు అనిశ్చిత స్థితికి దారితీస్తుందంటున్నారు. తెలుగు రాష్ట్రాలను పరిశీలించినా అధిక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారికంగానే ప్రకటించారు. సాధారణంగా తెలంగాణలో కోటిముప్పైనాలుగు లక్షల ఎకరాలకుపైగా ఖరీఫ్‌లో సాగవుతుంది. ఈ నెల మొదటి వారం వరకు యాభైఐదు లక్షల వరకే సాగు చేశారు. అందులో వరి 6.4 శాతం మాత్రమే. వరి సాగు ఖరీఫ్‌లో సాధారణంగా 70 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటి నుండి అన్నీ సజావుగా సాగినా ఈసారి ముప్పై లక్షలకు మించదని చెప్తున్నారు. దేశవ్యాప్తంగా యాభై రెండు శాతం సాగు వర్షాధారం మీదనే ఆధారపడి ఉంది. ఇవే పరిస్థితులు కొనసాగితే విత్తిన మెట్ట పంటలు కూడా దక్కే అవకాశాలు లేవు. ఇప్పటికే నీటి కోసం నోరెళ్ల పెడుతున్నాయి. పప్పు దినుసులు సాగు ఇప్పటికే తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో మరింత దిగజారిపోయే ప్రమాదకర సంకేతాలు వెలువడుతున్నాయి. పప్పుధాన్యాల ధరలకు అదుపు ఉండదు. కృష్ణా, గోదావరి వాటి ఉపనదులపైఉన్న ప్రాజెక్టుల ఆయకట్టులో పంటల సాగు పరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉంది. ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితులు రాబోతున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు చెపుతున్నా అందుకు తగినట్లుగా ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు దృష్టి పెట్టాలని పాలకులు పదేపదే చెప్తున్నారే

ఒక్క మాట

తప్ప నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం లేదు. ఇందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, రైతులకుఅందుబాటులో లేవు.ఉన్నత స్థాయిలో ఆదేశాలు ఇస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు యధావిధిగా మోసపోతూనే ఉన్నారు. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నా, తమకు సేవలుచేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. ఈ యేడాది కూడా ఆదిలాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ ఎత్తునే నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. పంపిణీ అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పది శాతం కూడా ఉండకపోవచ్చు. ఈ నకిలీ నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు కట్టడి చేయలేకపోతున్నారు. ఇక మార్కెట్ మాయాజాలం గురించి ఎంత తక్కువ చర్చిస్తే అంత మంచిదేమో. యేడాది యేడాదికి దళారీల దోపిడీలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత పెరగడంతో వన్య ప్రాణులు మైదాన ప్రాంతంలోకి ముఖ్యంగా పంటలకు భారీ నష్టం కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో కోతులు, పందుల బెడద తీవ్రమైంది. ఒకటి, రెండు కాదు. వేలాది ఎకరాల్లోని పంటలు ధ్వంసమైపోతున్నాయి. రైతులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే ఇంతటి కష్టనష్టాల సాగులో మునిగితేలుతున్న రైతన్నలకు ఇప్పుడు ఎల్‌నినో రూపంలో వస్తున్న కరవుతో కోలుకోలేకుండాపోతారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. ఎన్నో సంక్షేమకార్యక్రమాలు చేపడుతున్నారు.కానీ అవి ఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. తమకు జరిగిన అన్యాయాలను నిరసిస్తూ అన్నదాతలు అప్పుడప్పుడు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తమ సమస్యలు పాలకుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం సంఘటితం కాలేకపోతున్నారు. అందుకు వారికున్న ఇబ్బందులు వారికున్నాయి. గత రెండు శతాబ్దాలుగా పరిశీలించినా ఏదో ఒకటి, రెండు సార్లు తప్ప రైతులు సంఘటితంగా ఉద్యమించిన సందర్భాలు లేవని చెప్పచ్చు. కేంద్ర ప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది. రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. కేవలం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకే ఒక వ్యూహం ప్రకారం ఈసంస్కరణలు తీసుకువచ్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకే ఈ మూడు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దాదాపురెండు లక్షల మందికిపైగా రైతులు యేడాదికిపైగా దేశ రాజధాని ఢిల్లీ చుట్టూ నిరసనలు కొనసాగించారు. ఈనిరసనల్లో వందలాది మంది మరణించారు. ఒక దశలో నిరాశ చెందిన రైతు తన చావుతోనైనా పరిస్థితి మారుతుందనే ఆశతో ప్రాణాలు విడుస్తున్నట్లు లేఖ రాసిపెట్టి తనువుచాలించారు.రైతులు సంఘటితంగా ఇటీవల కాలంలో పోరాటం జరిపిన సమ్మెగా దీన్ని పేర్కొనవచ్చు. అంతకుముందు బ్రిటిష్ పాల కుల చర్యలకు నిరసనగా 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతులు ఉద్యమించారు. ఆనాడు కూడా బ్రిటిష్ ప్రభుత్వం మూడు చట్టాలను తీసుకువచ్చింది. ఆచట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'పంగ్డీ సంబల్ జట్టా' పేరుతో పెద్ద ఉద్యమంజరిగింది. తలపాగ సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దాన్ని భద్రంగా కాపాడుకోవాలనే నినాదంతో సాగిన ఆ ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వం చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు.ఆతర్వాత 1930ప్రాంతంలో కరెంటు, నీటి బిల్లులు మాఫీ చేయాలని తదితర ముప్పైఐదు డిమాండ్లు ఢిల్లీని చుట్టుముట్టిన రైతు ఉద్యమానికి తలవంచిన ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అధిక శాతం డిమాండ్లను అంగీకరించింది. మొన్న కేంద్రప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లకు అంగీకరించి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకుంది. ఏది ఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈపరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనేవిషయంవిస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. ●

# పర్యాటక రంగంలో భద్రతకే మొదటి ప్రాధాన్యత

సి.హెచ్.ప్రతాప్

భారతీయులలో అంతర్జాతీయ విహారయాత్రల పట్ల ఆసక్తి గడిచిన కొద్ది కాలంగా ఊహించని స్థాయిలో వృద్ధి చెందుతోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలను సందర్శించాలనే కాంక్షతో లక్షలాది మంది ప్రజలు విదేశీ ప్రయాణాలను ప్రణాళిక చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలైన వియత్నాం, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా వంటి ప్రాంతాలు భారతీయ పర్యాటకులకు అత్యంత అనుకూలమైన వేదికలుగా మారాయి. ఈ దేశాలలోని వైవిధ్యభరితమైన సంస్కృతి, ప్రకృతిఅందాలు, సులభతరమైన ప్రయాణ వసతులు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే పర్యాటక రంగం ఇంతగా విస్తరిస్తున్న తరుణంలో, ఇటీవల వియత్నాం దేశంలో చోటు చేసుకున్న స్పీడ్‌బోట్ ప్రమాదం అంతర్జాతీయ పర్యాటక రంగంలో భద్రతా ప్రమాణాల ఆవశ్యకతను, అత్యవసర రక్షణ చర్యల ప్రాముఖ్యతను ప్రపంచానికి స్పష్టంగా గుర్తు చేసింది. విహారయాత్ర అనేది మానసిక ఉల్లాసాన్ని, జీవితాంతం గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలను అందించాల్సిన అద్భుతమైన అనుభవం. కానీ అతిచిన్న నిర్లక్ష్యం లేదా భద్రతా లోపాలు సంభవించి నప్పుడు ఆ ఆహ్లాదకరమైన వాతావరణం క్షణాల్లో తీవ్ర విషాదంగా మారుతుందనే కఠిన వాస్తవాన్ని వియత్నాం పడవ ప్రమాద ఘటన నిరూపించింది. అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక దర్యాప్తు వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణంలో అకస్మాత్తుగా తీవ్ర మైన మార్పులు సంభవించాయి. ఆ సమయంలో స్పీడ్ బోట్ చురుగ్గా, వేగంగా మలుపు తిరగడం, అదే క్షణంలో పడవలోని ప్రయాణికులందరూ ఒకే వైపునకు కదలడం వల్ల జలవాహనం తన సమతుల్యతను కోల్పోయి ఒక్కసా రిగా నీటిలో బోల్తా పడింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రయాణికుల రక్షణకు అవసరమైన ప్రాణరక్షక జాకెట్లు బోట్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ప్రతి ప్రయా ణికుడు నిబంధనల ప్రకారం ధరించాడా లేదా అనే అంశం ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. జలరవాణా రంగంలో ప్రాణరక్షక జాకెట్లు, సీటు బెల్టులు, ప్రయాణానికి ముందు ఇచ్చే అత్యవసర రక్షణ సూచనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యే నిబంధనలు కావు. అవి మానవ ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన రక్షణ కవచాలు. ప్రస్తుత రోజుల్లో ప్రతి సంవత్సరం కోట్లాది మంది భారతీయ పౌరులు విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు.వివిధ కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థలు, స్నేహితుల సమూహాలు, కుటుంబాలుపెద్ద సంఖ్యలో అంతర్జాతీయ పర్యాటక ప్యాకేజీలను ఎంచుకుంటున్నారు. అయితే పర్యాటకులు తాము సందర్శించబోయే ప్రదేశాలలోని అందాలపై, వినోదంపై చూపేఆసక్తితోపాటు, అక్కడ లభించే భద్రతావసతులపై కూడా సమానమైనశ్రద్ధ చూపించాల్సిన బాధ్యత ఉంది. పర్యాటక సేవల నిర్వాహకులు అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తున్నారా లేదా అని ప్రయాణికులు ముందే పరిశీలించాలి. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలాస్పందించాలి, ప్రాణరక్షక పరికరాలను ఏ విధంగా ఉపయోగించాలని పర్యాటకులకు కనీసఅవగాహన ఉండటం అవసరం.పర్యాటకరంగ నిర్వహణసంస్థలుకూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించనప్పుడు ఎంతటి లాభదాయకమైన ప్రయాణాలనైనా నిస్సంకోచంగావాయిదా వేయాలి. ప్రతి ప్రయాణా నికిముందు పర్యాటకులకు

# పటిష్ట జలమార్గమే వాణిజ్యానికి సరైన 'రూటు'

డి జె మోహన రావు

ప్రపంచ వాణిజ్య రంగంలో పోటీ స్వరూపం వేగంగా మారుతోంది. ఒకప్పుడు చౌక శ్రమశక్తి ఆధారంగా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడం పోటీతత్వానికి ప్రధాన కొలమానంగా ఉండేది. అయితే నేడు ప్రపంచ సరఫరా గొలుసుల యుగంలో, ఉత్పత్తి చేసిన వస్తువులను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎంత వేగంగా, ఎంత తక్కువ సరుకు రవాణా వ్యయంతో చేర్చగలమన్నదే దేశాల ఆర్థిక సామర్థ్యాన్ని నిర్ణయిస్తోంది. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థలలో భారత్ ఒకటిగా నిలుస్తున్నప్పటికీ, సమర్థవంతమైన సరుకు రవాణా వ్యవస్థను నిర్మించడం ఇప్పటికీ ప్రధాన సవాలుగానే ఉంది. గతంలో భారత సరుకు రవాణా వ్యయం స్థూల దేశీయోత్పత్తిలో 13–14 శాతంగా అంచనా వేయబడగా, పరిశ్రమల ప్రోత్సాహం అంతర్గత వాణిజ్య శాఖ (డీపీఐఐటీ)–ఎన్‌సీఏఈఆర్ తాజా అధ్యయనం ప్రకారం అది సుమారు 7.97 శాతానికి తగ్గినట్లు వెల్లడైంది. అయినప్పటికీ, అభివృద్ధి చెందిన అనేక దేశాలతో పోలిస్తే ఈ వ్యయాన్ని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని అదే అధ్యయనం సూచిస్తోంది. ఈ నేపథ్యంలో భారత తయారీ రంగాన్ని ప్రపంచ మార్కెట్‌లో మరింత పోటీతత్వంతో నిలబెట్టగల వ్యూహాత్మక సాధనంగా జలరవాణా ప్రాధాన్యం సంతరించుకుంది. భారతదేశానికి సుమారు 7,500 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం, దాదాపు 14,500 కిలోమీటర్ల మేర నౌకాయానానికి అనువైన నదులు, కాలువలు, సముద్రంతో అనుసంధానమైన ఉప్పునీటి సరస్సులు, జలాశయాలు ఉన్నాయి. అయినప్పటికీ, దేశీయ సరుకు రవాణాలో అంతర్గత జలమార్గాల వాటా ఇప్పటికీ సుమారు 2-3 శాతం పరిధిలోనే ఉంది. సరుకు రవాణా ప్రధానంగా రోడ్డు, రైల్వే మార్గాలపైనే ఆధారపడటంతో జాతీయ రహదారులపై రద్దీ, ఇంధన వినియోగం, కాలుష్యం, రవాణా సమయం పెరుగుతున్నాయి. దీనికి భిన్నంగా జలరవాణా తక్కువ ఇంధన వినియోగంతో ఎక్కువ సరుకును తరలించే సామర్థ్యాన్ని కలిగి ఉండటమే కాకుండా, దీర్ఘదూరాల్లో భారీ సరుకును వ్యయ సమర్థంగా రవాణా చేసే అత్యంత సమర్థమైన మార్గాలలో ఒకటిగా నిలుస్తుంది. అందువల్ల జలరవాణా కేవలం ప్రత్యామ్నాయ రవాణా విధానం మాత్రమే కాదు, దేశ ఆర్థికపోటీతత్వాన్ని బలోపేతం చేసే మౌలిక వ్యూహం. భారత అంతర్జాతీయ వాణిజ్యంలో సముద్ర రవాణా ఇప్పటికే కీలకపాత్ర పోషిస్తోంది. పరిమాణం పరంగా దేశ విదేశీ వాణిజ్యంలో సుమారు 95 శాతం, విలువ పరంగా దాదాపు 68–70 శాతం ఓడరేవుల ద్వారానే జరుగుతోంది. అయితే దేశంలోని పారిశ్రామిక కేంద్రాల నుంచి ఓడరేవులకు సరుకునుచేర్చే అంతర్గత రవాణా వ్యయమే అనేక సందర్భాల్లో సముద్ర రవాణా వ్యయానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా మారుతోంది. ఈ బలహీనతను అధిగమించాలంటే సాగర్ మాల కార్యక్రమాన్ని అంతర్గత జలమార్గాలు, ప్రత్యేకసరుకు రవాణా రైలు మార్గాలు, పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక



ఆర్థిక మండళ్లతో సమర్థంగా అనుసంధానించాలి. అప్పుడే ఉత్పత్తి కేంద్రం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు సమగ్ర బహుళ రవాణా వ్యవస్థ ఏర్పడి, భారత తయారీ రంగానికి మరింత పోటీతత్వం లభిస్తుంది.అయితే భారతజలమార్గాల అభివృద్ధి అనేక ప్రకృతిసిద్ధమైన, నిర్మాణాత్మకమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. నదీ గర్భాల్లో విస్తృతంగా పూడిక పేరుకుపోవడం వల్ల నౌకల రాకపోకలకు అవసరమైన కనీస లోతు ఏడాది పొడవునా అందుబాటులో ఉండటం లేదు. వర్షాకాలంలో వరదలు, వేసవిలో నీటి మట్టం తగ్గిపోవడం వంటి పరిస్థితులు నౌకాయానానికి ఆటంకంగా మారుతున్నాయి. ఈ సమస్యకు తరచూ పూడికతీయడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. నదుల ప్రవాహ స్వభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, పూడిక నిర్వహణ, నదీ తీరాల స్థిరీకరణ, అవసరమైన చోట నౌకాయానానికి అనువైన నీటి మట్టాన్ని నిర్వహించే చర్యలను చేపట్టాలి. ఇందుకోసం అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ, జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో పాటు నౌకాయానానికి అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కూడా సమాంతరంగా జరగాలి. దేశంలో ప్రకటించిన 111 జాతీయ జలమార్గాల మొత్తం పొడవు 20 వేల కిలోమీటర్లకు పైగా ఉంది. జలమార్గాల అభివృద్ధి అంటే కేవలం నదులలో నౌకలు నడపడం మాత్రమే కాదు. ఆధునిక సరుకు టెర్మినళ్లు, గిడ్డంగులు, శీతల నిల్వ కేంద్రాలు, కంటైనర్ నిర్వహణ సదుపాయాలు, డిజిటల్ నౌకాయాన వ్యవస్థలు, రాత్రి నౌకాయాన సౌకర్యాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలి. ఇప్పటికే జాతీయ జలమార్గం-1, జలమార్గం-2లో అమలులో ఉన్న రివర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఇతర జాతీయ జలమార్గాలకు కూడా విస్తరించాలి. దీంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణా సామర్థ్యం, సమయపాలన, విశ్వసనీయత కూడా మెరుగుపడుతుంది. జలరవాణా విస్తరణ పర్యావరణ పరిరక్షణతో సమతుల్యంగా సాగాలి. గంగా డాల్ఫిన్ వంటి అరుదైన జలచరాల మనుగడకు భంగం కలగకుండా ప్రతి జలమార్గ ప్రాజెక్టుకు శాస్త్రీయ పర్యావరణ ప్రభావ అంచనా తప్పనిసరిగా నిర్వహించాలి. అదే సమయంలో ద్రవీకృత సహజ వాయువు, విద్యుత్, హరిత హైడ్రోజన్ వంటి పరిశుభ్రమైన ఇంధనాలతో నడిచేనౌకలను ప్రోత్స హించడం ద్వారా ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించవచ్చు. ఈ లక్ష్య సాధ నలో ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కీలక పాత్ర పోషిస్తోంది. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, విమానా శ్రయాలు, జలమార్గాల ప్రణాళికలను ఒకే డిజిటల్ వేదికపై సమన్వయం చేయడం ద్వారా మౌలిక సదుపాయాల అభి వృద్ధిలో సమగ్ర దృష్టిని తీసుకువచ్చే ప్రయత్నం జరుగు తోంది. అయినప్పటికీ, భూసేకరణలో జాప్యం, పర్యావరణ అనుమతుల్లో ఆలస్యం, కేంద్ర–రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం వంటి పరిపాలనాపరమైన సవాళ్లు ప్రాజెక్టుల అమ లును ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల మౌలిక సదుపా యాల అభివృద్ధితోపాటు సింగిల్‌విండో అనుమతులు, వ్యా పార సరళీకరణ, వేగవంతమైన నిర్ణయవ్యవస్థలను కూడా సమాన ప్రాధాన్యంతో అమలుచేయాలి. భారీమౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ నిధులు మాత్రమే సరిపోవు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్య నమూనాలను మరింత సమర్థంగా అమలు చేయడంతోపాటు బ్లూబాండ్లు, హరిత ఆర్థిక వనరులు,ప్రపంచబ్యాంకు వంటి అంతర్జాతీయసంస్థల

# ప్రజావాక్కు

### విద్యారంగంపై వాతావరణ ప్రభావం

వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పుడు విద్యా రంగంపైనా తీవ్రంగా పడుతోంది. దేశంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగాపెద్దసంఖ్యలో విద్యార్థులు పాఠశాలలకు దూరమవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. తీవ్రమైన ఎండలు కేవలం ఆరోగ్య సమస్యలకు మాత్రమే కాకుండా,విద్యార్థుల అభ్యాసం,హాజరు, మానసిక ఆరోగ్యం పై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి సెలవులను పొడిగించడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యా క్యాలెండర్‌ను పునఃసమీక్షిం చాల్సి న అవసరముంది. ఉదయం వేళల్లో తరగతులు నిర్వ హించడం, అవసరమైతే ఆన్‌లైన్ లేదా మిశ్రమ బోధన విధానాలను అమలు చేయడం, పాఠశాలల్లో తాగునీరు, నీడ, శీతలీకరణ సౌకర్యాలు, పచ్చదనం పెంపు వంటి చర్యలు చేపట్టాలి.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ గురుకుల ఫ్రీడమ్ స్కూల్‌లో కొన్నిమౌలిక వసతులు, నూతన సంస్కరణలు ప్రవేశపెట్టడం ముఖ్య అవసరం. ట్రైబల్ ఫ్రీడమ్ స్కూల్‌కు చాలా దూరం నుండి విద్యార్థులు వస్తున్నారు. నిరక్షరాస్య కుటుంబాలు, డ్రాప్ అవుట్ విద్యార్థులు, ఇప్పుడే విద్యాభ్యాసం చేస్తున్నారు. సబ్జెక్ట్స్ తొందరగా అర్థంకాక వెనకబడి ఉన్నారు. కనుక కొందరు విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు.ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారు. ఫ్రీడమ్ స్కూల్ టీచర్స్‌కు నోటీసులు ఇవ్వాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటకరంగం కేవలం వినోదసాధనం మాత్రమే కాదు, అది ఆర్థికవ్యవస్థకు ఊపిరిపోసే శక్తివంతమైన యంత్రం. భారతదేశం పర్వతాలు, అరణ్యాలు, తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. రవాణా, పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలి.

### కరవును అధిగమించాలంటే..

ఇప్పటికే వర్షాలు పడి కళకళలాడాల్సిన జలాశయాలు నీటి చుక్క లేక వెలవెలపోతున్నాయి. మరోపక్క పొలాల్లోనే ఎండిపోతున్న వారి నార్లు. జలాశయాల్లో నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకోవడంతో రైతుల ఆవేదన వర్ణనాతీతం. కరవు ప్రభావం నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ప్రకృతి మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను మార్చుకోవాలి. నీరు నిల్వ వుంటే ఎలాంటి కరవునైనా అధిగమించవచ్చు. నీటిని ఆదా చేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి.అంతేకాకుండా చెరువులలో నిర్మించిన కట్టడాలను తొలగించి,అందులో పేరుకుపోయిన పూడికను తొలగిస్తే, ఎండా కాలంలో కూడా నీళ్ళు పుష్కలంగా లభిస్తాయి. ప్రభుత్వాలు ఈ దిశగా ఆలోచించి నీటి నిల్వలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలను పెంచుకోవచ్చు. ఎక్కడ నీళ్ళు ఉంటాయో అక్కడ అభివృద్ధి జరుగుతుంది.అందుకోసం నదుల అనుసంధానం జరిగితే, వృధాగా సముద్రంలో కలిసే నీటిని ఉపయోగించుకోవచ్చు. ఎలాంటి కరవునైనా ఎదుర్కోవచ్చు.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఆధార్ వివరాలు ఐచ్ఛికం మాత్రమే

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ వివరాలు ఇవ్వడం తప్పనిసరి కాదు. కానీ క్షేత్రస్థాయిలో బీఎల్ఓ అధికారులు ఆధార్ వివరాలు తీసుకుని ఓటరు హక్కులకు గోప్యత భంగం కలిగిస్తూ ఆధార్‌ను దుర్వినియోగం చేస్తున్నారు. ఓటరు స్వచ్ఛందంగా ఇస్తేనే ఆధార్ వివరాలు తీసుకోవాలి. దీనిపై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### బిసిల అభ్యున్నతికి కృషి చేయాలి

బిసి కుటుంబాలు చాలా వరకు దిగువ స్థాయి ఆదాయంలోనే ఉంటారు. వృత్తులు బాగా పడిపోయిన తర్వాత కుటుంబ ఆదాయం బాగా తగ్గినది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు పెడుతున్న కూడా బిసిలు నిరుద్యోగులుగా ఉంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ఏ మాత్రం రిజర్వేషన్ ఇచ్చినా అదిసమంజసమే.ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న కోచింగ్ కేంద్రాలలో కూడా నామమాత్రపు ఫీజు ఉంటే ఎంతో మంది పోటీలో తప్పక నెగ్గుతారు. ప్రభుత్వం చేపట్టే ఇతర నూతన పథకాల్లో ఈ అంశాన్ని చేర్చాలి.

- బి.మేఘనాదం, విశాఖపట్నం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)



శుక్రవారం మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేష్. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు

# దక్షిణాదిలో నం.1 రాష్ట్రంగా ఏపి

>> శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలో అనేక సంస్థలు ఉన్నాయి. కేవలం ఒకే సంస్థ మొత్తం భారతదేశాన్ని కలుపుతుంది. అదే మన రైల్వే సంస్థ. మన జీవిత ప్రయాణంలో ఎప్పుడో ఒకప్పుడు రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై వేచి చూసి ఉంటారు, రైలు కిటికీలోంచి బయటకు చూసి ఉంటారు లేదా భారతీయ రైల్వేలో ఒక ముఖ్యమైన ప్రయాణం చేసి ఉంటారు. అందుకే భారతీయ రైల్వే కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదు, అది భారతదేశ జాతీయ సమైక్యత, సమగ్రతకు ఒకగొప్ప సాధనం. దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ గారు రైల్వే వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

**దేశం అభివృద్ధి చెందాలంటే రైల్వేలు అభివృద్ధి చెందాలి:** గతంలో దశాబ్దాల తరబడి భారతీయ రైల్వేలు రద్దీగా ఉండే స్టేషన్లు, ఆలస్యమయ్యే రైళ్లు, పాతబడిన మౌలిక సదుపాయాలకు మారుపేరుగా ఉండేవి. నేడు, ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నేడు వందే భారత్, బుల్లెట్ రైళ్లు, కవచ్ భద్రతా సాంకేతికత, 100 విద్యుదీకరణ, ఆధునిక సరుకు రవాణా కారిడార్లు, ఆధునీకరించిన రైల్వే స్టేషన్లు, హైడ్రోజన్ ఆధారిత రైళ్ల గురించి ప్రపంచం మాట్లాడుకుంటోంది. ఇది సాధారణ ఆధునీకరణ మాత్రమే కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతీయ రైల్వేలో జరుగుతున్న అతిపెద్ద మార్పు ఇది. ఇది ఒక రైల్వే విప్లవం. దేశం అభివృద్ధి చెందాలంటే రైల్వేలు అభివృద్ధి చెందాలనేది ప్రధాని మోదీ ఆలోచన. నరేంద్ర మోదీ నాయకత్వంలో, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ దార్శనికతతో, భారతీయ రైల్వే చరిత్రలోనే అతిపెద్ద ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ భారతదేశానికి హైస్పీడ్ రైలును తీసుకువస్తూ, ప్రపంచ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలను నిర్మించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని నిరూపిస్తోంది. మన మంగళగిరి రైల్వేస్టేషన్ లో ఎక్కువ రైళ్లు ఆగేలా చూడాలని ఈ సందర్భంగా పెమ్మసానిని కోరుతున్నా.

**దక్షిణ భారతదేశంలో నెం.1 రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం:** రైల్వే స్టేషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలి. ఈ రోజు పెద్దఎత్తున మనం ప్రజారాజధాని అమరావతిని అభివృద్ధి చేసుకుంటున్నాం. అమరావతిలో కేవలం భవనాలు నిర్మించడమే కాదు ఎయిర్, రోడ్డు కనెక్టివిటీ, రైలు కనెక్టివిటీ అనేది చాలా ముఖ్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మూడింటిని అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఒక ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ నెట్ వర్క్ ఏర్పాటుచేసే దిశగా ముందుకు వెళ్తున్నాం. 2019 నుంచి 2024 వరకు అభివృద్ధి నిలిచిపోయింది. అమరావతి పనులు నిలిపివేశారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పెద్దఎత్తున అమరావతి పనులు పరుగెత్తిస్తున్నారు. అమరావతిని గ్లోబల్ సిటీగా తయారుచేయాలనేది మనందరి లక్ష్యం. 60 ఏళ్ల వెనుకబడ్డ హైదరాబాద్‌ను కలిసికట్టుగా అభివృద్ధి చేసుకున్నాం. అలాంటిది 2014లో కట్టుబట్టలతో మెడపట్టి బయటకు గెంటేశారు. ఈ రోజు హైదరాబాద్ ను చూసి అసూయ పడుతున్నాం. ఆ అసూయ నాలో కసిపెంచింది.

# ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త

>> ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్‌గా మార్చేందుకు కేంద్రం రూ.40వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది. ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం అని సీఎం వివరించారు. మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిర్మలా సీతారామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్‌లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**అర్హులైన ప్రతి గడపకు బ్యాంకులు : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్:** దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చిరుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత:** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (దీదిదితీ) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద్ బాబు, కన్నా లక్ష్మి నారాయణ, జి వి ఆంజనేయులు, బ్రహ్మా రెడ్డి, పత్తిపాటి పుల్లారావు, ఎరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ మరి రాజశేఖర్ తో పాటు బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి లోకేష్

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం పలికిన మంత్రి లోకేష్

**విజయవాడ.జులై17,ప్రభాతవార్తప్రతినిధి:**కేంద్రఆర్థికశాఖ మంత్రినిర్మలా సీతారామన్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ స్వాగతంపలికారు. పల్నాడు జిల్లా నర్సరావుపేటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగారుణమేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు ముందుగా ఉండవల్లి నివాసానికి చేరుకున్న నిర్మలకు సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి లోకేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌ను మంత్రి శాలువాతో సత్కరించారు.



# డి.సిఎం పవన్‌ను పరామర్శించిన ఉపసభాపతి

**విజయవాడ.జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం సాయంత్రం ఉప సభాపతి రఘురామ కృష్ణం రాజు , పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు, నిర్మాతలు, న్యాయవాదులు, మీడియా సంస్థల నిర్వాహకులు కలిసి పరామర్శించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ కలిసిన వారిలో శాసనసభ విప్ బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, జనసేన నేతలు తాతంశెట్టి నాగేంద్ర, గంజి చిరంజీవి, ప్రముఖ నిర్మాత నవీన్ ఎర్నేని, ప్రముఖ న్యాయవాది అశ్విన్ కుమార్, మహా న్యూస్ సీఎండీ మారెళ్ల వంశీకృష్ణ, ప్రైమ్ 9 సీఎండీ బండి రఘువీర్ శ్రీనివాస్, సీఈఓ వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# హైడ్రోజన్ రైలు

>> వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది నిదర్శనమని కొనియాడారు. ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నాగా ఉంటాయి. పర్యావరణహితంగా నమో గ్రీన్‌రైలు పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

# 'తల్లికి వందన'ం 22న ఖాతాల్లో జమ

>> విద్యకు ఎంతో సాయంగా నిలవనుంది. గతసారి పట్టణ ప్రాంతాల అంగన్ వాడీలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశారు. ఈసారి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్ వాడీలకు కూడా తల్లికి వందనం పథకం ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వేలమందికి పైగా అంగన్ వాడీ కార్యకర్తల పిల్లల చదువులకు తల్లికి వందనం పథకం కింద మూలధనం అందనుంది. 1 నుంచి 12వతరగతి వరకు విద్యనభ్యసించే 67,47,190 మంది విద్యార్థులకు సంబంధించి 42,70,802 మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120 కోట్లను ప్రజాప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వ హయాంలో ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ కేవలం ఒక్కరికే డబ్బులు ఇచ్చేవారు. ఈ వివక్షాపూరిత విధానానికి ముగింపు పలికిన కూటమి ప్రభుత్వం చదువుకునే ప్రతిబిడ్డకు తల్లికి వందనం పథకం అందుతోంది. ఏదైనా సాంకేతిక కారణాల వల్ల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు పడనివారికి నెలాఖరు నాటికి క్లియర్ చేయాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీచేశారు. ఒకటో తరగతి, ఇంటర్ మొదటి ఏడాది అడ్మిషన్లు పూర్తి కాని లేదా ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి కాని లబ్ధిదారులకు ఆగస్ట్ లో నిధులు విడుదల చేయనున్నారు. తల్లికి వందనం పథకం కింద అర్హులైన వారి వివరాలను మనమిత్ర, లీప్ యాప్ ల ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

# 75 'అమృత్ స్టేషన్లు

>> నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 యేళ్లలో భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. తెలంగాణలో రూ.40 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా అనుసంధానం కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేశామని తెలిపారు. కొత్త స్టేషన్ భవనం, విశాలమైన నిరీక్షణ మందిరాలు, ఆధునిక సూచిక బోర్డులు, లిఫ్టులు, ఎస్కలేటర్లు,దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి నట్లు చెప్పారు. తెలంగాణలోని ఇతర అమృత్ స్టేషన్ల పునరాభివృద్ధి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



# నీట్ ఫలితాల్లో ఆలిండియాలో అగ్రస్థానంలో శ్రీచైతన్య

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంక్ శ్రీచైతన్య విద్యార్థిదే

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** శుక్రవారం విడుదలైన నీట్- 2026 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్,3వ ర్యాంక్, 9వ ర్యాంక్ తో పాటు ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాలు సాధించిన టాప్ 10 లో 8 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యయే సాధించి టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది.ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్ ఆర్యన్ గుప్త, 3వ ర్యాంక్‌ను ఉపలక్ శ్యాగోయల్, 9వర్యాంక్ గౌరవ్ సింగ్‌తోపాటు ఆలిండియా 5వ ర్యాంక్ బురా సాయి శరన్, 6వ ర్యాంక్ కె హనీష్ సాధించిన విద్యారునతలు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు కావడం గమనార్హం. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10లోపు 3 ర్యాంకులు, 20 లోపు 6 ర్యాంకులు.50 లోపు 12 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 84 ర్యాంకులు, కేటగిరి ర్యాంకుల్లో 10 లోపు 8 ర్యాంకులు, 100 లోపు 67 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ...."నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్ 2026లో ఎన్ని సవాళ్లు ఎదురైనా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గతఏడాది కంటే 15 శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనంగా ఫీల్ అవుతున్నాం. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 100 లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్ టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.

# సాంస్కృతిక ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

## నెలరోజుల్లోనే సర్క్యులర్ జారీ: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించడమే ధ్యేయంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విజయవంతంగా కొనసాగిస్తున్న న్యూఢిల్లీ పర్యటనలో మరో కీలక అడుగు పడింది.రెండో రోజు పర్యటనలో భాగంగా మధ్యాహ్నం కేంద్ర సాంస్కృతికశాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్‌తో మంత్రి భేటీ అయి ఏపీ సాంస్కృతిక రంగానికి మహర్దశ చేకూర్చే 5 అత్యంత కీలకమైన పెండింగ్ ప్రతిపాదనల నివేదికను సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వ నిరంతర ప్రత్యేక ఫాలోఅప్ నేపథ్యంలో ఈ ప్రతిపాదనలపై కేంద్ర కార్యదర్శి వివేక్ అగర్వాల్ అత్యంత సానుకూలంగా స్పందించారు. వీటికి అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి నెల రోజుల్లోనే స్పష్టమైన రూపాన్ని తీసుకువస్తామని, త్వరలోనే అధికారిక సర్క్యులర్‌ను జారీ చేస్తామని మంత్రి కందుల దుర్గేష్‌కు కేంద్ర కార్యదర్శి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ పరిణామాల పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ త్వరలోనే రాష్ట్ర సాంస్కృతిక రంగానికి మహర్దశ రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

# సిఎం చంద్రబాబు అధ్యక్షతన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం

**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** "కేంద్ర ప్రాయోజిత పథకాలు సద్వినియోగం చేసుకునేలా సమగ్ర కార్యాచరణ రూపొందించుకుని కృషి చేయాలని టీడీపీ ఎంపీలకు సీఎం ఆదేశించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో మన పార్టీ స్టాండ్‌కు అనువుగా వ్యవహరించండి,ఎన్డీఏ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునరుద్ధరణపై చర్చ జరిగింది. అమరావతిలో మౌలిక సౌకర్యాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణపై చర్చించారు. గోదావరిపెన్నా నదుల అనుసంధాన ప్రక్రియ, కార్యాచరణపై చర్చ జరిగింది. రాయలసీమకు సాగునీటి కోసం గోదావరిపెన్నా అనుసంధానంపై చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్‌కు సౌకర్యాలు, రైల్వే భూముల కేటాయింపుపై చర్చించారు. రైల్వే జోన్ పూర్తిస్థాయి కార్యకలాపాల ప్రారంభంపై చర్చ జరిగింది. రాష్ట్రంలో నూతన పెట్రోలియం రిఫైనరీల ఏర్పాటుపై చర్చించారు. పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి, భారీ పరిశ్రమలతో ఉపాధి కల్పనపై చర్చ జరిగింది. సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం, ఫేక్ న్యూస్ కట్టడిపై చర్చించారు. వ్యవస్థలపై జరుగుతున్న దాడుల అంశం పార్లమెంటులో ప్రస్తావనపై చర్చించారు. ఎంపీలు లేవనెత్తిన సమస్యలు, కేంద్రం దృష్టికి తేవాల్సిన అంశాలపై చర్చించారు. చట్ట సవరణలు, కొత్త బిల్లుల పట్ల పార్టీ అనుసరించాల్సిన విధానంపై చర్చించారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు, ఎస్ఐఆర్ అంశాలపై చర్చించారు.అయోధ్య విరాళాలు, సభలో చర్చించాల్సిన ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రతి బిల్లుకు మద్దతు ఉండాలన్నారు.ఆక్వా, పొగాకు రైతు సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంపీ లావు పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మహిళలపై వ్యక్తిత్వ హననాన్ని టీడీపీ సీరియస్‌గా తీసుకుంది. పార్లమెంట్ వేదికగా గళమెత్తుతాం. షెల్ కంపెనీలు పెట్టి మోసగించే అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం కానున్న భోగాపురం విమానాశ్రయం అంశం చర్చించాం" అని ఎంపీ లావు పేర్కొన్నారు.

# విజయవాడ జిజిహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు

**విజయవాడ,జులై17, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ జీజీహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ రఘు నందన్ తెలిపారు. 15 బెడ్లతో అధికారులు ఐసీయూ ఏర్పాటు చేశారన్నారు. కొవిడ్ కిట్లు, ఔషధాలు, ఆక్సిజన్ సిలిండర్లు, 10 మంది వైద్యుల బృందం, సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. కొవిడ్ లక్షణాలు ఉంటే టెస్టింగ్ చేసుకోవాలని సూచించారు. జీజీహెచ్ నుంచి ఇప్పటివరకూ 46 శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించామని అన్నారు.46 మందిలో ఎవరికీ కొవిడ్ పాజిటివ్ రాలేదు రఘునందన్ పేర్కొన్నారు.ఇక ఎన్టీఆర్.కృష్ణా,గుంటూరు.ఏలూరు జిల్లాల పరిధి గ్రామాలల్లో పలువురు కొవిడ్ లక్షణాలతో ఇబ్బంది పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో అటువంటి వారు వైద్యపరీక్షలు చేయించుకోవడం అన్ని విధాలుగా మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో మరో 5రోజులు వర్ష సూచన

**విజయవాడ,జులై17.ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్యబంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతుంది. రాగల 24 గంటల్లో ఒడిశాలో ఒకట్రెండుచోట్ల వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. ఉత్తరకోస్తాలో కొన్నిచోట్ల, కోస్తాంధ్రలో ఇవాళ, రేపు తేలి కపాటి జల్లులు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

# బ్రిటన్ కొత్త ప్రధాని

>> ఆండీ బర్న్‌హామ్ బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో రాజు ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానం అందుకోనున్నారు.

# రొయ్యల మేత ధరలు తగ్గించండి..

>> సంఘం చేసిన విజ్ఞప్తి మేరకు ఈ ఏడాది జనవరి ఏప్రిల్ మధ్య కాలంలో రొయ్య మేత ధరలు భారీగా పెరిగాయని ఫలితంగా ఉత్పత్తి వ్యయం 20 శాతం కంటే ఎక్కువగా పెరిగిందని ముఖ్యమంత్రి వివరించారు.

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

>> సోషల్‌మీడియా వంటి సాధనాలు కూడా ఇపుడు విస్తృత ప్రాచుర్యంలోకి వచ్చాయయన్నారు. సమాచారలోపం లేకుండా ఎన్నికల అధికారులు స్పష్టమైన సమచార వ్యాప్తికి కృషిచేయడంలో కీలకంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల జరిగిన ఆరురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విశేషమైన పోలింగ్‌శాతం నమోదయిందని అన్నారు.



ఆర్యన్ గుప్తా | గౌరవ్ సింగ్ | కార్తీక్ చౌదరి | క్రిష్ గుప్తా

**నీట్2026 ఫలితాల్లో రికార్డులతో**

# కొనసాగిన నారాయణ విజయ పరంపర!

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన రీ నీట్-2026 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఆర్యన్ గుప్తా 1 వ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించాడు. అలాగే గౌరవ్ సింగ్ 9 వ ర్యాంక్, క్రిష్ గుప్తా 15వ ర్యాంక్, కార్తీక్ చౌదరి 16వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు. వీటితోపాటు 22,30, 31, 35, 39, 50, 56, 58, 71, 72, 76, 78, 79, 97 వంటి 100లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 49 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవశం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 2, 3, 3, 9, 9, 11,12 వంటి 12 లోపు 9ర్యాంకులు, 100 లోపు 45 ర్యాంకులు, 1000 లోపు 163 ర్యాంకులు సాధింపజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూరనారాయణ, పి.శరణినారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వైద్య విద్యార్థులు ఎదుర్కోబోయే సవాళ్లను ముందే గుర్తించి, వారిని డిజిటల్ యుగంలో విజేతలుగా నిలిపేందుకు నారాయణ విద్యాసంస్థ అందరికంటే ముందుగానే నడుం బిగించిందన్నారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను వినియోగించి ప్రతి విద్యార్థిని నీట్‌కి రెడీ చేసేందుకు సమగ్ర డిజిటల్ ఈకో సిస్టమ్‌ను ఆవిష్కరించిట్లు తెలిపారు. నీట్ 2027 నుండి రాబోతున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షా (సీబీటీ) విధానాన్ని విద్యార్థులు సులభంగా అలవాటు చేసుకునేలా ఎన్‌లెర్న్ డిజిటల్ ఉపయోగపడుతుండన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ సాయంతో విద్యార్థుల చదువులోని బలాలు, బలహీనతలను విశ్లేషించి, వారికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు డైరెక్టర్ పి. శరణి నారాయణ మాట్లాడుతూ సీబీఎస్‌ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. సీబీఎస్‌ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో సీబీఎస్‌ఈ వారు తయా రుచేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యా విధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. జాతీయస్థాయి నీట్‌లో నారాయణ జైత్రయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు.

# 26న రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి

>> 200కుపైగా చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ్యునిగా చివరిశ్వాస వరకూ చేనేతల అభ్యున్నతికి ప్రగడ కోటయ్య శ్రమించారు. కోటయ్య సేవలను కొనియాడతూ ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రజాబంధుగా నామకరణం చేసి సత్కరించారు. 1915, జూలై 26న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జన్మించిన ప్రగడ కోటయ్య 1995 నవంబరు 26న తుది శ్వాస విడిచారు. ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. నేతన్నలు ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

## వారం - వర్జ్యం

18-07-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పునర్వసు కార్తె
పంచమి రా.3.45
పూర్వఫల్గుణి సా.6.06
వర్జ్యం : రా.1.21-రా.2.58
దు.తె.5.43-ఉ.7.23
శుభసమయం : ఉ.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఒకానొక శుభకార్యమును ఖరారుచేస్తారు.

**వృషభం:** తగవులు విడిపిస్తారు. ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి.

**మిథునం:** విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్శనలు అనుకూలిస్తాయి. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

**సింహం:** మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలం చెందుతాయి.

**కన్య :** వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత కలిగి ఉండండి. పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగి వుంటారు.

**తుల :** మాట పట్టింపులతో ఎంతోకాలంగా దూరమైన సన్నిహితులను కలుసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** వీసా పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి. మీ వారెవరో, మీకు అపకారం చేసేవారెవరో స్పష్టంగా తెలుస్తుంది.

**ధనుస్సు:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. శుభవార్తలు అందుకుంటారు. ఆస్తివివాదాలు తీరుతాయి.

**మకరం :** కోర్టుకేసులు ఓ కొలిక్కి వస్తాయి. సంతానం కోసం అధికంగా ఖర్చుచేస్తారు. ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వదవులలో హెదాలు లభించటానికి సహాయపడుతుంది.

**మీనం:** మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నుల చేసుకుంటారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులతో కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వి.కోటలో కేంద్రమంత్రి కుమారస్వామి

● పీఠాధిపతితో కలసి కెంపేగౌడ విగ్రహావిష్కరణ



**వి.కోట, జులై 17 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి శుక్రవారం వి.కోటలో పర్యటించారు. స్థానికంగా వక్కలిగర సంఘం ఏర్పాటు చేసిన కెంపేగౌడ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంకు మంత్రి హాజరయ్యారు. ఆది చుంచనగిరి పీఠాధిపతి శ్రీనిర్మలానందనాథ స్వామీజీతో కలసి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో మహిళలు పెద్దఎత్తున కలశాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగసభలో వక్కలిగర కులస్తులను బిసిలుగా గుర్తించాలని సంఘం నేతలు కోరారు. అంతకుముందు కేంద్ర మంత్రికి సరిహద్దుల్లోని సుందరపాళ్య గ్రామం వద్ద ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, సంఘ నేతలు, ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## డ్రోన్ పైలట్ శిక్షణ విజయవంతం




**తిరుపతి, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతిభద్రతలు, భారీ బందోబస్తు, నేరాల నియంత్రణ ట్రాఫిక్ నిర్వహణతోబాటు విపత్తు సహాయక చర్యల్లో డ్రోన్ సాంకేతికత వినియోగానికి మరింత బలం చేకూరుతుందని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. 12 రోజుల సమగ్ర శిక్షణ పూర్తి చేసి థియరీ, ప్రాక్టికల్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన పోలీసు సిబ్బందికి శుక్రవారం అధికారిక డిజిసిఎ రిమోట్ పైలట్ లైసెన్సుల ప్రదానం జరిగింది. ప్రజలకు మరింత సమర్థవంతమైన, సాంకేతికతతో కూడిన పోలీసు సేవలు అందించేందుకు నైపుణ్యాలను పెంపొందించిన పోలీసు సిబ్బంది, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు డ్రోన్ పైలట్ లైసెన్సులు, సర్టిఫికెట్ల ప్రదానం చేశారు.

## కుమారుడిని కొట్టి చంపిన తండ్రి

### మచిలీపట్నం మంగినపూడి బొట్లవానిపాలెంలో దారుణం

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం మంగినపూడి బొట్లవానిపాలెంలో దారుణం చోటుచేసుకుంది. క్షణికావేశంలో కర్రతో కొట్టి కుమారుడిని తండ్రి చంపేశాడు. రామ్మోహన్‌రావు అనే వ్యక్తి కుమారుడు కల్యాణ్‌చక్రవర్తి తల్లితో ఘర్షణ పడ్డారు. ఆమెను దూషిస్తూ కొట్టబోయాడు, ఇది గమనించిన రామ్మోహనరావు కుమారుడికి భార్యకు మధ్య వివాదంలో సర్దిచెప్పేందు ప్రయత్నించాడు. అయితే అతను తండ్రికి ఎదురుదిరగడంతో వీరావేశంతో పక్కనే ఉన్న కర్ర తీసుకుని కుమారుడుని కొడతానని బెదిరించారు. అయినప్పుడు ముందుకు దూసుకుని రావడంతో కల్యాణ చక్రవర్తిపై రామ్మోహన్‌రావు కర్రతో తలపై కొట్టాడు. బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమై కల్యాణచక్రవర్తి మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకుని పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసారు.

## పెనుమూరులో పారిశ్రామిక వాడ ఏర్పాటు

### సిఎం మాజీ అధికార ప్రతినిధి ఎన్‌బి సుధాకర్‌రెడ్డి విజ్ఞప్తి

**చిత్తూరు(హెల్త్), జులై 17 ప్రభాతవార్త:** పెనుమూరు మండలంలో వంద ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర తెలుగుదేశం మాజీ అధికార ప్రతినిధి ఎన్‌బి సుధాకర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్‌బి సుధాకర్‌రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సమర్పించిన లేఖను పత్రికలకు విడుదల చేస్తూ పెనుమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరాపల్లి, చార్వాకానిపల్లి సర్వేనెం.1లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ గుట్ట పోరంబోకు భూమి అందుబాటులో వుందని, అలాగే ఈ భూమి పరిసరాల్లోని రైతుల నుండి మరో 50 ఎకరాలు పిపిపి విధానంలో సమీకరించడానికి అవకాశం వుందన్నారు. పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ప్రతిపాదిస్తున్న స్థలం పెనుమూరు-చిత్తూరు రహదారికి కేవలం ఒక కిలోమీటరు దూరంలో మాత్రమే వుందని, అలాగే దాసరాపల్లి చెరువు, ఈతమాకుల చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా పారిశ్రామిక అవసరాలకు నీటి వనరులు సమకూర్చవచ్చునని, అవసరం అయితే ఎన్టీఆర్ జలాశయం నుండి నీటిని సరఫరా చేసుకునే అవకాశం వుంటుందన్నారు. పెనుమూరులో పారిశ్రామికవాడ ఏర్పాటైతే పెనుమూరుతో పాటు వెదురుకుప్పం, ఎస్‌ఆర్‌పురం, పాకాల, పూతలపట్టు మండలాల ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందని, అలాగే పులిగుండు పర్యాటక కేంద్రం, గోవిందుని కొండ వంటి ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

## మోడీ విధానాలతోనే ఆర్థిక సంక్షోభం




**తిరుపతి, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిద్ధాంతపరమైన, చైతన్యవంతమైన ఉద్యమాలను నిర్మించాలని ఇందుకోసం కమ్యూనిస్టు కార్యకర్తలు మార్క్సిజంపై మరింత అవగాహన పెంచుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి. హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్లే ఇండియాలో తీవ్ర ఆర్థిక సంక్షోభం తలెత్తిందని ధ్వజమెత్తారు. అమరావతిని హైందవ రాజధాని చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అనడం అత్యంత హాస్యాస్పదమని దుయ్యబట్టారు. తిరుపతి జిల్లా సిపిఐ శాఖ కార్యదర్శుల మూడు రోజుల సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవనంలో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు హరినాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలు మరింత నిబద్ధతతో ముందుకు సాగుతూ, స్థానిక సమస్యలతో పాటు సామాజిక అంశాలపై ఎప్పటికప్పుడు స్పందించాలని ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై హరినాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడికి మోడీ దాసోహం కావడం వల్లే దేశంలో ఆర్థిక సంక్షోభం తలెత్తిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భూకబ్జాలు, అవినీతి విపరీతంగా పెరిగాయని, అవినీతి వికేంద్రీకరణ అయిపోయిందని, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇందుకు పరాకాష్టగా మారారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై చైతన్యవంతమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో సిపిఐ నేతలు ఏ. రామానాయుడు, పి. మురళి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండి

● ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడినా బాధ్యులపై కఠిన చర్యలు ● కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమలకు వర్క్‌ఫోర్స్ సిద్ధంచేయాలి

● ఐటిఐలను పరిశ్రమలతో అనుసంధానించి స్కిల్ గ్యాప్ భర్తీచేయండి ● ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో ఫ్యాకల్టీ భర్తీ ప్రక్రియలో విశ్వవిద్యాలయాలు, వైస్ చాన్సలర్లు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి. భర్తీప్రక్రియలో ఎటువంటి ఉల్లంఘనలు, ఆరోపణలు తలెత్తినా బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల పరిధిలో అధ్యాపక పోస్టుల కోసం 1,90,509 అప్లికేషన్లు రాగా, వాటిలో 1,51,836 దరఖాస్తులు అర్హమైనవిగా నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు. ఎలిజిబిలిటీకి సంబంధించి గ్రీవెన్స్‌ను ఈనెల 21 వరకు స్వీకరించి, 27న అర్హుల తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఇంటర్వ్యూ ప్రక్రియను సైతం పూర్తి పారదర్శకంగా నిర్వహించేలా చూడాలి, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే ప్రైవేటు యూనివర్సిటీల అనుమతులకు సంబంధించి విధివిధానాలు, వివిధకోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి సెట్ల నిర్వహణ పురోగతిపై చర్చిస్తూ సకాలంలో అడ్మిషన్లు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు వర్సిటీలకు అనుమతులు ఇచ్చే సమయంలో యుజిసి నిబంధనలను పాటించాలని స్పష్టంచేశారు.

**జాబ్ మేళాల ద్వారా 1.37లక్షల మందికి ఉద్యోగాలు**

ఇక సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై మంత్రి సమీక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1.37లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. యువతకు మరింత సౌలభ్యంగా ఉండేలా జాబ్ మేళాలను నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి ఐటిఐని పరిశ్రమలకు అనుసంధానించి, యువత నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన వర్క్ ఫోర్స్ తయారు, స్కిల్ గ్యాప్ భర్తీపై నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి 81 ఆపరేషనలైజ్ ఇండస్ట్రీ అకడమిషియా పార్టనర్ షిప్స్‌ను సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లా కేంద్రాల్లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ ఆధ్వర్యాన రూ.94కోట్లతో ట్రైనింగ్ సెంటర్ల నిర్మాణానికి డిజైన్లు సిద్ధమైనట్లు అధికారులు తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను యువతకు ఉపయోగకరంగా తీర్చిదిద్ది, వచ్చేనెలలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఎన్ రోల్ మెంట్ ఆధారంగా మొదటి సంవత్సరం నుంచే వివిధ ఉద్యోగాలు, వాటికి కావాల్సిన స్కిల్స్ సమాచారం, కెరీర్ గైడెన్స్ వివరాలతో నైపుణ్యం పోర్టల్ ద్వారా అప్ డేట్స్ వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి విద్యార్థికి స్కిల్స్ పై అవగాహన కల్పించడమేగాక ఆన్‌లైన్‌లో స్కిల్ పాస్ పోర్టు అందిస్తామని తెలిపారు. కళాశాల నుంచి చదువు పూర్తిచేసుకుని బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ప్లేస్ మెంట్ లభించేలా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో 169 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్లేస్‌మెంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఫలితాల సాధనే అంతిమ లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ సిఇఒ గణేష్‌కుమార్, సీడాప్ సిఇఒ నారాయణస్వామి, ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్. విజయభాస్కర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో కుప్పం మున్సిపాలిటీకి రెండో ర్యాంకు

● ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ ● నిత్యం ఇళ్ల నుంచి ఇ-ఆటోలతో చెత్తసేకరణ



కుప్పం మున్సిపాలిటీ స్వర్ణకుప్పం - స్వచ్ఛకుప్పం ఆర్చ్

**కుప్పం, జులై 17 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని కుప్పం మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో 'ఆపరేషన్ క్లీన్‌స్వీప్' కార్యక్రమంలో రెండో ర్యాంకు లభించింది. 50 వేల జనాభా లోపల ఉన్న అర్బన్ లోకల్ బాడీస్(యుఎల్‌బి) కేటగిరీ 1 విభాగంలో ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమంను నెల రోజుల పాటు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చూపడంతో కుప్పం మున్సిపాలిటీ రెండో ర్యాంకు సాధించింది. మొదటి ర్యాంకును ఉయ్యూరు, మూడో ర్యాంక్‌ను నిడదవోలు మున్సిపాలిటీ సాధించింది. అలాగే 50వేలకు పైబడి 3లక్షల దాకా జనాభా ఉన్న కేటగిరీ 2 విభాగంలో మొదటి స్థానంలో మచిలీపట్నం, ద్వితీయ స్థానంలో మదనపల్లి, తృతీయ స్థానంలో విజయనగరం మున్సిపాలిటీలు నిలిచాయి. 3లక్షలకు పైబడి జనాభా కలిగిన కేటగిరీ 3 విభాగంలో మొదటి స్థానంలో మంగళగిరి -తాడేపల్లి, రెండోస్థానంలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, మూడో స్థానంలో నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ నిలిచాయి. కాగా మున్సిపాలిటీల్లో నెలరోజుల పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పగలు రాత్రి పారిశుద్ధ్య పనులు:** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పాన్ని స్వర్ణ కుప్పం - స్వచ్ఛకుప్పంగా మార్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపటి ంది. కుప్పం మున్సిపాలిటీలో ఉదయం, రాత్రిపూట సైతం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. దీనికితోడు ఇ-ఆటోల ద్వారా నిత్యం ప్రజల ఇళ్ల వద్ద నుంచి తడి, పొడి, హానికర చెత్తలను పారిశుద్ధ్య కార్మికులు సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన వ్యర్థాల ద్వారా చెత్తనుంచి సంపద తయారీ కేంద్రానికి తరలిస్తున్నారు. ఇటీవలే 20వేల టన్నులకుపైబడిన చెత్తను డంపింగ్‌యార్డు నుంచి తొలగించి అక్కడ ఉద్యానవనం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీనికితోడు మున్సిపాలిటీలో వ్యర్థాల సేకరణకు గాబ్లర్ లిట్టర్ వాహనంను సైతం గత నెలలోనే అందుబాటులో తెచ్చారు. దీనికితోడు కా ంపాక్టర్ వాహనాలను సైతం వినియోగిస్తున్నారు. కుప్పంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు ఇ-సైకిళ్లను ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో ఒకేసారి 5555 ఇ-సైకిళ్లను పంపిణీ చేపట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సైతం సాధి ంచిన విషయం విదితమే. ఇ- సైకిళ్ల తయారీ సంస్థ అయిన ఇ - మోటరాడ్ సంస్థ కుప్పంలో త్వరలోనే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను 30కోట్లతో ఏర్పాటు చేయబోతోంది. సిఎం చంద్రబాబు ఆదేశాలతో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు కుప్పం మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చొరవ చూపి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించడం విశేషం.

## ఆగస్టు 9న గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి




**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆగస్టు 9న గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. "గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలు జరగాలి. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలి. గిరిజన ఆచారాలు, జీవన విధానం చాటేలా ప్రదర్శనలు ఉండాలి. గిరిజన ప్రాంతాలు, విద్యా సంస్థల్లో గిరిజన దినోత్సవం గురించి వివరించాలి. గిరిజనుల భూములకు ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తోంది. గిరిజన హక్కులు, సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి సంధ్యారాణి అన్నారు.

## తిరుపతిలో క్వాంటమ్ టెక్నాలజీస్‌పై అవగాహన



**తిరుపతి, జులై 17ప్రభాతవార్త ప్రతినిధి:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ,అమరావతి క్వాంటమ్ వ్యాలీ సంయుక్త ఆధ్వర్యంలో ధృతి హాల్ లో క్వాంటమ్ టెక్నాలజీస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో అభివృద్ధి చెందుతున్న క్వాంటమ్ సాంకేతికతలపై అవగాహన పెంపొందించి, పరిశోధన ఆవిష్కరణల దిశగా వారిని ప్రోత్సహించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యంగా మారింది. వేదికపై ఆచార్య మల్లికార్జున, డాక్టర్ వెంకటకృష్ణ, అమరావతి క్వాంటమ్ వ్యాలీ సలహాదారుడు వెంకటస్వామి తాడికొండ, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సిఇఒ వెంకటేశ్వర్లు కేశినేని పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు కేసినేని మాట్లాడుతూ సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలు, ఆశయాలను వివరించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచన, సాంకేతికత ఆధారిత అభ్యాసాన్ని పెంపొందించేందుకు సైన్స్ సిటీ కృషి చేస్తోందని తెలిపారు.
వాస్తవ జీవిత సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విద్యార్థులకు సమస్యా ప్రకటనలతో హ్యాకథాన్‌లు.. నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏ సమస్యనైనా పరిష్కరించడానికి ముందు "ఎందుకు" అనే ప్రశ్నకు సమాధానం కనుగొనడం అత్యంత ముఖ్యమని, అనంతరం ఏమిటి ఎప్పుడు ఎలా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. సుస్థిర అభివృద్ధికి సాంకేతికతను వినియోగించాలని, ఇప్పటికే ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచి స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
అలాగే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. వెంకటస్వామి తాడికొండ క్వాంటమ్ టెక్నాలజీస్‌పై సమగ్రంగా అవగాహన కల్పించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్యూబిట్స్, సూపర్‌పొజిషన్ ఎంటాంగిల్‌మెంట్, క్వాంటమ్ ఎరర్ కరెక్షన్ వంటి ప్రాథమిక భావనలను వివరించి, సంప్రదాయ కంప్యూటింగ్ పరిమితులను క్వాంటమ్ కంప్యూటింగ్ ఎలా అధిగమిస్తుందో వివరించారు. సంక్లిష్ట శాస్త్రీయ, పారిశ్రామిక సమస్యల పరిష్కారంలో క్వాంటమ్ సాంకేతికతల ప్రాధాన్యతను వివరించి, సైబర్ భద్రత, ఆరోగ్యరంగం, కృత్రిమ మేధస్సు, కమ్యూనికేషన్, దేశ సాంకేతికాభివృద్ధిలో వాటి భవిష్యత్ వినియోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.




**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** శుక్రవారం సాయంత్రం తిరుమలలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం ఆలయ నాలుగు మాడ వీధుల్లో అత్యంత వైభవంగా పుష్ప పల్లకి సేవ ఊరేగింపు జరిగింది. రంగురంగుల, సువాసనలు వెదజల్లే వివిధ రకాల దేశీయ, విదేశీ పూలతో అలంకరించిన పల్లకిపై మలయప్పస్వామి ఉభయ దేవేరులతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆరు రకాల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల కట్ ఫ్లవర్లు కలిపి దాదాపు ఒక టన్ను పుష్పాలతో ప్రత్యేకంగా పల్లకీని అలంకరించారు. చిరుజల్లుల నడుమ వైభవంగా పుష్పపల్లకీ సేవ భక్తుల గోవిందనామస్మరణల మధ్య సాగింది. అణివార ఆస్థానం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ మురళీకృష్ణ ఆలయ వర్గాలు, అర్చకులు పాల్గొన్నారు.




## పంటల బీమాతో రైతులకు ఆర్థిక భరోసా

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త:** రైతులందరూ పంటల బీమా పథకంలో చేరాలని ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పంటనష్టం వాటిల్లితే ఈపథకం ఆసరాగా ఉంటుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా రైతులకు సూచించారు. విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ, ఉద్యాన, సహకార, బ్యాంకింగ్, బీమా సంస్థల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. పంటలబీమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో పంటలకు నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున ఫసల్‌బీమా యోజన పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులందరూ ఈపథకంలో నమోదు చేయించుకోవాలని హితవు పలికారు.

## ఎఐ నిపుణులకు భారీ డిమాండ్

### ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం(కృష్ణా), జులై 17 ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణులకు అధిక డిమాండ్ ఉందని గన్నవరం యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. కేసరపల్లి గ్రామంలో హెచ్‌సిఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఐఎస్‌ఎస్‌సిఐ) సహకారంతో ఏఐ ఉచిత శిక్షణా కేంద్రం యువకేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను శుక్రవారం ఫ్లై 4వైస్ ఛైర్మన్ చెరుకూరి కుటుంబరావుతో కలిసి యార్లగడ్డ ప్రారంభించారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ స్వర్ణగ్రామం భవనాన్ని అభివృద్ధి చేసి హెచ్‌సిఎల్ ఫౌండేషన్‌కు అప్పగించామని, వారు కోటిరూపాయల వ్యయంతో కే ంద్రాన్ని ఏర్పాటు చేయటంతోపాటు కేంద్రం నిర్వహణ కోసం హెచ్‌సిఎల్ ప్రతిఏటా రూ.80లక్షలు ఖర్చుచేయనుందన్నారు.

## సాగునీటి పారుదలకు అడ్డంకులు కలిగించిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు పెట్టండి

● కోనసీమ జిల్లా ఎస్పీకి మంత్రి నిమ్మల సూచన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 17 ప్రభాతవార్త:** అనుమతి లేకుండా ముక్కామల నడిపూడి కాలువ గట్టు ప్రాంతంలో రివిట్ మెంట్ (సీసీ వాల్) నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయ్యాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకు సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో సాగునీటి కాలువల పర్యవేక్షణకు విచ్చేసిన ఆయన ముక్కామల, మొసలపల్లి సమీపంలో నిర్మిస్తున్న రిటైనింగ్వాల్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీరు విడుదల సమయంలో పనులు ఎందుకు ప్రారంభించారని సంబంధింత కాంట్రాక్టర్ను మంత్రి ప్రశ్నించారు. ఈ సమయంలో పనులు చేపట్టడం వల్ల వేలాది ఎకరాలలో సాగునీటి ఎద్దడి వచ్చి పంటలకు నీరు అందడంలేదన్నారు. దీనికి సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని సూచించారు.
అలాగే ఎవరి అనుమతితో పనులు చేపడుతున్నారని మంత్రి అధికారులు, కాంట్రాక్టర్ను ప్రశ్నించారు. దీంతో ఆర్‌అండ్‌బి శాఖ అనుమతితో పనులు ప్రారంభించామని చెప్పడంతో మంత్రి నిమ్మల కాంట్రాక్టర్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ సంబంధం లేకుండా పనులు చేపడతారా అంటూ మండిపడ్డారు. అలాగే కాలువను సగం మూసివేయడంపై ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆరాతీశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో ఆయన ఫోన్లో మాట్లాడారు. సంబంధిత శాఖ అనుమతులు లేకుండా కాంట్రాక్టర్ పనులు చేపట్టి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాంట్రాక్టర్పై క్రిమినల్ కేసు నమోదు చేయ్యాలని ఎస్పీని ఆదేశించారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచెయ్యాలని సూచించారు. పనులు వద్ద మిషన్లు ఏర్పాటుచేసి ఫ్లడ్లైట్ల సాయంతో రాత్రి, పగలు పనిచేయ్యాలని సూచించారు. అధికారుల నిరక్ష ్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాగుల సేకరణకు ప్రభుత్వం ఆమోదం

● మంత్రి సవిత వినతికి స్పందించిన

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**పెనుకొండ, జులై 17 ప్రభాతవార్త:** సత్యసాయి జిల్లాతో పాటు రాష్ట్రంలోని రాగులు పండించిన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, 2025-26 రబీ సీజన్‌కు సంబంధించిన మిగిలిన రాగుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాగుల సేకరణ గడువును 2026 జూలై 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి సవిత ఓ ప్రకటనలో తెలిపారు. రాగులు సాగు చేసిన రైతులకు తమ ఉత్పత్తిని ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతుల సమస్యను సానుకూలంగా పరిగణించిన మంత్రి నాదెండ్ల మనోహర్ అవసరమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రాగుల రైతులకు గణనీయమైన ఊరట లభించనుంది. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, ఇతర మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణయించిన గడువులోపు సమీప సేకరణ కేంద్రాలకు తమ రాగులను తీసుకువచ్చి విక్రయించుకోవాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించిన 5,000 మెట్రిక్ టన్నుల (ఎం టి) రాగుల సేకరణకు అదనంగా, మరో 2,500 మెట్రిక్ టన్నుల (ఎం టి) రాగుల సేకరణకు కూడా అనుమతి ఇచ్చింది. దీంతో మొత్తం 7,500 మెట్రిక్ టన్నుల రాగులను ప్రభుత్వం సేకరించనుంది. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వారి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

# వర్జీనియా పొగాకు కొనుగోళ్లు పెంచండి

- రైతులకు మరింత గిట్టుబాటు ధర కల్పించాలి
- కంపెనీలతో చర్చించి ధరలు పెరిగేలా టొబాకో బోర్డు చర్యలు తీసుకోవాలి
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్జీనీయా పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టొబాకో బోర్డును కోరారు. శుక్రవారం పొగాకు కొనుగోళ్ల పురోగతిపై మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, టొబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. విశ్వశ్రీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్‌సివి పొగాకు కొనుగోళ్లు, రైతులకు లభిస్తున్న ధరలు, మార్కెట్ పరిస్థితులు, కొనుగోళ్ల వేగవంతంపై విస్తృతంగా సమీక్షించారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా పొగాకు కొనుగోళ్లు గణనీయంగా ఊపందుకున్నాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 8.5 లక్షల కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం గరిష్ఠంగా కిలోకు రూ.250 వరకు ధర లభిస్తోందని, రైతులకు మరింత మెరుగైన ధర వచ్చేలా కొనుగోలు సంస్థలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని టొబాకో బోర్డును కోరారు. ముఖ్యంగా, పొగాకు కొనుగోలు సంస్థలపై సమర్థవంతమైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు ఇంకా అధిక ధర లభించేలా చర్యలు చేపట్టాలని టొబాకో బోర్డు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు సూచించారు. కొనుగోళ్లు మరింత వేగవంతం కావడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మరింత మెరుగుపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

అలాగే, తక్కువ నాణ్యత గల పొగాకును సాగు చేసిన రైతులు కూడా నష్టపోకుండా వారికి గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు సంస్థలతో ప్రత్యేకంగా చర్చలు జరపాలని టొబాకో బోర్డు అధికారులకు మంత్రి ఆదేశించారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 2026-27 సీజన్‌లో ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసే దిశగా వ్యవసాయ శాఖ, టొబాకో బోర్డుతో సమన్వయం చేసుకుని రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా రైతులకు స్థిరమైన గిట్టుబాటు ధరలు లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# హాస్టల్ వార్డెన్లకు పదోన్నతులు

## సర్వీస్ రూల్స్ రూపకల్పన, ఉత్తర్వులు

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం పరితపిస్తున్న బిసి హాస్టళ్లకు చెందిన 300 మందికిపైగా గ్రేడ్ 2 వార్డెన్లకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. సర్వీస్ రూల్స్ రూపొందిస్తూ పదోన్నతులకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై గ్రేడ్-2 వార్డెన్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సిఎం చంద్రబాబుకు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. బిసి హాస్టళ్లకు చెందిన 300 మందికిపైగా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు ఎపిపిఎస్‌సి ద్వారా నియామకమయ్యారు. సర్వీసు రూల్స్ లేకపోవడంతో, గ్రేడ్-1 వార్డెన్‌గా పదోన్నతి పొందే అవకాశం లేకుండా పోయింది. ఇదే విషయమై 2008 నుంచి సర్వీస్ రూల్స్ రూపొందించాలని, పదోన్నతులు కల్పించాలని ఎన్నో పర్యాయాలు ఆయా ప్రభుత్వాల దృష్టికి తీసుకొస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా తమ పదోన్నతుల కల మాత్రం తీరలేదు. ప్రమోషన్లు లేకుండానే పదవీ విరమణ చేస్తామనే ఆందోళన వారిని వెంటాడుతుండేది. ఇదే విషయమై సిఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. ప్రమోషన్ల కోసం గ్రేడ్-2 వార్డెన్లు ఎంతలా ఎదురు చూస్తున్నారో వివరించారు. ఈ నేపథ్యంలో గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లకు పదోన్నతుల కల్పించాలని సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా సర్వీస్ రూల్స్ రూపొందిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. దీనివల్ల భవిష్యత్తులో గ్రేడ్-1 వార్డెన్లగా వారికి పదోన్నతులు కల్పించడానికి అవకాశం కలుగుతుంది.

ఉద్యోగంలో చేరిన నాటి నుంచి సీనియార్టీని పరిగణలోకి తీసుకుని పదోన్నతులు కల్పించనున్నారు. సర్వీస్ రూల్స్ రూపకల్పనతో పదోన్నతుల కల్పనలో తమకు అవకాశముంటుందని గ్రేడ్-2 వార్డెన్లు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. 18 ఏళ్ల నుంచి పదోన్నతులు లేకుండా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్‌గానే నిలిచిపోయిన 300 మందికిపైగా ఉద్యోగులకు ఎంతో ఉపశమనం కలిగించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


తమ చిరకాల కోరిక నెరవేర్చినందుకు సిఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు గ్రేడ్-2 వార్డెన్లు ధన్యవాదాలు తెలియజేశారు. జీవితాంతం తమ కుటుంబాలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాయని సంతోషం వెలిబుచ్చుతున్నారు.

# కొల్లేరులో కాలుష్యం పెరగడంపై సిఇసి తీవ్ర ఆగ్రహం

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు అక్రమ చేపల చెరువుల వివాదంలో సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ (సిఇసి) సంచలన ఆదేశాలు జారీ చేసింది. అక్రమ చెరువుల ధ్వంసానికి అటవీ శాఖకు పూర్తిగా సహకరించాలంటూ ఏలూరు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని, కూల్చివేతలకు అడ్డుతగులుతున్నారని కమిటీకి అటవీ శాఖ తెలిపింది. అటవీ శాఖ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని తక్షణమే రంగంలోకి దిగాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కొల్లేరులో తాజా ఆక్రమణలు, అక్రమ గట్ల నిర్మాణంపై ఎపి ప్రభుత్వాన్ని కమిటీ నివేదిక కోరింది. అభయారణ్యం పరిధిలోని అక్రమ చెరువులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంపై సిఇసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటపాక బర్డ్ సెంటర్ ఎండిపోవడం, పక్షుల మనుగడ ప్రమాదంలో పడటంపై పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ వేస్ట్, పురుగుమందుల వ్యర్థాలతో కొల్లేరు సరస్సు కలుషితం కావడంపై సమగ్ర సమాధానం ఇవ్వాలని ఎపి ప్రభుత్వాన్ని కమిటీ ఆదేశించింది. ఆటపాక పక్షుల కేంద్రానికి నీటి సరఫరా నిలిపివేయడం, కొల్లేరులో కాలుష్యం పెరగడంపై సాధికార కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కొల్లేరు లేక్ ప్రొటెక్షన్ కేసులో జిల్లా కలెక్టర్‌కు కేంద్ర సాధికార కమిటీ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరుణాళ్లు

- ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం




**శ్రీకాళహస్తి, జులై 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఒ బికె వెంకటేశు, ఇంజనీరింగ్ అధికారులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ధర్మరాజలస్వామి ఆలయ పూజారి పురుషోత్తం, సహాయకులు వేదపండితులు అర్ధగిరి, డిప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ హేమామాలిని ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద హోమాన్ని ఆలయ అర్చకులు పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా ఆలయంలోని ఈశాన్యంలో గల హోమ గుండంలో హోమాన్ని వెలిగించారు. అలాగే గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ కలశాలను ఏర్పాటు చేశారు. అర్చకులు, వేదపండితుల సారథ్యంలో పూజలు నిర్వహించారు. ఉభయదారులు జూలుగంటి కుటుంబసభ్యులు హాజరయ్యారు. పాండవ జననం, ఘట్టంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. భక్తులు సమర్పించిన చీరలు ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు. 29వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామని ఇఒ బికె వెంకటేశు తెలిపారు.

# పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల ప్రవేశాలకు గడువు పొడిగింపు




**తిరుపతి, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి పలు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల సమర్పణ గడువును జులై 31 వరకు పొడిగించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య పి. సువర్ణలతా దేవి తెలిపారు. ప్రవేశాలు అందుబాటులో ఉన్న కోర్సులలో సర్టిఫికేట్ కోర్స్ ఇన్ పల్లియేటివ్ కేర్ (3 నెలలు), పీజీ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ మెషిన్ లెర్నింగ్ (12 నెలలు), డిప్లొమా ఇన్ యోగా (12 నెలలు), పీజీ డిప్లొమా ఇన్ యోగా చేరవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థినులు "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎస్‌పిఎంవివి. ఎసి. ఇన్" వెబ్‌సైట్ నుండి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకుని,జులై 31 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని తెలిపారు. కోర్సుల అర్హతలు, ఫీజులు, ఇతర వివరాల కోసం "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎస్‌పిఎంవివి.ఎసి. ఇన్" వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆచార్య పి. సువర్ణలతా దేవి సూచించారు.

# అమరావతిలో నదీ పర్యాటక అభివృద్ధికి కార్యాచరణ

## మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో నదీ పర్యాటక అభివృద్ధి (రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్)కి ఎపి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కృష్ణా నది ఒడ్డున ప్రతిపాదిత అమరావతి రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కోసం, అలాగే కృష్ణా పుష్కరాలు 2028కి ముందు పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. అందులో భాగంగా అమరావతిలో 27 కిలోమీటర్ల రివర్ ఫ్రంట్, 7 దీవుల అభివృద్ధికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. 2028 కృష్ణా పుష్కరాల నాటికి ఉద్దండరాయునిపాలెంలో 3 కిలోమీటర్ల పైలట్ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగా 1 కిలోమీటర్ మేర మెరీనాను ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక, పర్యావరణ అనుకూల విధానాలతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నామని వివరించారు. అమరావతిలో చేపట్టే ఈ టూరిజం ప్రాజెక్టులపై అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎడిసిఎల్) అధికారులతో మంత్రి నారాయణ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. అమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం పార్కులను పిపిపి విధానంలో ఎడిసిఎల్ అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే టూరిజం ప్రాజెక్టుల కోసం భూములు కేటాయించిన మిగిలిన సంస్థలు కూడా త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నారాయణ సూచించారు. స్టార్ హోటళ్ల కోసం ఎకరానికి రూ.8.20 కోట్ల ధరను సిఆర్‌డిఎ నిర్ణయించింది. అమరావతిలో రోడ్లు, భవనాల నిర్మాణం పూర్తయ్యేసరికి టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. సిఎం చంద్రబాబు సూచనలను పరిగణనలోకి తీసుకుని పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్టులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

# ఎపితో మా బంధం విడదీయలేనిది

- మంత్రి లోకేష్ ట్వీట్‌కు గల్లా జయదేవ్ స్పందన



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరరాజా గ్రూప్ ప్రస్థానం ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రారంభమైందని, ఈ ప్రాంతంతో తమకున్న బంధం ఎప్పటికీ ప్రత్యేకమని సంస్థ అధినేత, మాజీ ఎంపి గల్లా జయదేవ్ స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్టుకు ఆయన శుక్రవారం స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్ ఎపిని వీడి తెలంగాణలో కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ చిత్తూరులో పుట్టిన అమరరాజా సంస్థ, గత వైసిపి ప్రభుత్వ వేధింపుల కారణంగా ఇతర రాష్ట్రాలకు విస్తరించాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. దీనికి ఎపి క్షమాపణ చెప్పాలని, సంస్థకు రాష్ట్ర ద్వారాలు, హృదయాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఆయన తన పోస్టులో తెలిపారు. లోకేష్ పోస్టుకు గల్లా జయదేవ్ బదులిచ్చారు. "మీ ఆత్మీయ వచనాలకు, శుభాకాంక్షలకు ధన్యవాదాలు. అమరరాజా ప్రస్థానం ఆంధ్రప్రదేశ్‌లోనే మొదలైంది. ఇది మాకు ఎప్పటికీ ప్రత్యేకమే. మా మూలాలు ఇక్కడే బలంగా ఉన్నాయి. మా నిబద్ధత చెక్కుచెదరదు, భవిష్యత్తులో ఇది మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నా. మనమంతా కలిసి కొత్త అవకాశాలను సృష్టిస్తూ ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం‌ అని జయదేవ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# 'తల్లికి వందనం' ప్రతి బిడ్డకు ఇవ్వాల్సిందే!

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** 'తల్లికి వందనం' అమలులో చంద్రబాబు ప్రభుత్వం లబ్దిదారులకు తీరని అన్యాయం చేసిందని, కూటమి ప్రభుత్వంపై ఎపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. 'తల్లికి వందనం'పై నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 87 లక్షల మంది బిడ్డలకి ఇవ్వాల్నారు. కోతలు పెట్టకుండా ప్రతి బిడ్డకు 15 వేలు జమ చేయాలన్నారు. కొర్రీలు పెట్టకుండా మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
No.07/TO/2026-2027 తేది: 15.07.2026
పనిపేరు: 2026-2027 సంవత్సరానికి కాకినాడ, (R&B) సబ్ డివిజన్ యొక్క గొల్లపాలెం (R&B) సెక్షన్‌లో స్టేట్ హైవేల నిర్వహణ. సుమారు విలువ: రూ.6.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ యొక్క తేదీ మరియు స్వీకరణ: 22.07.2026 మ.2.00గం. నుండి 29.07.2026 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నం: 9440818051.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజన్, కాకినాడ.
DIPR.NO. 20952/CL/ADVT/1/1/2022-23 తేదీ: 17.07.2026

హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 09, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
బ్రాంచ్ ఆఫీస్: హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 5-9-130 & 5-9-130/1, తిరుమల కాంప్లెక్స్, హన్మకొండ హెడ్ క్వార్టర్స్, వరంగల్, తెలంగాణ-506001
బహిరంగ ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కోసం ఇ-వేలం)
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం]
ఫైనాన్షియల్ ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చట్టం, 2002 ప్రకారం హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వద్ద తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకానికి సంబంధించిన నోటీసు.
[illegible]
HHFJRMLAP 24000045288
రూ.20,84,000/-
రూ.2,08,400/-
[illegible]
రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు 30 రోజుల అమ్మకం నోటీసు
[illegible]
తేది : 18/07/2026 హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి తరఫున
ప్రదేశం : వరంగల్

# తిరుమల సమాచారం



## శ్రీరంగం నుండి శ్రీవారికి పట్టువస్త్రాలు

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీరంగం రంగనాథ స్వామి తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శుక్రవారం ఉదయం బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న పెద్ద జీయర్‌స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి రమేష్, కమిషనర్ వినయ్ కలిసి పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోనికి తీసుకెళ్ళారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, తమిళనాడు దేవాదాయ శాఖ సంయుక్త కమిషనర్ రవిచంద్ర, శ్రీరంగం ఆలయ ఇఒ శివరామ్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు సుందర బట్టర్, ఆలయ వర్గాలు పాల్గొన్నారు.



## గోవిందా.. ఏదీ స్వామీ నీ దర్శనం

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** వారాంతం ఆపై వరుససెలవులు రావడంతో శుక్రవారం ఆణివార ఆస్థానం పర్వదినాన తిరుమలకు భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో క్యూ లైన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా క్యూ లైన్లను నిర్వహిస్తున్నారు. సర్వదర్శనానికి 30 గంటల పైగానే సమయం పడుతోంది. భక్తులు పూర్తిగా సిబ్బందికి సహకరించాలని, సంయమనంతో దర్శనం చేసుకోవాలని ప్రచార హోరెత్తిస్తున్నారు. క్యూ లైన్‌లలో ఉన్న వారికి శ్రీవారి సేవకులు అన్న ప్రసాదం, మజ్జిగ, మంచి నీరు, పాలు అందిస్తున్నారు. శుక్రవారం ఉదయానికి తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. భక్తుల క్యూ లైన్ గోగర్భం డ్యామ్ వరకూ విస్తరించింది. సర్వదర్శనం క్యూ లైన్ లోకి ఉదయం టోకెన్లు లేకుండా ప్రవేశించే భక్తులకు శ్రీవారి దర్శనం ముప్పై గంటలపైగానే సమయం పడుతుంది. టైమ్ స్లాట్ సర్వదర్శనం భక్తులకు 10గంటల సమయం పడుతుంది. ఎస్ఇడి టిక్కెట్ భక్తులకు 6గంటల సమయంపడుతుంది. గురువారం రాత్రి వరకు శ్రీవారిని 63,556 మంది భక్తులు దర్శించుకున్నారు. కానుకల రూపంలో శ్రీవారి హుండీకి రూ.5.31కోట్లు ఆదాయం వచ్చింది. శుక్రవారం సాయంత్రానికి 39వేలమంది భక్తులకు మహాలఘులో స్వామి దర్శనం చేయించారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో వెలుపల క్యూ లైన్లలోకి కూడా మరింత మంది భక్తులను అనుమతించడాన్ని క్రమపద్ధతిలో చూస్తున్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి

### తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణివార ఆస్థానం రోజున శ్రీవారి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని ప్రముఖులు తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామాచర్ల జనార్ధన రావు, సినీనటుడు నారా రోహిత్, తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి ఎస్.రమేశ్ వేర్వేరుగా ఆలయం లోనికి చేరుకని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అదికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పట్టువస్త్రాల్లో మెరిసిన వేంకటేశ్వరుడు

- మలయప్పకు నూతన వస్త్రధారణ
- వేడుకగా ఆణివార ఆస్థానం

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆపద మొక్కుల వాడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఉదయం 7గంటలకు బంగారు వాకిలి ముందు ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో మలయప్పస్వామి గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన విశ్వక్సేనులు దక్షిణాభి ముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనంద నిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర దంపతులు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇతర ఉన్నతాధికారులు వెంట నడిచారు. నాలుగు పట్టు వస్త్రాలను దేవదేవుడు శ్రీనివాసుడి మూలవిరాట్టులకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్ప స్వామికి, మరొకటి విశ్వక్సేనులవారికి అలంకరించారు. ఆ తరువాత శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు తలకు శ్రీవారి పాద వస్త్రంతో "పరివట్టం" (చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి నిత్యైశ్వర్యోభవ అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు పెద్దజీయర్‌కి, చిన్నజీయర్‌కి, టిటిడి తరపున ఇఒ రవిచంద్రకి లచ్చన



తాళపుచెవి గుత్తిని వరుసక్రమంలో కుడిచేతికి తగిలించారు. 'రూపాయి' హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాలచెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

**వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు:** సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టిటిడి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టిటిడి ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి దంపతులు, బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, ఎస్పీ లంకెల సుబ్బారాయుడు, డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుమల ఎఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, ఆలయ వర్గాలు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 23నుండి శ్రీవారి పవిత్రోత్సవాలు



**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడాది పొడవునా జరిగే పలు రకాల ఉత్సవాలు, కైంకర్యాలు, సేవల వల్ల తెలిసీతెలియక జరిగిన పొరబాట్లను సరిదిద్దుకునేందుకు ఉత్సవమూర్తులకు నిర్వహించే పవిత్రోత్సవాలు ఈ ఏడాది వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఏటా మూడురోజుల పాటు ఆలయం లోపల కల్యాణోత్సవ మండపంలో (సంపంగి ప్రాకారం) జరిగే ఈ పవిత్రోత్సవాలకు ఏ రోజుకారోజు టిక్కెట్లు పొందిన గృహస్థ భక్తులను ఈ సేవకు అనుమతినిస్తారు. అయితే ఈ ఏడాది టిటిడి పెద్దలు వినూత్నంగా ఆలోచనచేసి ఏకంగా పవిత్రోత్సవాల టిక్కెట్‌ను రూ.5 వేలు చేశారు. ఈ టిక్కెట్ ఆన్‌లైన్‌లో పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు ఆలయంలోనికి చేరుకుని ఏడుకొండల స్వామిని దర్శించుకునే భాగ్యం కల్పించారు. పవిత్రోత్సవాలకు సంబంధించి సేవా టిక్కెట్లపై ఒకే టికెట్ పొందిన గృహస్థ భక్తులు మూడు రోజులు సేవలో పాల్గొనే అవకాశం కల్పించింది. తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది ఆగస్టు 23 నుండి 25 వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించేలా నిర్ణయించారు. ఆగస్టు 22న అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనల, ఉత్సవాల్లో భక్తులు వల్ల గానీ, సిబ్బంది వల్ల తెలియక కొన్ని దోషాలు జరుగుతాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా ఆగమ శాస్త్ర ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సేవలో పాల్గొనాలని భావించే భక్తులకు ఈ నె 21వ తేదీన గురవారం ప్రత్యేకంగా టికెట్లను ఆన్ లైన్ లో జారీ చేయనుంది. 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేసే టికెట్‌ను ఇద్దరు గృహస్థ భక్తులకు కలిపి రూ.5 వేలు చెల్లించి కొనుగోలు చేయవచ్చు. టికెట్లు పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి జరిగే స్నపన తిరుమంజనంలో, చివరి రోజున పూర్ణాహుతిలో పాల్గొనే అవకాశం కల్పించారు. పవిత్రోత్సవాల టిక్కెట్లు పొంది సేవలో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్ర ధారణతో ఆయా రోజుల్లో ఉదయం 7 గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు చేరుకోవాలి. భక్తులు ఏదైనా ఫొటో గుర్తింపు కార్డును చూపితే ఆలయంలోపలకు అనుమతిస్తారు. ఈ ఏడాది వినూత్నంగా భక్తులకు వరుసగా మూడు రోజులు ఇష్టదైవమ్ తిరుమలేశుని దర్శించుకునే అవకాశం కలగడంతో పెద్ద సంఖ్యలో భక్తులు సద్వినియోగం చేసుకుంటారని టిటిడి అంచనా వేస్తోంది.

# మెస్సీ మ్యాజిక్ ఫైనల్లోనూ కొనసాగేనా?

## చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతున్న అర్జెంటీనా * వరుసగా రెండో కప్‌తో చరిత్ర సృష్టించే దిశగా మెస్సీ సేన




**అట్లాంటా, జూలై 17:** సాకర్ వరల్డ్‌కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతోంది. వరుసగా రెండో కప్ అందుకోవడంపై దృష్టి సారించింది. ఫైనల్లో యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ తో తలపడనుంది. ఫైనల్లోనూ నెగ్గి చరిత్ర సాధించాలని మెస్సీ సేన పట్టుదలతో ఉంది. అట్లాంటా వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్లోనూ ఇంగ్లాండ్‌ను చివరి నిమిషాల గోల్స్‌తో అర్జెంటీనా చిత్తుచేసింది. బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు సార్లు ప్రపంచకప్ గెలిచిన జట్టుగా రికార్డు సృష్టించే దిశగా అర్జెంటీనా ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్లో మెస్సీని ఆపడంపైనే ప్రత్యర్థి జట్లు దృష్టి పెట్టగా, అర్జెంటీనా అదే అవకాశంగా మల్చుకుని గెలుపొందింది. వరుసగా రెండో ఫైనల్ సమరానికి సిద్ధమైంది.

**ఇంగ్లాండ్ ఆధిక్యం చాటినా..**

ఫుట్‌బాల్‌లో చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగిన సెమీఫైనల్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. దీంతో తొలిఅర్ధభాగం గోల్ లెస్‌గా ముగిసింది. 55వ నిమిషంలో ఆంథోనీ గోర్డాన్ ఇంగ్లాండ్‌కు మెరుపు గోల్ అందించి ఆ జట్టును 1-0తో ఆధిక్యంలో నిలిపాడు. మ్యాచ్ చివరి దశకు వచ్చే వరకు కూడా అర్జెంటీనా గోల్స్ సమం చేయడంలో విఫలమవడంతో అందరూ ఇంగ్లాండ్ గెలుస్తుందని భావించారు. ఇంగ్లాండ్ శిబిరంలో సంబరాలు కూడా మొదలయ్యాయి. 1966 తర్వాత తొలిసారి వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరువయ్యామని ఇంగ్లాండ్ ప్లేయర్లు కూడా అతివిశ్వాసానికి పోయారు.

**కొంపముంచిన అతి**

గోల్ కొట్టిన తర్వాత ఇంగ్లాండ్ చేసిన వ్యూహాత్మక తప్పిదమే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. రెండో గోల్ కోసం ప్రయత్నించి అర్జెంటీనాను కోలుకోలేని దెబ్బ తీయాల్సింది పోయి, ఇంగ్లాండ్ ఆటగాళ్లు డిఫెన్స్‌తో కాలయాపన చేయాలని చూశారు. బంతిని తమ ఆధీనంలో ఉంచుకుని మ్యాచ్‌ను ముగించాలనే అతి జాగ్రత్తతో ఇంగ్లాండ్ ఆట బెడిసికొట్టింది. ఇక్కడే మరోసారి డిఫెండింగ్ ఛాంపియన్ అద్భుతం చేసింది.

**మెస్సీ మ్యాజిక్, మెరుపు గోల్స్**

గత మ్యాచ్‌ల్లోలాగే చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగింది. మెస్సీతో పాటు కోచ్ థామస్ టుచెల్ పన్నిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి. గోల్ వెనుకబడినప్పటికీ అర్జెంటీనా తమ ఆట తీరును మార్చలేదు. మైదానంలో తన ఆలోచనలు, వ్యూహాలతో మ్యాచ్‌ను శాసించగలనని మెస్సీ మరోసారి నిరూపించాడు. మెస్సీని గోల్స్ చేయకుండా ఆపగలిగింది కానీ, అతను మ్యాచ్‌ను నడిపించకుండా ఇంగ్లాండ్ అడ్డుకోలేక పోయింది. 85వ నిమిషంలో మెస్సీ ప్లానింగ్ తో ఎంజో ఫెర్నాండెజ్ గోల్ చేశాడు. ఇక ఇంజూరీ టైమ్‌లో మెస్సీ మరో మ్యాజిక్ పాస్‌తో ఇంగ్లాండ్ డిఫెన్స్‌ను గందరగోళంలో పడేస్తూ వచ్చిన ఆ బంతిని లౌటారో మార్టినెజ్ గోల్‌గా మలిచాడు. మెస్సీ గత రెండు మ్యాచ్‌ల్లో స్వయంగా గోల్ చేయకపోయినా, సహచరులకు అసిస్ట్‌లు అందించి మ్యాచ్ డిసైడర్‌గా నిలిచాడు. అర్జెంటీనా కేవలం లియోనెల్ మెస్సీపైనే ఆధారపడే జట్టు కాదని... ఫెర్నాండెజ్, మార్టినెజ్, అల్వారెజ్ వంటి యువ ఆటగాళ్లతో కూడిన ఛాంపియన్ల సైన్యమని గత మ్యాచ్‌లతో స్పష్టమైంది.

**ఛాంపియన్ టీమ్**

ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ తన స్థాయికి తగ్గ ఆటతీరుతో చెలరేగుతూ ఫైనల్ వరకు వచ్చింది. దాదా మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి జట్టు ఆధిక్యం చాటినా చివరి క్షణాల్లో పుంజుకుని ఛాంపియన్ ఆటతీరుతో గెలుస్తూ వచ్చింది. రౌండ్32లో కేప్ వెర్డే, తర్వాత ఈజిప్ట్, క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్ జట్లు అర్జెంటీనాను గట్టిగానే ఢీకొట్టాయి. కానీ ఒత్తిడిని ఎలా జయించాలో తెలిసిన అర్జెంటీనా ప్రతిసారీ విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లోనూ అదే పునరావృతమవుతే మాత్రం అర్జెంటీనాకు రెండో కప్ ఖాయం.





# జపాన్ ఓపెన్ సెమీస్‌లో సింధు

## ఈసీజన్‌లో మూడో సెమీస్ * పత్యర్థి వాకోవర్

**టోక్యో, జూలై 17:** భారత ఏస్ షట్లర్ పీవీ సింధు... జపాన్ ఓపెన్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జపాన్ స్టార్ ప్లేయర్ నోజోమి ఒకుహారతో పీవీ సింధు తలపడాల్సి ఉంది. అయితే గాయంతో కుహార వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. దీంతో తొలిసారి జపాన్ ఓపెన్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో సింధూకు ఇది మూడో సెమీఫైనల్. దీనికి ముందు మలేషియా సూపర్100, ఆస్ట్రేలియా సూపర్ 500 ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీస్ వరకు వెళ్లింది. కాగా 2023 డెన్మార్క్ ఓపెన్ తర్వాత మళ్లీ మూడేళ్లకు సూపర్ 750 ఓపెన్ బ్యాడ్మింటన్ సెమీఫైనల్ చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ అయిన సింధు... సెమీఫైనల్లో చైనాకు చెందిన చెన్ యుఫెతో తలపడనుంది. సింధు, యు ఫె ముఖాముఖిలో 6-8 తో ఉంది. సెమీఫైనల్లో యు ఫెపై గెలుపొందితే జపాన్ ఓపెన్ లో ఫైనల్ చేరిన తొలి భారత షట్లర్‌గా సింధూ నిలవనుంది. కాగా భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీకి ప్రి క్వార్టర్ ఫైనల్లో చుక్కెదురైంది. ధృవ్ కపిల, తనీషా క్రాస్టో జోడీ 20-22, 17-21తోవరుస గేమ్‌ల్లో చైనా జోడీ చేతిలో పరాజయం పొందింది.

# విండీస్ దిగ్గజం గ్యారీ సోబర్స్ కన్నుమూత



**బార్బడోస్, జులై 17:** వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ సర్ గ్యారీ సోబర్స్(89) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలతో బార్బడోస్‌లోని తన స్వగృహంలో మృతిచెందారు. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా, అత్యంత ప్రతిభావంతుడైన క్రికెటర్‌గా సోబర్స్ పేరుగాంచారు. ఎడమచేతి వాటం పేస్‌తో పాటు ఆర్థడాక్స్, రిస్ట్‌స్పిన్ బౌలింగ్ కూడా సోబర్స్ చేయగలరు. 16వ ఏట ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ప్రవేశించిన సోబర్స్.. 1954 నుండి 1974 మధ్య వెస్టిండీస్ తరఫున 93 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 57.78 సగటుతో 8032 పరుగులు సాధించారు. అలాగే 34.03 సగటుతో 235 వికెట్లు పడగొట్టారు. 1958లో పాకిస్థాన్‌పై 365 పరుగులు చేశాడు. ఈ రికార్డును 1994లో బ్రియాన్ లారా అధిగమించాడు. కౌంటీల్లో మాల్కం నాష్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ ఇచ్చే అత్యున్నత వార్షిక పురస్కారం సర్ గార్ఫీల్డ్ సోబర్స్ అవార్డు ఆయన గౌరవార్థం పెట్టబడింది. ఈ పురస్కారం అన్ని ఫార్మాట్లలో పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాడిని అందజేస్తారు. సోబర్స్ మృతి పట్ల ఐసీసీ, బీసీసీఐతో పాటు పలువురు క్రికెటర్లు సంతాపం తెలిపారు.

# రోహిత్ రిటైర్మెంట్ పక్కానా?



**లండన్, జులై 17:** ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగే మూడో వన్డేనే హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మకు చివరి మ్యాచ్ కానుందని, అతని రిటైర్మెంట్ పక్కా అన్న వార్తలు మీడియాలో షికారు చేస్తున్నాయి. రోహిత్ రిటైర్మెంట్ సందర్భాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు అతని తల్లిదండ్రులు గురునాథ్ శర్మ, తల్లి పూర్ణిమ శర్మ లండన్‌కు చేరుకున్నారని తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తుకు సంబంధించిన ఈ విషయంపై రోహిత్‌కు ముందే అవగాహన ఉందని, అందుకే తన ఫేర్‌వెల్ మ్యాచ్ సమయంలో కుటుంబ సభ్యులు స్టేడియంలో ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నాడని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ రోహిత్ కెరీర్‌లో ఈ పరిణామం అత్యంత భావోద్వేగంతో ఉండడం ఖాయం.

2027 వన్డే ప్రపంచ కప్ దృష్ట్యా భవిష్యత్తు ప్రణాళికలను పరిగణనలోకి ఉంచుకొని, ఇంగ్లాండ్ పర్యటన తర్వాత వన్డే ఫార్మాట్‌లో రోహిత్‌ను ఎంపిక చేయకూడదని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రోహిత్‌కు మేనేజ్‌మెంట్ ఇప్పటికే వివరించిందని సమాచారం. 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్ లో తన పేరు లేదని, ఆ టోర్నీ కోసం యువ క్రికెటర్లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారని తెలిస్తోంది. అయితే దీనిపై అటు బీసీసీఐ నుంచి కానీ, ఇటు రోహిత్ శర్మ నుంచి గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదు. ఈ ప్రచారాలకు లార్డ్స్‌లో ఆదివారం జరిగే మూడో వన్డేలో సమాధానం దొరికే ఛాన్స్ ఉంది.

# విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టిన జో రూట్



**కార్డిఫ్, జులై 17:** రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు విజయాన్ని అందించిన జో రూట్..విరాట్ కోహ్లీ రికార్డును అధిగమించాడు. ఛేజింగ్‌లో అజేయంగా 99 పరుగులతో నిలిచి రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు 4 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో వన్డే లక్ష్యఛేధనలతో జో రూట్ 2వేల పరుగులకు పైగా చేసి.. అత్యధిక సగటు కలిగిన ప్లేయర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని అగ్రస్థానంలో ఉన్నాడు. ధోని 75 ఇన్నింగ్స్‌ల్లో 102.71 సగటుతో 2876రన్స్ చేయగా..జోరూట్ 47ఇన్నింగ్స్‌ల్లో 91.59 సగటుతో 2473 రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ 105 ఇన్నింగ్స్‌ల్లో 6235 రన్స్ సాధించగా, అతని సగటు 89.07. వన్డేల్లోకి తిరిగి వచ్చిన జో రూట్... భారత్‌తో సిరీస్‌లో చెలరేగి ఆడుతున్నాడు. తొలి వన్డేలో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. రెండో వన్డేలోనూ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా అజేయంగా 175 రన్స్ సాధించాడు.

234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ ఆరంభంలోనే 2 వికెట్లు కోల్పోయినా, రూట్ నిలకడగా బ్యాటింగ్ చేస్తూ హ్యారీ బ్రూక్, సామ్ కరన్, జోస్ బట్లర్, విల్ జాక్స్‌లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి ఇంగ్లాండ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. 45వ ఓవర్ తొలి బంతికే అట్కిన్సన్ బౌండరీ కొట్టడంతో జో రూట్ 99 నాటౌట్‌గా నిలిచిపోయాడు. వన్డే చరిత్రలో 99 నాటౌట్‌తో అజేయంగా నిలిచిన తొలి ఇంగ్లండ్ బ్యాటర్‌గా రూట్ మరో రికార్డు నెలకొల్పాడు. అలాగే భారత్‌పై 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన మూడో ఇంగ్లండ్ బ్యాటర్‌గా నిలిచాడు.




# రూ.7764 కోట్లతో లాభాల్లో జియో జోష్

**ముంబయి, జులై 17:** ముకేష్ అంబాని ఆధ్వర్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ తొలిత్రైమాసికంలో రూ.20,946 కోట్ల నికరలాభం ఆర్జించింది. గతఏడాది 26,994కోట్లతో పోలిస్తే నికరలాభం 22శాతం తగ్గింది. గత ఏడాది తొలి ప్రత్రైమాసికంలో ఏసియన్‌పెయింట్స్‌లో రూ.8924కోట్లు రిలయన్స్ తన వాటాలు విక్రయించడంవల్ల వన్‌టైమ్ లబ్ధికింద లాభంలో వృద్ధిని చూపింది. ఆయిల్‌టు కెమికల్స్, రిటైల్, డిజిటల్ వ్యాపారాలు రాణించడంతో మెరుగైన ఫలితాలు కంపెనీ ప్రకటించింది. కంపెనీ రాబడులు 25శాతం వృద్ధిచెంది రూ.2.48 లక్షలకోట్లునుంచి 3.11లక్షల కోట్లకు పెరిగింది. రిలయన్స్ డిజిటల్ విబాగం జియో ఈసారి భారీ లాభాలునమోదుచేసింది. గతఏడాదితోపోలిస్తే 9శాతం వృద్ధితో రూ.7764 కోట్లు ఆర్జించింది. 12శాతం వృద్ధితో రూ.39,173 కోట్లు రాబడులు సాధించింది. సమీక్షా త్రైమాసికంలో ప్రతి కస్టమరునుంచి సగటు ఆదాయం రూ.215.6కి పెరిగితే సగటు డేటా వినియోగం నెలకు 43.7 జిబికి చేరిందని కంపెనీ ప్రకటించింది. ఈ త్రైమాసికంలోనే కంపెనీ 89 లక్షలమంది కొత్త చందాదారులను చేర్చుకోగలిగింది. జియో ఫైనాన్షియల్స్ షేర్లు ఇంట్రాడేలో ఆరుశాతంపెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి, జులై 17:** మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలు ఉన్నప్పటికీ శుక్రవారం దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో బలమైన కొనుగోళ్లు నమోదవడంతో పాటు టెక్ మహీంద్రా, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం మార్కెట్లకు ఊతమిచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికఫలితాలపై నెలకొన్న సానుకూల అంచనాలు కూడా భారీ షేర్లలో కొనుగోళ్లను పెంచాయి.

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు నష్టాల్లో ముగియడం వల్ల లాభాలు ప్రధానంగా లార్జ్‌క్యాప్ షేర్లకే పరిమితమైనట్లు స్పష్టమైంది. ఎస్అండ్‌పీ బీఎస్ఈ సెన్సెక్స్ 964.58పాయింట్లు పెరిగి 78,151.45 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 261.55పాయింట్లు ఎగసి 24,334.30వద్ద స్థిరపడింది. ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 2.52 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.48 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.55 శాతం లాభపడి నిఫ్టీ ర్యాలీకి ప్రధానంగా దోహదపడ్డాయి. విస్తృత మార్కెట్ బలహీనమేబీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.19 శాతం క్షీణించింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.76 శాతం పడిపోయాయి. బీఎస్ఈలో 1,722 షేర్లు లాభపడగా, 2,500 షేర్లు నష్టపోయాయి. 193 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. రూపాయి, బంగారం, ముడి చమురువిదేశీ మారకద్రవ్య మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి రేటున్న రూపాయి విలువ గత ముగింపు 96.4200తో పోలిస్తే 96.2800 వద్ద ట్రేడైంది. ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026 డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 0.24 శాతం పెరిగి రూ.1,40,687 వద్దకు చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లో సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1.66 డాలర్లు (1.97 శాతం) పెరిగి 85.89 డాలర్లకు చేరుకుంది.

ఫెడరల్ బ్యాంక్ షేరు 6.55 శాతం ఎగిసింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.99 శాతం లాభపడింది. తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.830 కోట్లకు పెరిగింది. టెక్ మహీంద్రా 3.96 శాతం ఎగసింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ స్థిరమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. విప్రో షేరు 1.04 శాతం పడిపోయింది. కంపెనీ నికర లాభం 4.69 శాతం తగ్గి రూ.3,356.3 కోట్లుగా నమోదైంది.

అమల్ షేరు బలమైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. సియట్ షేరు 7.28 శాతం క్షీణించింది. వీవర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ షేరు 6.68 శాతం పడిపోయింది. ఇండోబెల్ ఇన్సులేషన్స్ షేరు 14.82 శాతం ఎగిసింది. సుందరం బ్రేక్ లైనింగ్స్ నుంచి మొత్తం రూ.14.75 కోట్ల విలువైన నాలుగు దేశీయ ఆర్డర్లు పొందినట్లు కంపెనీ వెల్లడించింది. పాలీక్యాబ్ ఇండియా షేరు 3.99 శాతం క్షీణించింది. కాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ ఐపీఓకు తొలి రోజే మంచి స్పందన లభించింది. శుక్రవారం సాయంత్రం 4:36 గంటల నాటికి ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం, ఆఫర్ చేసిన 78.35 లక్షల షేర్లకు గాను 92.02 లక్షల షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 1.17 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఈ ఐపీఓ జూలై 17న ప్రారంభమై జూలై 21న ముగియనుంది. ఒక్కో షేరు ధర బ్యాండ్‌ను రూ.402 నుంచి రూ.424 మధ్య నిర్ణయించారు.

# రూ.12వేల కోట్ల నిధుల సమీకరణకు ఎన్టీపీసీ



**న్యూఢిల్లీ, జులై 17:** ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ రూ.12వేల కోట్ల వరకు నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనను ఈ నెల 24న జరిగే బోర్డు సమావేశంలో పరిశీలించనుంది. ఈ మేరకు సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. జూన్ 30 ముగిసిన తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను కూడా ఆడిట్ కమిటీ సమీక్ష అనంతరం ఇదే సమావేశంలో బోర్డు ఆమోదించనుంది. నిధుల సమీకరణలో భాగంగా భద్రత కలిగిన లేదా భద్రతలేని, రీడీమ్ చేయగల, పన్ను విధించే లేదా పన్ను మినహాయింపు కలిగిన, క్యుములేటివ్ లేదా నాన్‌క్యుములేటివ్ నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్లు జారీ చేయాలని సంస్థ ప్రతిపాదించింది. మొత్తం సమీకరణ పరిమితి రూ.12వేల కోట్ల వరకు ఉండనుంది. ఈ ప్రతిపాదనకు కంపెనీ రానున్న వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదం అవసరమని ఎన్టీపీసీ వెల్లడించింది. దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉన్న ఎన్టీపీసీ ప్రస్తుతం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు పునరుత్పాదక ఇంధన రంగంలోనూ భారీ పెట్టుబడులు పెడుతున్నందున మూలధన అవసరాలకోసం ఈ నిధుల సమీకరణ చేపడుతోంది.

ఈ ఏడాది ప్రారంభంలో, విద్యుత్ గ్రిడ్‌కు మరింత సౌలభ్యం కల్పించేందుకు కేవలం 25 శాతం లోడ్‌తో కూడా పనిచేసే సబ్‌క్రిటికల్ బొగ్గు ఆధారిత విద్యుత్ యూనిట్లను పునరుద్ధరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. జలవిద్యుత్, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీ నిల్వ సామర్థ్యం తగిన స్థాయిలో లేకపోవడంతో గ్రిడ్ సమతుల్యత బాధ్యత ప్రధానంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలపైనే ఉందని కంపెనీ పేర్కొంది. ఎన్టీపీసీకి చెందిన మొత్తం థర్మల్ విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో కూడా కనిష్ఠంగా 55 శాతం లోడ్‌తో పనిచేసే సాంకేతిక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, గత మే నెలలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ.ఐదువేల కోట్ల వరకు ఎన్‌సీడీల ద్వారా నిధులు సమీకరించేందుకు ఆమోదం తెలిపింది.

డేటా సెంటర్లో కలిసి సంయుక్త సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నాలుగో త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 15.5 శాతం తగ్గి రూ.197 కోట్లకు చేరగా, ఆదాయం మాత్రం 46.7 శాతం పెరిగి రూ.912.6 కోట్లకు చేరింది. ఇక నిధుల సమీకరణ ప్రతిపాదన ప్రకటనకు ముందు, ఎన్టీపీసీ షేరు ఎన్ఎస్ఈలో 0.16 శాతం క్షీణించి రూ.341.90 వద్ద ముగిసింది.




# ఫెడరల్ బ్యాంకు లాభాలు రూ.1177 కోట్లు

**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికరలాభాన్ని పెంచుకోవడంతో బ్యాంక్ భవిష్యత్ రుణ వృద్ధి, నికర వడ్డీ మార్జిను, ప్రొవిజనింగ్ ధోరణి, యాజమాన్యం ఇచ్చిన మార్గదర్శకత్వంపై పెట్టుబడిదారులు దృష్టిసారించారు. ఎన్ఎస్ఈలో ఫెడరల్ బ్యాంక్ షేరుధర రూ.326.60 వద్ద గత ముగింపుతో పోలిస్తే దాదాపు 5 శాతం పెరిగి రూ.341.50 వద్ద ట్రేడైంది. జూన్ త్రైమాసికంలో ఫెడరల్ బ్యాంక్ రూ.1,177 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.862 కోట్లతో పోలిస్తే ఇది 36.6 శాతం వృద్ధి. ఎన్ఐఐ అంచనాలను మించిబ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 26.1 శాతం పెరిగి 2,946 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 2,337 కోట్లు. మార్కెట్ అంచనా రూ.2,851 కోట్లు కాగా, బ్యాంక్ దానిని అధిగమించింది. ప్రొవిజన్లు తగ్గింపు బ్యాంక్ ప్రొవిజన్లను గత ఏడాది రూ.400 కోట్ల నుంచి రూ.317 కోట్లకు తగ్గించింది. మరోవైపు పన్ను వ్యయం రూ.294.4 కోట్ల నుంచి రూ.402.7 కోట్లకు పెరిగింది. స్థూల ఎన్‌పీఏ నిష్పత్తి 1.62 శాతం నుంచి 1.52 శాతానికి తగ్గింది. నెట్ ఎన్‌పీఏ నిష్పత్తి 0.20 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గింది. ప్రొవిజన్ల తగ్గింపు, ఎన్‌పీఏ నిష్పత్తుల మెరుగుదల బ్యాంక్ రుణ బుక్ నాణ్యత బలపడుతున్నట్లు సూచిస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫెడరల్ బ్యాంక్ షేర్లు గత 12 నెలల్లో 61 శాతానికి పైగా లాభపడ్డాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 28 శాతానికి పైగా పెరిగాయి.

# ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసిక లాభం 26.6 పెరుగుదల




**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికర లాభం 26.6 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ లాభం రూ.200 కోట్లుగా ఉంది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 12 శాతం పెరిగి రూ.1,654 కోట్లకు చేరుకుంది. నిర్వహణలాభాలు 31.3శాతం పెరిగి రూ.923 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.703 కోట్లుగా నమోదైంది. బ్యాంక్ ప్రొవిజన్లు వార్షిక ప్రాతిపదికన రూ.442 కోట్ల నుంచి రూ.599 కోట్లకు పెరిగాయి.

త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే గత త్రైమాసికంలోని రూ.678 కోట్లతో పోలిస్తే తగ్గాయి. ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. గ్రాస్ ఎన్‌పిఎ గత త్రైమాసికంలోని 1.45 శాతం నుంచి 1.30 శాతానికి తగ్గగా, నెట్ ఎన్‌పీఏ 0.39 శాతం నుంచి 0.37 శాతానికి తగ్గింది. బ్యాంక్ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ మాత్రం 4.41 శాతం నుంచి 4.13 శాతానికి తగ్గింది. అంటే 28 బేసిస్ పాయింట్లు క్షీణించింది. బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా రూ.10వేల కోట్ల వరకు నిధులు సమీకరించేందుకు ఆమోదం తెలిపింది. అలాగే మొత్తం రుణ పరిమితిని రూ.40,000 కోట్ల వరకు పెంచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రతినిధులకు బోర్డులో స్థానంఎమిరేట్స్ ఎన్‌బీడీ కొనుగోలు ప్రక్రియ తర్వాత ఎన్బీడీ ప్రతినిధులను బ్యాంక్ బోర్డులో నియమించాలని ప్రతిపాదించింది. ఇందులో సూర్యనారాయణన్ సుబ్రహ్మణియన్‌ను స్వతంత్ర డైరెక్టర్‌గా, షేన్ కీత్ నెల్సన్, పాట్రిక్ జాన్ సుల్లివన్‌లను నాన్‌ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా నియమించనున్నట్లు వెల్లడించింది.

# పూనావాలా ఫిన్‌కార్ప్ నికరలాభం రూ.308 కోట్లు




**ముంబై, జులై 17:** పూనావాలా ఫిన్‌కార్ప్ తొలి త్రైమాసికం ఆదాయంలో బలమైన వృద్ధి, మార్జిన్ల మెరుగుదల, ఆస్తుల నాణ్యత స్థిరంగా కొనసాగడం వల్ల కంపెనీ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు పెరిగింది. రూ.308 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.62.6కోట్లు మాత్రమే. వరుస త్రైమాసిక ప్రాతిపదికన కూడా మార్చి త్రైమాసికంలోని రూ.255 కోట్ల నుంచి లాభం పెరిగింది. కంపెనీ మొత్తం ఆదాయం సంవత్సర ప్రాతిపదికన 77.8శాతం పెరిగి 2,337 కోట్లకు చేరుకుంది. గతఏడాది ఇదే కాలంలో ఇది 1,314 కోట్లు. 2026 జూన్ 30నాటికి కంపెనీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ 67,054 కోట్లుగా నమోదైంది. నెట్ ఇంటరెస్ట్ ఇన్‌కమ్ వరుస త్రైమాసికంతో పోలిస్తే 10.9 శాతం పెరిగి రూ.1,415 కోట్లకు చేరుకుంది. నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ కూడా 9.05 శాతం నుంచి 9.10శాతానికి మెరుగుపడింది. ప్రీప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్ 12.9 శాతం పెరిగి రూ.785 కోట్లకు చేరుకుంది. లాభదాయకత సూచికల్లోనూ కంపెనీ పురోగతి సాధించింది. రిటర్న్ ఆన్ అసెట్స్ గత త్రైమాసికంలోని 1.81 శాతం నుంచి 1.98 శాతానికి పెరగగా, గతఏడాది ఇదేకాలంలో ఇది0.68శాతంగాఉంది. ఆస్తుల నాణ్యత కూడా మరింత మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు 1.44శాతం నుంచి 1.37 శాతానికి, నెట్ నిరర్థక ఆస్తులు0.74శాతం నుంచి 0.70శాతానికి తగ్గాయి. కంపెనీ రుణ పుస్తకంలో స్టేజ్1 ఆస్తుల వాటా 97.6 శాతానికి పెరిగింది. కంపెనీ సెక్యూర్డ్ అన్‌సెక్యూర్డ్ రుణాల నిష్పత్తి 53:47గా కొనసాగింది. పూనావాలా ఫిన్‌కార్ప్ మూలధన పరంగా కూడా బలమైన స్థితిలో ఉంది. కంపెనీ క్యాపిటల్ అడిక్వసీ రేషియో 19.46 శాతం, జూన్ 30 నాటికి కంపెనీ వద్ద రూ.4,012 కోట్ల లిక్విడిటీబఫర్ ఉంది. రుణాల సమీకరణ వ్యయం 7.72 శాతానికి చేరుకుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# నీట్ లో తిరుమల హవా.. అత్యుత్తమ ఫలితాలతో సత్తా

**ఆల్ఇండియా 19వ ర్యాంకు, 68 ర్యాంకులతో ఘనత**

**విద్యాసంస్థల ఛైర్మన్ తిరుమలరావు**




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూలై17(ప్రభాతవార్త)** కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ ప్రవేశపరీక్ష నీట్ లో తమ ఐ ఐ టి ఇ మెడికల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ సత్తాను చాటారని రాజమహేంద్రవరం లోని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. వివిధ కేటగిరీల్లో పట్టికొండ ధర్మతేజ ఆలిండియా 19 వ ర్యాంకు, తూర్పాటి సాయి రిషి 68 వ ర్యాంకుతో ఘనత సాధించారన్నారు. పదిలేని ప్రణవ సాయి గణేష్ 142 వ ర్యాంకు, భూపతి ఉమా దుర్గాప్రసాద్ 172 వ ర్యాంకు, మూలపర్తి సంతోష్ 203 వ ర్యాంకు, బోనం దారిక్ పద్మ కార్తికేయ 272 వ ర్యాంకు, నరుకుల సుజిత 276 వ ర్యాంకు, రాయపర్తి కుమార సాయి శ్రీవాత్స 337 వ ర్యాంకు, తూరోతు యశ్వంత రెడ్డి 344, కురిమెళ్ల వర్ణ మిహిర్ 501 వ ర్యాంకు, బూరుగుపల్లి శ్రీ సాయి భవ్య 571 వ ర్యాంకు సాధించారు. కారంపూడి రోహిత్ 644, రామేశ్వరం రోహిత్ రామ సాయిమహేష్ 764 వ ర్యాంకు, వంగి ఆనందకుమార్ 896 వ ర్యాంకు,శ్యామల రుయ వృష్ణాలి 942 వ ర్యాంకు పొందారు. రొమ్మిశెట్టి చందన లహరి 945 వ ర్యాంకు, వంగపండు ఉదయ రిషిత 981వ ర్యాంకు సాధించారని తెలిపారు. అలాగే 215 మంది పైన విద్యార్థులు ఎం బి బి ఎస్ సీట్లు సాధించినట్లు ఆయన తెలిపారు. 1000 లోపు 17 మంది, 5000 లోపు 54 మంది, 10000లోపు 96 మంది, 20000 లోపు 165 మంది ర్యాంకులు కైవసం చేసుకున్నారని తిరుమలరావు తెలిపారు. ర్యాంకులతో ఘనతను సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి లతో కలిసి తిరుమలరావు అభినందించారు.




తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

రాజమహేంద్రవరం | శనివారం 18 జులై 2026 | I


# శివారు భూములకు సైతం సాగు నీరందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

- **వైసీపీ హయాంలో నీటిపారుదల వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది....**
- **ఎల్ నినో ప్రభావంతో తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం....మంత్రులు నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురం, జూలై 17,(ప్రభాత వార్త)** రైతులు శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం ముందుందని కాలువ చివరి భూముల వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం సెంట్రల్ డెల్టా వాటర్ మేనేజ్మెంట్ పర్యవేక్షణలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు బొబ్బర్లంక నుంచి లొల్ల లాకుల వరకు ఎమ్మెల్యే బండారుతో కలిసి మోటార్ సైకిల్ పై పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. లొల్ల లాకుల వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, గుబ్బల శ్రీనివాసరావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గోదావరి డెల్టా అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని వ్యాఖ్యానించారు. అటువంటి గోదావరి డెల్టా రైతులు సైతం నేడు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవడానికి రెండు కారణాలున్నాయని ఒకటి సూపర్ ఎల్ నినో అయితే రెండవది వైసిపి ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థలో జరిగిన విధ్వంసం అన్నారు. 70 ఏళ్ల చరిత్రలో 15 వేల క్యూసెక్కుల నీరు గోదావరిలోకి జూలై నెలలో రావడం ఇదే ప్రథమమని నీటిపారుదల శాఖ అధికారులు తెలుపు తున్నారన్నారు.ఎప్పుడైనా గోదావరిలో నీటి ఇబ్బందులు ఎదురైతే సీలేరు నుంచి మార్చి,ఏప్రిల్ నెలలో నీటిని తీసుకుంటామని, అయితే ఇప్పుడు సూపర్ ఎల్నినో కారణంగా జూలై నెలలోనే 5000 క్యూసెక్కుల నీరుని సీలేరు నుంచి తీసుకుని గోదావరి డెల్టాకు పంపిస్తున్నామన్నారు. గోదావరిలో నీటిమట్టాలు ఏ మాదిరిగా అడుగంటాయో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నేడు ధవలేశ్వరం హెడ్ స్లూయిస్ దగ్గర నుంచి లొల్లలాకులు మొదలుకుని అమలాపురం,పి గన్నవరం, ముమ్మిడివరం శివారు ప్రాంతాల వరకు లాకులను, నీటిపారుదలను పరిశీలిస్తూ అధికారులకు అందరికీ సూచనలు చేస్తూ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.





కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో నీటిపారుదల శాఖ అంటే సెంటు పర్సెంటా, అరపర్సెంటా అని చెప్పేవాళ్ళు ఒకరు మంత్రిగా ఉంటే, నేను రోజుకు ప్రత్యర్థులను ఇన్ని బూతులు తిట్టాను అని జగన్ కు చూపించే వ్యక్తి మరొకసారి మంత్రిగా ఉన్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో నీటిపారుదల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు.రైతులు పదివేళ్ళు మట్టిలో పెడితేనే ప్రజల ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్తాయనే ఉద్దేశంతో రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నిమ్మల రామానాయుడు రాష్ట్రమంతా పర్యటిస్తూ రైతుల కోసం ఎంతగానో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను విశ్రాంతి తీసుకోరని మంత్రులను, ఎమ్మెల్యేలను ఎవ్వరిని విశ్రాంతి తీసుకోనివ్వకుండా ప్రజల కోసం పనిచేయిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, నిమ్మల రామానాయుడు నిత్యం శ్రామికుల్లా రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంటే ఏదో ఆరోపణలు చేయాలి, వివాదాలు సృష్టించాలి అనే ఉద్దేశంతో వైసిపి నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వైసీపీ పాలనలో ఇరిగేషన్ మంత్రులుగా పనిచేసిన ఇద్దరు కూడా ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు గారితో చర్చకు వస్తే మరలా ఎన్నడూ వారు మీడియాకు ముఖం చూపించారన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఒక రైతు బిడ్డ జల వనరుల శాఖామంత్రి అయితే ఆ శాఖ పనితీరు ఎంత అద్భుతంగా ఉంటుందో నిమ్మల రామానాయుడు చేసి చూపిస్తున్నారన్నారు. ధవలేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులు చేపట్టడం, లొల్లలాకుల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించడం వంటి చర్యలతో రాష్ట్రంలోనే జలకళ సంతరించుకునేలా కృషి చేస్తున్నారన్నారు. గోదావరి డెల్టా రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై స్వయంగా ఆయనే వచ్చి మోటార్ సైకిల్ పై పర్యటించి, పరిశీలన చేసి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను కళ్ళారా చూసి దానికి తగిన పరిష్కారాలు అన్వేషించడం ఆయన యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు. లొల్ల, మెర్లపాలెం రైతులకు ముంపు సమస్య ఉండగా, పంపింగ్ స్కీముల సమస్యలను సైతం పరిశీలించారన్నారు. బొబ్బర్లంక నుంచి మురమళ్ళ వరకు మోటారు సైకిల్ మీద ప్రయాణం చేసి రైతుల సమస్యలను మంత్రి తెలుసుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. నీటి ఎద్దడి ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ పంటల సాగుపై సైతం రైతులు దృష్టి పెట్టాలన్నారు .కుటమి నాయకులు ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్ కుమార్, జుజ్జువరపు హరిబాబు, తోట రజిని, తోటకూర సత్యనారాయణ రాజు, సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ, తోటకూర సుబ్బరాజు, కుటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి లో అరాచక పాలన: మాజీ మంత్రి వేణు గోపాల కృష్ణ

**అనపర్తి జూలై 17 (ప్రభాతవార్త)** అనపర్తి లో అరాచకపాలన జరుగుతుందని జిల్లా పార్టీ అధ్యక్షులు వేణుగోపాలకృష్ణ , మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి ధ్వజమెత్తారు అనపర్తిలో కూటమి ప్రభుత్వం వచ్చాక అరాచక పాలన నడుస్తోందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిపై రౌడీషీట్ తెరవాలని డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక అనపర్తిలో శాంతిభద్రతలు కరువైపోయాయనివేణుగోపాలకృష్ణ చెప్పారు. బి రామవరంలో వైసిపి శ్రేణులు, విలేకరిపై దాడి ఖండిస్తూ దాడులు, బెదిరింపులకు భయపడేది లేదు: సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలపై ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అనుచరులు జరిపిన దాడి పైన దాడిని నిరసిస్తూ అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాడిలో గాయపడిన బాధితులను వైయస్ఆర్‌సిపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ . అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అనపర్తి నియోజకవర్గంలో ప్రజలు శాంతి కరువై, భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో అధికారం అనేది ప్రజలకు రక్షణ, భరోసా కల్పించడానికి ఉండాలి తప్ప, బలప్రదర్శనతో భయపెట్టడానికి కాదని హితవు పలికారు. గత ప్రభుత్వంలో సౌమ్యుడిగా, వివాదరహితుడిగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఈ నియోజకవర్గాన్ని ప్రశాంతంగా పరిపాలిస్తే, ప్రస్తుత ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వర్గాల కక్షసాధింపు రాజకీయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. తమ పార్టీ నాయకుల ఇళ్లపై అక్రమంగా దాడులు చేసి ఆస్తులు ధ్వంసం చేయడం అత్యంత దారుణం అని పేర్కొన్నారు. ఈ దాడులను చిత్రీకరిస్తున్న నొక్కు శ్రీను అనే విలేకరిపై కూడా దాడి చేసి కంటి భాగం దెబ్బతినేలా చేశారని, అలాగే కోటిరెడ్డి, దళిత సామాజిక వర్గానికి చెందిన నరసింహ సత్యనారాయణ వంటి వారిని తీవ్రంగా గాయపరిచారని ఆరోపించారు. పోలీస్ శాఖ అధికార పార్టీకి పావుగా మారి ముందస్తుగా దాడులను నివారించలేకపోతోందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమించి ఈ అంశాన్ని అసెంబ్లీ, పార్లమెంట్ లో సైతం చర్చిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందో లేదో సమాధానం చెప్పాలని, బీజేపీ తరపున గెలిచిన ఎమ్మెల్యే ఇలాంటి అరాచకాలకు పాల్పడటం ఆ పార్టీకే సిగ్గుచేటని వేణుగోపాలకృష్ణ విమర్శించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు



తమ అనుచరులతో కలిసి నియోజకవర్గంలో రౌడీయిజం, గుండాయిజం సాగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. దాడి జరిగిన తర్వాతి రోజు తాము బాధితులను పరామర్శించడానికి వస్తున్నామని తెలిసి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కూడా అదే సమయానికి వస్తానని చెప్పడం వెనుక కుతంత్రం దాగి ఉందని, వైసిపి శ్రేణులపై బురద చల్లడానికే మారణాయుధాలతో గుండాలను సిద్ధం చేశారని ఆరోపించారు. [illegible] పట్టించుకోకుండా, దాడికి కారణమైన రౌడీలను కాపాడటానికి పోలీసులపై ఒత్తిడి తెచ్చి వైసిపి కార్యకర్తలపైనే కేసులు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న మట్టి, గ్రావెల్ దోపిడీలను ప్రశ్నిస్తున్నందుకే ఈ దాడులకు తెగబడుతున్నారని, అసలు మొదటి ముద్దాయి అయిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పైనే రౌడీషీట్ తెరవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బెదిరింపులకు, రౌడీయిజానికి వైయస్ఆర్‌సిపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడే ప్రసక్తే లేదని, రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలే ఈ అరాచక పాలనకు తగిన బుద్ధి చెబుతారని సూర్యనారాయణ రెడ్డి గారు స్పష్టం చేశారు.

# ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల సమగ్ర అభివృద్ధికి భవిత కేంద్రాలు పునాది : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం సిటీ, జూలై 17 (ప్రభాతవార్త)** ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల సమగ్ర అభివృద్ధికి భవిత ఉప కేంద్రాలు సమర్థవంతముగా పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ లోని భవిత ఉపకేంద్రాన్ని శుక్రవారం సందర్శించి విద్యార్థులతో మమేకమై వారి అభ్యాస పురోగతి ప్రత్యేక ప్రతిభ నైపుణ్యం పరిశీలించారు. విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను స్వయంగా ప్రదర్శించేందుకు చూపిన ఉత్సాహం కొత్త విషయాలు నేర్చుకోవాలని ఆసక్తి కలెక్టర్ ఆకట్టుకున్నాయి. ఒక విద్యార్థితో మాట్లాడి అభిరుచులు సామర్థ్యం గురించి తెలుసుకుంటూ వారిని ప్రోత్సహించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి శిక్షణ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన



తల్లిదండ్రులు తమ అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ కేంద్రంలో చేరిన పిల్లల్లో గణనీయమైన సానుకూల మార్పులు కనిపిస్తున్నాయని ఇంటి వద్ద నియంత్రణలో ఉండని పిల్లలు ఇప్పుడు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ కేంద్రంలో నేర్చుకున్న విషయాలను ఇంట్లోనూ ఆచరిస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. కేంద్రంలో అందిస్తున్న శిక్షణ విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు సిబ్బంది చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. విద్యార్థిని సత్య భవాని పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ వెంట ఎస్ ఎస్ ఏ పి డి ఎస్ సుభాషిని భవిత కేంద్రం సమన్వయకర్త ఎన్ కనక బాబు ఉపాధ్యాయులు మేరీ రాణి దారా చిట్టి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి జ్ఞానేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిజిపి సునీల్ కుమార్

**తుని, జూలై 17,( ప్రభాతవార్త )** తుని మండలం దొండవాక పంచాయతీ పరిధిలోని సిహెచ్ అగ్రహారంలో ఇటీవల కనిపించకుండా పోయిన చిన్నారి జ్ఞానేశ్వరి కుటుంబాన్ని రాష్ట్ర మాజీ డిజిపి పి. వి సునీల్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. జ్ఞానేశ్వరి కనిపించకుండా పోయిన తీరును, పోలీసులు స్పందించిన తీరును కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారి జ్ఞానేశ్వరి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చిన్నారి ఆచూకీ లభించకుండా గాలింపు చర్యలను నిలిపివేయడం సరైన పద్ధతి కాదన్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించి చిన్నారిని కనిపెట్టే విధంగా పోలీసులు, ప్రభుత్వం చర్యలు చేపడితే పాప ఆచూకీపై ఆధారా లభించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ డిజిపి సునీల్ కుమార్ తో పాటు ఎయిమ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం పనులను అడ్డుకున్న నేలకోట గిరిజనులు

**దేవీపట్నంజూలై 17 ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పూడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నేలకోట గిరిజన గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం గతంలో తమ అవసరాల కోసం కేటాయించిన 80 ఎకరాల భూమిలో ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు ప్రోక్లైన్, జేసీబీ యంత్రాల పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా పీసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు చెదల నాగిరెడ్డి మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు కారణంగా తమ భూములు, జీవనాధారాలు కోల్పోయామని, ఇప్పటికీ నష్టపరిహారం, 18 ఏళ్ల ప్యాకేజీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు కేటాయించిన 80 ఎకరాల భూమిని కూడా ప్రాజెక్టు కోసం తీసుకుంటే, భూమికి భూమి లేదా తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు నిర్మాణ పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ తుమ్మిడి పోతిరెడ్డి, సభ్యుడు చెదల రామిరెడ్డి తదితర గిరిజనులు పాల్గొన్నారు.





## గిరిజన ఉత్పత్తులకు దేశీయ మార్కెటింగ్‌కు

# బాటలు వేస్తున్న చింతూరు ఐటీడిఏ

**ఐటీడిఏ కేంద్రంగా గిరిజన మేళ విజయ వంతం.**

**నాణ్యమైన ఉత్పత్తులకు ముగ్ధులైన ట్రైఫెడ్ ప్రతినిధులు .**

**చింతూరు జూలై 18 ప్రభాతవార్త.** ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులతో పాటు రసాయన రహిత పంటలను జాతీయస్థాయిలో మార్కెట్ సౌకర్యం కల్పించడం కోసం చింతూరు ఐటీడీఏ బాటలు వేస్తుంది.అందులో భాగంగా శుక్రవారం పోలవరం జిల్లా చింతూరు ఐటీడీఏలో గిరిజన మేళకు ఐటీడీఏ శ్రీకారం చుట్టింది.చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ ఈ మేళాను విజయవంతం చేసి ఏజెన్సీలో లభించే తేనె, వివిధ రకాల అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి తద్వారా గిరిసులకు ఆర్థికంగా లాభం చేకూర్చటానికి వ్యూహరచన చేసి ట్రై ఫాడ్ అధికారులతో కలిసి మేళా కార్యక్రమం నిర్వహించారు. మండల మహిళా సమాఖ్యలు వాటి బలోపేతం కోసం తయారు చేస్తున్న ఉత్పత్తులు, గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులైన తేనె, చీపుర్లు,చింతపండు వెదురు అల్లికలు, చింతూరు ఐ. టీ. డి. ఏ,ఏపీ ప్రభుత్వ సహకారంతో కూనవరం మండలం పైడిగూడెంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తస్సార్ సిల్క్ ఉత్పత్తులు,కాటన్ ఉత్పత్తులు, దేశీయంగా మహిళా సంఘాలు తయారు చేసిన నెయ్యి, విప్ప పూలు, విప్ప పప్పు, విప్పనూనె,విప్పపూలతో తయారు చేసిన లడ్డు, వివిధ రకాలైన తేనె మేళా లో ప్రదర్శన చేశారు. ఇన్ని రకాల ఉత్పత్తులను మారు మూల గ్రామాల్లో ఉత్పత్తి చేస్తున్న వాటిని మార్కెట్ చేయడం అనేది పేద గిరిజనులకు భారంగా మారింది. దాంతో ఐటీడీఏ సహకారంతో ట్రైఫాడ్ వారి ఆధ్వర్యంలో వాటిని దేశీయ మార్కెట్లో ప్రవేశపెట్టడానికి ఈ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేళా కార్యక్రమానికి వచ్చిన ట్రైఫేడ్ ప్రతినిధుల బృందం గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులతో పాటు మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను చూసి మంత్రముగ్ధులయ్యారు. ఆ ఉత్పత్తులను మార్కెట్ చేయడం కోసం వాటిని శాంపిలను సేకరించడంతోపాటు వారికి గిట్టుబాటు ధర కల్పించడానికి కావలసిన ఏర్పాట్లు సైతం ట్రైఫాడ్ చేపట్టింది. వివిధ సంఘాలతో ఏంఓయూ లను కుదిరించుకొని, దేశవ్యాప్తంగా ట్రైఫేడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 120 గిరిజన ఉత్పత్తుల ఔట్లెట్స్ లో వీటిని మార్కెట్ చేయనున్నారు. మన్యం గ్రామాల నుంచి సేకరించిన ఉత్పత్తులకు బ్రాండింగ్ చేసి మార్కెట్ చేసి గిరిజన మహిళలకు ఆర్థికంగా బలాన్ని చేకూర్చటానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారిందని చెప్పాలి.ఈ ఉత్పత్తులను భద్రాచలం ఐ టీ డి ఏ నిర్వహిస్తున్న భద్రాద్రి ట్రైబల్ మార్కెట్ కోసం కొనుగోలు చేస్తామని తెలంగాణ నుంచి వచ్చిన అధికారులు ప్రకటించారు. గిరిజనులు అడవుల నుండి సేకరించిన ఉత్పత్తులు సేకరించటం కోసం ట్రైబల్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనేది భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న జాతీయ స్థాయి సంస్థ. దీని ముఖ్య ఉద్దేశ్యం గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులు మరియు వారి హస్తకళలకు మంచి ధరను కల్పించి, వారి ఆర్థిక, సామాజికాభివృద్ధికి తోడ్పడటం దాని లక్ష్యం. ఆ లక్ష్యం దిశగా చింతూరు ఐ టీ డి ఏ చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎస్. జి చల్వాడి డిప్యూటీ మేనేజర్ ట్రీఫెడ్,డేవిడ్ రాజు ఏ పి ఓ ఐ టీ డి ఏ భద్రాచలం,డాక్టర్ రత్నాకర్ పిడి డి ఆర్ డి ఏ పోలవరం రామతులసి ఏపీ ఓ చింతూరు,నాలుగు మండలాల వెలుగు ఏ పి యం లు, మహిళా సంఘాలు పాల్గొన్నాయి.






**మాకు గుర్తింపు వస్తుంది**

**.ఇరప స్వాతి కె ఎన్. పూరం ఏటపాక మండలం ..**


ఐ టీ డి ఏ సహకారంతో మార్కెట్లో మాకు గిట్టుబాటు ధరలు లభించటం కోసం కృషి చేస్తున్న చింతూరు ఐ టీ డి ఏ పి ఓ కు కృతజ్ఞతలు. ట్రైఫెడ్ వారు మా ఉత్పత్తులు కొనుగోలు చేసి దేశవ్యాప్తంగా వారి స్టోర్స్ లో అమ్మితే మాకు లాభం, గుర్తింపు వస్తుంది.



**మా తేనె మార్కెట్‌లో అమ్ముకునే అవకాశం కల్పించారు.**

**పల్లాల రాణి.**

ఐ టీ డి ఏ సహకారంతో మా తేనె మార్కెట్ లో అమ్ముకునే అవకాశం కల్పించారు.



**అధికారులకు కృతజ్ఞతలు**

**.రాములమ్మ కనుసులూరు.**

తేనె అమ్మకంతో డబ్బులు వస్తున్నాయి. ఐ. టీ. డి. ఏ పి ఓ చింతూరు వారికి కృతజ్ఞతలు.



# సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

**సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఉన్నతాధికారులు**

**రంపచోడవరం, జూలై 17 ప్రభాతవార్త.** ఈ నెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి రంపచోడవరం పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. పర్యటన విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్దేశిత గడువులోపు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పోలవరం జిల్లా ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారిగా జిల్లాను సందర్శిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. పర్యటనలో భాగంగా రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ రంజిత్ భాష, సమగ్ర శిక్ష అభియాన్ డైరెక్టర్ బి. శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ దివాన్ రెడ్డి తదితరులు సభా ప్రాంగణం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తరగతి గదులను సందర్శించిన ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ విద్యార్థులతో మాట్లాడి బోధనా విధానంపై ఆరా తీశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన బోధనా-అభ్యాస సామగ్రిని పరిశీలించి వారిని అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన అధికారులు విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ, నిర్వహణపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత, డిజిటల్ తరగతి గదులు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు వేదిక నిర్మాణం, వీఐపీ ప్రవేశ మార్గాలు, ప్రజల రాకపోకలు, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అప్పగించిన పనులను గడువులోగా పూర్తి చేయాలని ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు ఆధ్వర్యంలో

# ప్రజా దర్బార్ కు విశేష స్పందన

**కాకినాడ రూరల్, జూలై17 (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతుల ఆధ్వర్యంలో వాకలపూడి గ్రామంలో తమ నివాసం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. రూరల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు, తల్లికి వందనం,రెవెన్యూ, పెన్షన్లు, గృహాలు, ఇతర ప్రజా సమస్యలకు సంబంధించిన వినతులను అందజేశారు. ప్రతి వినతిని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి స్వయంగా స్వీకరించి, సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# మంత్రి నిమ్మలకి దస్తావేజు లేఖర్ల వినతి.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూలై 17,ప్రభాతవార్త**

రాష్ట్రంలో స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేటీకరించే చర్యలను నిలిపివేయాలని, జి.ఓ. నెం.396ను రద్దు చేయాలని, దస్తావేజు లేఖర్లకు ఉపాధి భరోసా కల్పించాలని కోరుతూ దస్తావేజు లేఖర్లు, సహాయకులు, టైపిస్టులు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తరించేందు కు తీసుకుంటున్న నిర్ణయాలు వేలాది మంది దస్తావేజు లేఖర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని లేఖర్లు ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తూ వస్తున్న దస్తావేజు లేఖర్ల వృత్తి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులుఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో అమలాపురం దస్తావేజు లేఖర్ల సంఘ అధ్యక్షులు జున్నూరి సురేష్, గౌరవ అధ్యక్షులు గుంటు ఫణిప్రసాద్, గనిశెట్టి బోగిరాజు, పెద్దిరెడ్డి దుర్గేష్, అడపా భూషణం మట్టపర్తి రాము, సుబ్బు, కడలి సత్య నారాయణ, గోపాలం,సిరిపల్లి మూర్తి,పృథ్వి శ్రీను, నరేష్, శివ,బుజ్జి, భూషణం, గుప్పి, రాజబాబు,నాగరాజు సహాయకులు,టైపిస్ట్లుతదితర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# వాడపల్లి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు..

**డిప్యూటీ కమిషనర్,ఈఓ, నల్లం సూర్య చక్రధర్రావు.**






**ఆత్రేయపురం, జూలై 17,(ప్రభాత వార్త).** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఈఓ నల్లం సూర్య చక్రధర్రావు తెలిపారు. ప్రతి శనివారం లక్షకు పైగా భక్తులు వస్తున్న నేపథ్యంలో వారికి సుఖవంతమైన దర్శనం అయ్యేలా ప్రత్యేక క్యూ లైన్ లు, అలాగే గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు, చంటిపిల్లల తల్లులకు, దివ్యాంగులకు ఉచిత దర్శనాలు ప్రత్యేక స్లాటు ఏర్పాటు చేయడంతో పాటు వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదం, త్రాగునీరు,అన్నప్రసాదం ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఆయన ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే భక్తులు సౌకర్యార్థం వకుళ మాత అన్నదాన భవనం త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు.



# పట్టణాభివృద్ధికి మరో రూ.14.14 కోట్లు

**రామచంద్రపురం,జూలై 17 (ప్రభాతవార్త):** పట్టణంలో రూ.14.14 కోట్లతో చేపట్టనున్న ఆరు అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అమృత్--2.0 పథకం కింద రూ.13.40 కోట్లతో 2.50 లక్షల లీటర్ల సామర్థ్యంతో తాగునీటి నిల్వ కేంద్రం నిర్మాణాన్ని ప్రారంభించారు.అలాగే సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్, పార్కులో చిన్నారుల ఆట పరికరాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత రెండేళ్లలో రామచంద్రపురంలో రూ.50 కోట్లతో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.అమృత్--2.0 ప్రాజెక్టు పూర్తయితే పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు.మరిన్ని నిధులు తీసుకొచ్చి రామచంద్రపురాన్ని ఆదర్శ పట్టణంగా అభివృద్ధి చేస్తామని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.



## డిప్యూటీ సీఎం త్వరగా కోలుకోవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఏలేశ్వరం, జులై 17, (ప్రభాతవార్త) డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని ప్రజాసేవను మరింత సమర్థవంతంగా కొన సాగించాలని ఆకాంక్షిస్తూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ పూజారి శివ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి, పవన్ కళ్యాణ్ కి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు సాగి వెంకటరమణ, కింగ్ సాల వీరబాబు, మదిని వీరబాబు, పెట్రోం శివతో పాటు మహిళా కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రకృతి వ్యవసాయం, నానో ఎరువులపై శిక్షణ...



ఆత్రేయపురం, జూలై 17,(ప్రభాత వార్త) ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అనుసరించడం వల్ల నేల సారవంతత పెరగడంతో పాటు పంటల నాణ్యత మెరుగుపడుతుందని మండల వ్యవసాయ అధికారి జె.వి. పట్టాభి రామయ్య అన్నారు.వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతలను రైతులకు చేరవేసి, అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలో అంకంపాలెం గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం, నానో ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జె.వి. పట్టాభి రామయ్య మాట్లాడుతూ,సమగ్ర ఎరువుల యాజమాన్యం, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, నానో ఎరువులు, జీవన ఎరువుల వాడకం, వాటి ప్రయోజనాలు, పంటల దిగుబడుల పెంపులో వాటి పాత్ర గురించి వివరించారు. రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు మేలైన, నూతన వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని అధిక ఆదాయం పొందవచ్చున్నారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి మనోహర్ కృష్ణ రైతులకు నారుమడిలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై సమగ్రంగా అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి నానో, జీవన ఎరువులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా పంటల ఉత్పాదకత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ కుడప కృష్ణమూర్తి, ఆత్మ ఏటీఎం నాగేశ్వరరావు, వీఏఏ గోవిందు, వీహెచ్ఏ దుర్గాభవాని, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సుధీర్ స్మారక రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్



కడియం, జూలై 17 (ప్రభాతవార్త) చిన్న వయసులో గుండెపోటుతో మృతిచెందిన కడియం మండలం , జేగురుపాడు గ్రామానికి చెందిన కేశనపల్లి సుధీర్ స్మారకార్థం ఆయన స్నేహితులు, గ్రామ యువత ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. జేగురుపాడులో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు రాష్ట్రం నుంచి కూడా వాలీబాల్ జట్లు పాల్గొని ఉత్కంఠభరితంగా తలపడ్డాయి. ఈ సందర్భంగా సుధీర్ స్నేహితులు మాట్లాడుతూ పోటీలు రాత్రంతా కొనసాగి తెల్లవారుజామున వరకు ప్రేక్షకులను అలరించినట్లు వారు తెలిపారు..ఈ టోర్నమెంట్‌లో విశాఖపట్నం జట్టు విజేతగా నిలిచి ట్రోఫీతో పాటు రూ.33 వేల నగదు బహుమతిని సొంతం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈస్ట్ గోదావరి జట్టు రన్నరప్‌గా నిలిచి ట్రోఫీతో పాటు రూ.23 వేల నగదు బహుమతిని అందుకున్నారన్నారు . విజేతలకు తమ గ్రామ మాజీ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ బహుమతులు అందజేసినట్లు వారు తెలిపారు. జేగురుపాడు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ విజయవంతం కావడంపై స్టాలిన్ మరియు గ్రామస్తులు, క్రీడాభిమానులు నిర్వాహకులను అభినందించారు. కేశనపల్లి సుధీర్ జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించాలని పలువురు ఆకాంక్షించారు.

## విద్యార్థి దశ నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.



తాళ్లరేవు, జూలై 17( ప్రభాతవార్త): విద్యార్థి దశ నుంచి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఉంగరాల కే. రవీంద్ర అన్నారు. పర్యావరణానికి ప్లాస్టిక్ చేసే అనర్థాన్ని తెలియజేస్తూ మండలంలోని పి. మల్లవరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ లను గురువారం రవీంద్ర పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రవీంద్ర బ్యాంక్ మేనేజర్ గా పదవీ విరమణ చేసి గ్రామం పై ఉన్న మమకారంతో విద్యార్థులకు ఇలాంటి వితరణ చేయడం అభినందనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు తెలిపారు. విద్యార్థులు ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని సూచించారు. భోజనం చేసే సందర్భంలో స్టీలు కంచం, గ్లాసు వాడాలని అన్నారు. తల్లిదండ్రులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ నేతల నాగార్జున, ధూళిపూడి వెంకటరమణ, రిటైర్డ్ డీజీఎం నాగేశ్వరరావు, ధూళిపూడి సుభ, రాయుడు సింహచలం, పాఠశాల హెచ్ఎం వి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్‌గా మనోజ్ రెడ్డి



పెదపూడి. జూలై 17 ప్రభాతవార్త : అనపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు నల్లమిల్లి మనోజ్‌కుమార్ రెడ్డి ని నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తన పై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము కాకుండా కార్యకర్తలు అందరిని కలుపుకుని ముందుకు వెళ్తానని మనోజ్ రెడ్డి తెలిపారు.

మనోజ్ నియామకం పట్ల ఆళ్ళ గోవిందు, వెలుగు బంటి సత్తిబాబు, పల్లి శ్రీనివాసరెడ్డి, కరకుదురు దత్తుడు, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి,తమలంపూడి సుధాకర్ రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను ), వైజాగ్ శ్రీను,మల్లిడి ఆదినారాయణ రెడ్డి, గొలుగూరి భాస్కర్ రెడ్డి (బాసి ), మేడపాటి అన్నవరం, హర్షం వ్యక్తం చేశారు.

# నిరాశ్రయులు ,యాచకులను ప్రత్యేక శిబిరాలకు తరలించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా




రాజమహేంద్రవరం సిటీ ,జూలై 17( ప్రభాతవార్త) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మైల్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని నిరాశ్రయులు, యాచకులను గుర్తించి వారందరినీ ప్రత్యేక శిబిరాలకు తరలించాలని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో స్మైల్ కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం ఇతరత్రా కారణాలతో నగరానికి ఉపాధి కోసం వచ్చి రోడ్ల పక్కన రైల్వే బస్ స్టేషన్ లోనూ రాత్రుల్లో ఆవాసం ఏర్పరచుకునే వారందరినీ వీలైనంత త్వరగా గుర్తించాలని సూచించారు. మహిళలు పురుషులు చిన్నపిల్లలు ఎంతమంది ఉన్నారో విడివిడిగా గుర్తించాలని వారి వయస్సు లింగం ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పూర్తి వివరాలు సేకరించాలని వారందరికీ సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని అందించడం వీధి బాలలకు ప్రాథమిక విద్యను పెద్దలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేలా శిక్షణ ఇవ్వడం స్మైల్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. దివ్యాంగులు వృద్ధులు వైద్య సాయం అవసరం ఉన్నవారికి వైద్య సదుపాయంతో పాటు మానసిక పరిస్థితి సరిగా లేని వ్యక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆధార్ కార్డు లేని వారి పేర్లు చిరునామా ఇతర వివరాలను నమోదు చేసుకోవాలని స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో వారిని గుర్తించి శిబిరాల నిర్వహణను సులభతరం అవుతుందని అన్నారు. వారం రోజుల్లోగా షెల్టర్ హోమ్లను గుర్తించాలని ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి శిబిరంలోను వీలైనంత ఎక్కువ మంది ఉండేలా త్రాగునీరు టాయిలెట్లు ఫ్యాన్లు బెడ్లు వంటి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, 3 టౌన్ ఎస్ఐ సురేష్, ఈ ఈ మదర్స అలీ, సీఎం రామలక్ష్మి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా సాగునీటి పరిస్థితులపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్: దాట్ల



ముమ్మిడివరం జులై 17 (ప్రభాత వార్త ) శుక్రవారం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సాగునీటి సమీక్ష సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ , జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులతో కలిసి ప్రభుత్వ విప్ , ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ జిల్లాలోని ప్రతి ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి సమస్యలను ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా కాలువల నిర్వహణ, నీటి పంపిణీ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించి, తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై మంత్రి స్పందించి ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వాడపల్లిని టెంపుల్ టౌన్‌గా అభివృద్ధి చేయాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరిన ఎమ్మెల్యే బండారు




కొత్తపేట, జూలై 17,(ప్రభాతవార్త) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు కొత్తపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనతో మాట్లాడారు ముఖ్యంగా కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రాన్ని టెంపుల్ టౌన్ గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం రూపొందించిన సమగ్ర ప్రణాళికను ఆయనకు అందజేశారు అదేవిధంగా కొత్తపేట రెవిన్యూ డివిజనల్ కార్యాలయాలకు స్థలం కేటాయించాల్సిందిగా వాడపల్లి దేవాలయం వద్ద శ్రీనివాసం 2 వసతి గృహం నిర్మాణానికి టీటీడీ నిధులు మంజూరు చేయాలని కోరారు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన కీలక అంశాలను ముఖ్యమంత్రితో చర్చించి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ అభివృద్ధి పనులతో కొత్తపేట నియోజకవర్గంలో ఆధ్యాత్మికంగా పర్యాటకంగా మౌలిక సదుపాయాల పరంగా ముందడుగు పడనుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు

## జగజ్జననిగా వారాహి అమ్మవారు దర్శనం



పెదపూడి. జూలై 17: ప్రభాతవార్త : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ బిక్కవోలు రోడ్ లో అయ్యప్ప మందిరంలో కొలువైన శ్రీ వారాహి అమ్మవారికి గుప్త నవరాత్రులలో మూడవరోజు ఈ జగత్తును రక్షించే తల్లిగా, లలిత అమ్మవారి సర్వ సైన్యాధ్యక్షురాలుగా, త్రిశూలధారణీ గా, శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ కోసం జగజ్జనని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు త్రిపాటి పాండే, పద్మనాభచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి వారాహిమాలదారులకు భక్తులకు విశేషమైన కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. హేమలత మిత్ర బృందం చే మణిద్వీప వర్ణన,లలితా సహస్రనామ పారాయణం, వారాహి అమ్మ మూలమంత్ర పారాయణం ఆద్యంతం భక్తులను విశేషంగా భక్తి తన్మయత్వంలో ముంచెత్తాయి. భక్తులకు అల్పాహారము అన్నప్రసాదాన్ని మల్లిడి శ్రీనివాసరెడ్డి లక్ష్మీకాంతం దంపతులు సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ ద్వారంపూడి యువ రాజారెడ్డి తెలిపారు. కూటమి నాయకులు పడాల వెంకట రామారెడ్డి దంపతులు ప్రముఖులు వారాహి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం వారాహి అమ్మవారికి ప్రీతికరమైన పంచమితిది కావడంతో మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఈ కార్యక్రమంలో స్థానిక తుల్య భాగ నది తీరం నుండి నదీ జలాలను తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి గొల్లల మామిడాడ పరిసర గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆషాడ మాసంలో అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు యువరాజా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క భక్తులు పాల్గొని అమ్మవారి కృపను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సత్తి భగవాన్ రెడ్డి, మండ రాజారెడ్డి, డి ఆర్ కే రెడ్డి, గురుస్వామి కొండారెడ్డి, చిన్న గురువు, మోహన రెడ్డి, రామకృష్ణారెడ్డి, సిద్ధార్థ సత్తిరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిన్నతనం నుంచి కర్తవ్యం పట్ల బాధ్యత ఉండాలి




పెద్దాపురం జూలై 17 (ప్రభాత వార్త ) విద్యార్థులకు చిన్నతనం నుంచి కర్తవ్యం పట్ల బాధ్యత కలిగి ఉండాలని 18 ఆంధ్ర బెటాలియన్, మచిలీపట్నం కమాండింగ్ ఆఫీసర్ కల్నర్ రూపేష్ అవస్తి అన్నారు. పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించు వేడుక (ఇన్వెస్టిచర్ సెర్మనీ) శుక్రవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చోళ, కాకతీయ, మరాఠా, మౌర్య అనే నాలుగు విభాగాలు, పాఠశాల యన్.సి.సి. విద్యార్థులు నిర్వహించిన కవాతును తిలకించి వారికి నాయకత్వ నిర్వాహణ బాధ్యతలను ముఖ్య అతిథి అందజేసారు. ఈ సందర్భంగా రూపేష్ అవస్తి మాట్లాడుతూ విద్యార్థుల కవాతు ప్రదర్శన చాలా బాగుందని, చాలా ప్రొఫెసనల్ గా చేసారని చెబుతూ ఈ రోజు నుంచి వీరందరి బాధ్యత మరింత పెరిగిందని, ఈ బాధ్యతలు నిర్వర్తించడానికి ఎంపికయినవారు తమ తోటి విదార్థులను కూడా బాధ్యతాయుతంగా తీర్చి దిద్దాలని ఈ నాయకత్వ భాద్యాతను ముందు పాఠశాల నుంచి మొదలు పెట్టి తరువాత సమాజం నుంచి, దేశం నుంచి చేయాలని ఆకాంక్షించారు. ఎలాంటి కార్యక్రమం చేయడంలోనైనా, విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి కలుగజేయడంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీ సి. హెచ్. విజయ్ ప్రకాష్ ఎప్పుడూ ముందు వుంటారని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఈ రోజు ఇక్కడ ఎంపిక అయిన విదార్థులు అందరూ మిగతా విద్యార్థుల అందరిలో 'ధైర్యగుణం' 'క్షమాగుణం' ఉండేలా చూడాలని చెబుతూ "ఇప్పటి విద్యార్థులు రేపటి మహనీయులు అవుతారని, ఎందుకంటే ఇప్పటి మహనీయులంతా ఒకప్పటి ద్యార్థులే" అన్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సమీరా, సీనియర్ ప్రిన్సిపాల్ మూర్తి, పాఠశాల అకడమిక్ ఒ మీడియా కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్డియాలాజిస్ట్ కావాలన్నదే నా లక్ష్యం.. నీట్ ర్యాంకర్ లక్ష్మీ చరణ్



మామిడికుదురు.జూలై 17(ప్రభాతవార్త) మొగలికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి నగరం గ్రామానికి చెందిన పెసెంగి లక్ష్మీ చరణ్ రామమూర్తి నీట్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 14,834 ర్యాంకు సాధించాడు. ఓబీసీ కేటగిరిలో ఇతనికి 6,898 ర్యాంకు వచ్చింది.ఈ సందర్భంగా అతడ్ని శుక్రవారం మొగలికుదురులో హెచ్ఎం కెఎం గాంధీ, పాఠశాల ఉపాధ్యాయులు,పీఎంసీ చైర్మన్ వనమయ్య అభినందించి సన్మానించారు.రామమూర్తి ఈఏపిసెట్ బైపీసీ విభాగంలో 160 మార్కులకు గాను 111 మార్కులు సాధించి 457 వ ర్యాంకు సాధించాడని హెచ్ఎం తెలిపారు.ఈ సందర్భంగా రామమూర్తి మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదువుకున్నానని కార్డియాలాజిస్ట్ కావాలన్నదే తన లక్ష్యం అన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా మండలశాఖ అధ్యక్షునిగా పల్లేశ్వరరావు



మామిడికుదురు.జూలై 17(ప్రభాతవార్త) బీజేపీ ఓబీసీ మోర్చా మామిడికుదురు మండలశాఖ అధ్యక్షునిగా మొగలికుదురు గ్రామానికి చెందిన అంకం నాగపల్లేశ్వరరావు నియమితులయ్యారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పసుపులేటి మహాలక్ష్మి రావు ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని పల్లేశ్వరరావు శుక్రవారం తెలిపారు.పార్టీ బలోపేతానికి,ఓబీసీ విభాగం ఎదుగుదలకు శ్రమిస్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.

## పెద్దాపురంలో పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్డీఓ



పెద్దాపురం జూలై 17 (ప్రభాత వార్త ) పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) కృష్ణ మూర్తి పెద్దాపురంలోని లూథరన్ పాఠశాల మరియు మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన ఆర్డీఓ, వారి చదువులు, పాఠ్యాంశాలపై అవగాహన, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి ప్రశ్నించి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు.పాఠశాలల నిర్వహణ, తరగతి గదులు, పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించిన ఆర్డీఓ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.అధ్యాపకులు, సిబ్బందితో మాట్లాడిన ఆర్డీఓ, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని సూచించారు

## పాఠశాలల మౌలిక సదుపాయాలు కల్పనలో నిర్లక్ష్యం వద్దు

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డాక్టర్ కె నాగ మానస



కొత్తపేట, జూలై 17,(ప్రభాతవార్త) పాఠశాలల మౌలిక సదుపాయాలు కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని విద్యార్థుల సంక్షేమమే ప్రధానమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డాక్టర్ కె నాగ మానస తెలిపారు కొత్తపేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఎస్సీ బాలికల బాలుర సంక్షేమ హాస్టల్ లను శ్రీనివాసపేట లోని మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్ అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం తనఖీ ఈ తనిఖీ చేశారు ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టిలను పరిశీలించారు పాఠశాలలకు సక్రమంగా హాజరుకాని విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు ఇటీవల బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మృతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఉన్నత పాఠశాలలలో ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు బాల బాలికలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నేరుగా తనకు తెలియజేయమని కోరారు విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్న రక్త పరీక్షలలో భాగముగా బ్లడ్ గ్రూపును కూడా నిర్ధారించి పాఠశాల యందు రికార్డు నిర్వహించేలా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని కోరారు బాలుర ఉన్నత పాఠశాల యందు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తీసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు బాలికల ఉన్నత పాఠశాల యందు టాయిలెట్ల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తపరిచారు ఉన్నత పాఠశాలల యందు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు అనంతరము ఎస్సీ బాలుర బాలికల సంక్షేమ హాస్టల్ ను సందర్శించారు ఈ తనిఖీయందు సిడిపిఓ ఎ గజలక్ష్మి ఎంఈఓ లు ఎం హరిప్రసాద్ కె లీలావతి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ ఉషారాణి కె సత్యనారాయణ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## 37 ట్రైకార్ యూనిట్లు ఇవ్వడానికి ఏర్పాట్లు.. ఏ. పి. యం. లక్ష్మి



రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 37 మంది లబ్ధిదారులకు ట్రైకార్ యూనిట్లు ఈనెలాఖరు నాటికి ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాజవొమ్మంగి వెలుగు ఏ. పి. యం. మర్రి లక్ష్మి శుక్రవారం అన్నారు. రాజవొమ్మంగి కార్యాలయంలో ప్రభాతవార్తతో ఆమె మాట్లాడుతూ ఒక్కో లబ్ధిదారులు రూ. 10, 320 లు చెల్లించారన్నారు. రూ.50 వేలు సబ్సిటీ పోగా రూ.40 వేలు బ్యాంక్ రుణం ఇచ్చి యూనిట్లు వేగంగా ఇవ్వడానికి పత్రాలను డి. ఆర్. డి. ఏ కు పంపాల్సి ఉందన్నారు. రూ.320లు ఇన్సూరెన్స్ సౌకర్యమన్నారు. ఆటో మొబైల్ షాపు, జిరాక్స్ షాపు, పేపర్ ప్లేట్స్ యూనిట్, వాటర్ ప్లాంట్, మెకానిక్ షాపు, ఎలక్ట్రికల్ షాపు, చికెన్ షాపు, ఫ్లోర్ మిల్, జ్యూస్ షాపు, టిఫిన్ సెంటర్, అగ్రికల్చర్ పార్మర్ షాపు వంటి యూనిట్లకు ట్రైకార్ లో ఇవ్వనున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీసీలు రామకృష్ణ, లింగమ్మ, చిలకమ్మ, సూర్యనారాయణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్ పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో కోవిడ్ కలకలం

### చెన్నైలో చికిత్స పొందుతూ బాలిక మృతి



గొల్లప్రోలు, జూలై 17,(ప్రభాతవార్త) గొల్లప్రోలు కు చెందిన ఒక బాలిక చెన్నైలో చికిత్స పొందుతూ కోవిడ్ లక్షణాలతో మృతి చెందడం స్థానికంగా కలకలం సృష్టించింది. స్థానిక జగనన్న కాలనీకి చెందిన 16 సంవత్సరాల బాలిక దీర్ఘకాలిక అనారోగ్య కారణాలతో గత కొన్ని సంవత్సరాలుగా కాకినాడ, విశాఖ పట్నం ఆసుపత్రులలో చికిత్స పొందింది. మెరుగైన చికిత్స కోసం గత వారం చెన్నైలోని సిఎంసి హాస్పటల్ కు వెళ్ళగా ఆమెకు అనేక పరీక్షలు నిర్వహించగా కోవిడ్ పాజిటివ్ గా నిర్ధారణ అయింది. కాగా రక్తహీనత ఇతర అనారోగ్య లక్షణాలతోనే బాలిక మృతి చెందిందని కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే విషయాన్ని సిఎంసి వైద్య నిపుణులు నిర్ధారించారని వెల్లడించారు. జిల్లాలో ఎటువంటి కోవిడ్ కేసులు లేవని ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు వైద్యాధికారిణి డాక్టర్ భార్గవి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా శాంపిల్స్ ను వైద్యాధికారులు ల్యాబ్ కు పంపించారు. కోవిడ్ లక్షణాలతో బాలిక మృతి చెందిన విషయం ప్రచారం కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన జ్యోతిక



ముమ్మిడివరం జూలై 17 (ప్రభాత వార్త ) షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన ముమ్మిడివరం లో గల శ్రీ కృష్ణ దేవరాయ మహిళా కళాశాల విద్యార్థిని. ఇంటర్ మీడియట్ 25-26 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ముప్పై మంది విద్యార్థులు ఏంపిక అవ్వగా అందులో శ్రీకృష్ణదేవరాయ మహిళా కళాశాలకు చెందిన అమలదాసు జ్యోతిక ఈ అవార్డుకు ఎంపిక అయినట్లు బి. ఆర్. అంబేద్కర్ జిల్లా సంబంధిత కళాశాల ప్రిన్సిపల్, డి ఐ ఈఓ ప్రకటించారు. ఈ అవార్డు ఈనెల 20వ తేదీన అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రులు చేతులు మీదుగా 20వేలు నగదు అవార్డు అందజేయనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గణేశుడు బ్రహ్మానందం తెలిపారు . అవార్డు కు ఎంపిక అయిన జ్యోతికను కళాశాల కరస్పాండెంట్ గణేశుల బ్రహ్మానందం, ప్రిన్సిపల్ గంధం శ్రీ రామమూర్తి, డైరెక్టర్ జగత సురేష్, గణేశుల సత్యనారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## వర్మి కంపోస్ట్ తయారీలో మెలకువలు పాటించాలి



రాజమహేంద్రవరం సిటీ జూలై 17 ప్రభాతవార్త చెత్త సేకరణతో తయారు చేసే వర్మి కంపోస్ట్ విధానంపై మెలకువలు పాటించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. శుక్రవారం ఉదయం రాలాచెరువులోని సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను ఆయన తనిఖీ చేశారు. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు నిర్మించిన ఈ యూనిట్ నిరుపయోగం కాకుండా సంపద సృష్టించాలని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి పారిశుధ్య కార్మికులు సేకరించిన తడి చెత్త తో పాటు రైతు బజార్ నుంచి వచ్చే వ్యర్థాలను సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ కు తరలించి సేంద్రియ ఎరువుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని. సేంద్రియ వ్యవసాయం పట్ల ఎక్కువమంది మగ్గుచూపుతున్నారని వివిధ రకాల వానపాములను ఉపయోగించడం ద్వారా సేంద్రియ వ్యర్థాలను నిర్వహించవచ్చును అన్నారు అవసరమైతే సాంకేతికతను అంది పుచ్చుకోవాలన్నారు. నేను వెంట ఎం హెచ్ ఓ వినూత్న శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిసె పర్యాటక వాహనాల భద్రతపై రవాణా శాఖ దృష్టి

### కీలక సూచనలు తెలియజేసిన రవాణా శాఖ అధికారి రాజేష్ కుమార్



రంపచోడవరం, జూలై 17: ప్రభాతవార్త. గుడిసె పర్యాటక ప్రాంతానికి వచ్చే సందర్శకుల భద్రత, పర్యాటక వాహనాల సక్రమ నిర్వహణ లక్ష్యంగా బొలెరో, జీపు వాహన యజమానులతో శుక్రవారం రంపచోడవరం రవాణా శాఖ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించినట్లు పోలవరం జిల్లా రవాణా అధికారి ఆర్. రాజేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం, మారేడుమిల్లి, పుల్లంగి, ఆకుమామిడికోట ప్రాంతాలకు చెందిన పర్యాటక వాహన యజమానులు పాల్గొన్నారు. గుడిసె పర్యాటక ప్రాంతంలో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వాహనంలో చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అలాగే వాహనాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు అధిక వేగం, అధిక లోడుతో ప్రయాణాలు చేయరాదని హెచ్చరించారు. డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పర్యాటకుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని రవాణా అధికారి స్పష్టం చేశారు. వాహన యజమానులు, డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేస్తూ పర్యాటకులకు సురక్షితమైన ప్రయాణ సేవలు అందించాలని సూచించారు.

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆర్థిక భరోసా..!

### కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం



ఎటపాక : జూలై 17 ( ప్రభాత వార్త/: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెరికోస్ వెయిన్స్ వ్యాధితో బాధపడుతున్న పేద , మధ్యతరగతి రోగులకు కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తోందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట పంచాయతీ గన్నేరుకొయ్యపాడు గ్రామానికి చెందిన బుడిపిటి కృష్ణార్జునరావు గత 3 సంవత్సరాలుగా వెరికోస్ వెయిన్స్ (కాళ్ల) వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న క్రమంలో ఈ విషయాన్ని బాధిత కుటుంబం స్థానిక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావుకు తెలియజేశారు. దాంతో ఆయన సమస్యను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2 లక్షల 74 వేలు మంజూరు కాగా విజయవాడలోని అభయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో బాధితుడు కృష్ణార్జునరావు రెండు కాళ్లకు వెరికోస్ వెయిన్స్ శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. ఈ క్రమంలో బాధితుని కుటుంబం సీఎం నారా చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మడకం నరసింహారావు , ముక్కెర భద్రరావు , మల్లెల లక్ష్మణరావు , గవ్వల పద్మ , జింక సోమమ్మ , బుడిపిటి వాణి , పల్లంటి అరుణ , బుడిపిటి నవ్య , సూదిపాక జయమ్మ , మార్త చంటి , కంగాల మంగ , బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### ఇంచార్జి సి. డి. పి. ఓ క్రాంతికుమారి



రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాత వార్త ంరాజవొమ్మంగి ఐ. సి. డి. ఎస్. ప్రాజెక్ట్ సమావేశం శుక్రవారం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల విధులు పట్ల అప్రమత్తం గా ఉంటూ సమయపాలనను పాటించాలని ఇన్ ఛార్జి సిడిపిఓ క్రాంతికుమారి అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. అత్యవసరమైతే సూపర్ వైజర్ కు చెప్పి వెళ్ళాలన్నారు. అంగన్వాడీ సేవలపై ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు వచ్చే ఐ. వి. ఆర్. ఎస్. ఫోన్ కాల్స్ పై అవగాహనను కల్పించాలన్నారు. మిషన్ వాత్సల్య పథకం పై గ్రామాల్లో మరింత అవగాహనను కల్పించి దరఖాస్తులు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే స్టాక్ పట్ల జాగ్రత్తలను పాటించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గ్రుడ్లు కలర్ కోటింగ్ లేకుండా తీసుకోరాదన్నారు. రికార్డులు నిర్వహణలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి సిడిపిఓ క్రాంతికుమారి, సూపర్ వైజర్స్ జి. వీరయ్యమ్మ, బి. అమ్మిరాజు, బి. పి. ఏ సోని, 103 మంది వర్కర్స్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు 6లో

## నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం సిటీ ,జూలై 17( ప్రభాతవార్త) స్కూల్ తరగతి గదుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వి ఎల్ పురం శ్యామలంబ మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం అలాగే6,7 8,9,10 తరగతుల విద్యార్థుల కోసం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యతను కచ్చితంగా పాటించాలని నిర్ణీత సమయానికి పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇటీవల ఈ పాఠశాలను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయడంతో గతంలో ఎనిమిదో తరగతి వరకు మాత్రమే ఉన్న బోధన ప్రస్తుతం 9 ,10 తరగతులకు కూడా విస్తరించిందన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో తగినంత తరగతి గదులు లేక విద్యార్థులు ఇరుకైన గదిలో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా సుమారు 80 లక్షల వ్యయంతో సిఎస్ఆర్ ద్వారా కొత్త తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టమని వివరించారు. తొలి దశలో నాలుగు క్లాస్ రూములను నిర్మిస్తుండగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మరింత విస్తరణకు అవకాశం ఉండేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఈయన వెంట డివిజన్ ఇంచార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ అడబాల రాజా, ఇంజనీర్ మాణిక్యాలరావు ,కూర్పు రామారావు ,ఐ కె శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రతి జిల్లాకు ఒక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్. ప్రభుత్వ విప్: దాట్ల సుబ్బరాజు



తాళ్లరేవు, జూలై 17 (ప్రభాతవార్త): ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటుచేసి గ్రామాల్లోని చెత్తను సేకరించనుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలు ద్వారా పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మేరకు తాళ్ళరేవు మండలానికి రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన 34 చెత్త సేకరించే రిక్షాలను గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయా పంచాయతీలకు పారిశుధ్య కార్మికులకు ఆయన అందజేశారు. ప్రజలంతా చెత్తను తడి, పొడి గా సిద్ధం చేసి తమ వీధులలోకి వచ్చే పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలన్నారు. చెత్త నుండి సంపద సృష్టించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశమని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏవో కె.సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవోలు సి హెచ్ ఎన్ ఎం ప్రకాష్, వి జె వి రమణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, ముమ్మిడివరం ఏఎంసి డైరెక్టర్ పెన్మెత్స శ్రీ లక్ష్మి, డిసి ఛైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, కూటమి నాయకులు ధూళిపూడి వెంకటరమణ, నడింపల్లి వినోద్, అత్తిలి బాబురావు, యనమదల విజయకుమార్, సతీష్ రాజు, జక్కా ప్రసాద్ బాబు, వాడ్రేవు వీరబాబు, పిల్లి సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, గంజా సూరిబాబు, రొళ్ల చక్రవర్తి, మేడిశెట్టి సత్యనారాయణ, గుత్తుల సూర్యనారాయణ, కుడుపూడి మల్లేష్, పితాని విష్ణు పాల్గొన్నారు.

## షహజాదే అలీ అస్గర్ కు ఘన నివాళి



మామిడికుదురు,జూలై 17(ప్రభాతవార్త) కర్బలా అమరవీరులు హజరత్ ఇమామ్ హుస్సేన్ తనయుడు ఆరు నెలల పసికందు షహజాదే అలీ అస్గర్ వీర మరణాన్ని స్మరించుకుంటూ ముస్లింలు అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలోని బార్గాహే ఫాతేమా జహెరా పంజా లో గురువారం రాత్రి మజ్లిస్ జరిగింది. ఈ మజ్లిస్ లో మత ప్రబోధకులు సయ్యద్ అబ్బాస్ బాఖరీ కర్బలా మైదానంలో అలీ అస్గర్ వీర మరణం పొందిన సంఘటనను భక్తులకు వివరించారు. భక్తులు కన్నీటి పర్యంతమయ్యారు. మజ్లిస్ అనంతరం ఊరేగింపు తీసి మాతం చేస్తూ గ్రామంలో ఊరేగించారు. సజ్జాద్ హుస్సేన్(సాజిద్)ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## ప్రపంచ లా దినోత్సవం సందర్భంగా నివాళులు



రామచంద్రపురం,జూలై 17 (ప్రభాతవార్త): ప్రపంచ లా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. న్యాయస్థాన ఆవరణలోని న్యాయదేవత విగ్రహానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లోవరాజు మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థ ప్రపంచ దేశాల్లో విశిష్ట గుర్తింపు పొందిందన్నారు. అనంతరం న్యాయవాదులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నీలం మధుసూదనరావు, ఉపాధ్యక్షుడు తారకేశ్వరరావు, సాదే నారాయణ, సీనియర్ న్యాయవాదులు వాడ్రేవు సాయిప్రసాద్, డి.వి.శాస్త్రి,పిల్లి మురళి, దొండపాటి సత్యనారాయణ, బులుసు వెంకటేశ్వరరావు, పృథ్వి,చక్రవర్తి, జానకి, దుర్గాదేవి, భవాని తదితర సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్యామ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గుంటూరి వైజయంతి కు అరుదైన సత్కారం
### ఎమ్మెల్యే కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా అవార్డు



కాకినాడ రూరల్, జూలై 17( ప్రభాతవార్త): స్త్రీలకు సాధికారత ఆశించే విధంగా నిరుద్యోగులకు ప్రభుత్వ శాఖలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా పలువురికి శిక్షణ ఇస్తున్న శ్యామ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గుంటూరి వైజయంతి కు ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ న్యూఢిల్లీ దుర్గాబాయి దేశ్ ముఖ్ అవార్డు తో అరుదైన సత్కారం లభించింది. కాకినాడ విద్యుత్ నగర్ లోని ఉమెన్స్ క్లబ్ లో దుర్గాబాయి దేశ్ ముఖ్ 117 వ జయంతి పురస్కరించుకుని ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కర్రి పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ ఇన్స్టిట్యూట్ వైజ శ్యామ్ కు 'దుర్గాబాయి దేశ్ ముఖ్ అవార్డు'ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామీణ బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా గళం విప్పాలని, మహిళా సాధికారత, విద్య, సామాజిక సేవా రంగాలలో దుర్గాబాయి దేశ్ ముఖ్ అందించిన అపారమైన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. సందర్భంగా శ్యామ్ ఇన్స్టిట్యూట్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది డైరెక్టర్ వైజ శ్యామ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ డబ్ల్యు సి అధ్యక్షురాలు భాను శేషు, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీకాంత్, వి.వి. లక్ష్మి, డాక్టర్ మాధవిజయలక్ష్మి పాల్గొన్నారు.

## నీట్ ఫ్రీ సీట్ సాధించిన విద్యార్థికి జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా సన్మానం:



జగ్గంపేట జూలై 17 (ప్రభాతవార్త ) జాతీయ స్థాయి నీట్ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించి వైద్య విద్యలో ఫ్రీ సీట్ సాధించిన గ్రామీణ విద్యార్థి కోసూరి తారక్ రామ్ ను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, కోసూరి తారక్ రామ్ తల్లిదండ్రులు ఇద్దరూ వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ ఐదు మార్కుల తేడాతో ఈ ఏడాది ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం అభినందనీయం అని అన్నారు. తారక్ రామ్ తల్లిదండ్రులు కోసూరి శ్రీనివాసరావు దంపతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లా మహేష్, వెంకటలక్ష్మి దంపతులు మనవడు. విద్యార్థి భవిష్యత్తులో గొప్ప వైద్యుడిగా ఎదిగి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పిల్లా మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో తిరుమల కాలేజీలో ఆయన ప్రోత్సాహంతో సీట్ ఇప్పించి ఈ స్థాయికి రావడానికి ఆయనే కారణం అని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యేకి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ఘనంగా ముగిసిన రెండు రోజుల
# కొబ్బరి నార (కాయర్) వ్యాపార అవగాహన సదస్సు

ముమ్మిడివరం, జూలై 17(ప్రభాతవార్త ) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి, యువతలో స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించేందుకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఇ ), కాయర్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల "కొబ్బరి నార వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ పథకాలు మరియు ప్రదర్శన"( వర్క్ షాప్ ఆన్ క్వాయర్ బిజినెస్ ఒప్పోర్ట్యూనిటీస్, ప్రభుత్వ పథకాలు మరియు ఎక్సపో ) సదస్సు శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. జూలై 16, 17 తేదీల్లో నిర్వహించిన ఈ సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి పారిశ్రామికవేత్తలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలు, కొబ్బరి ఆధారిత పరిశ్రమలపై ఆసక్తి కలిగిన యువత, రైతులు, వివిధ శాఖల అధికారులు విశేషంగా హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సాంకేతిక సదస్సులు, ప్రత్యక్ష ప్రదర్శనలు, నిపుణుల ప్రసంగాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి వై. ఖోమ్ నైడియా దేవి మాట్లాడుతూ, జిల్లాలో కాయర్ పరిశ్రమల అభివృద్ధికి ఈ సదస్సు ఒక కీలక వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన కాయర్ బోర్డు, మీపీజు అధికారులు, శిక్షకులు, నిపుణులు, సమన్వయకర్తలు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న వారు కాయర్ పరిశ్రమల స్థాపన, ఆధునిక యంత్రాల వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ విధానాలు, ఎగుమతి అవకాశాలు, ప్రభుత్వ సబ్సిడీలు, రుణ సదుపాయాలు, స్వయం ఉపాధి పథకాలపై సమగ్ర అవగాహన పొందారని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామికవేత్తల నుంచి డిమాండ్ ఉన్నట్లయితే భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన సదస్సులు, నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గ్రామీణ యువత, మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. కేవలం



కొబ్బరి నార పరిశ్రమలకే పరిమితం కాకుండా, జిల్లాలో సమృద్ధిగా లభించే అరటి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు, సహజ వనరుల ఆధారంగా అనుబంధ పరిశ్రమల స్థాపనకు కూడా ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని ఆమె స్పష్టం చేశారు. స్థానికంగా లభించే ముడి పదార్థాలను వినియోగించి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. పరిశ్రమల స్థాపనలో నైపుణ్యాభివృద్ధి ( స్కిల్ అప్ గ్రేడేషన్ ), వ్యాపార విస్తరణ ( బిజినెస్ అప్గ్రేడేషన్ ), ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఆర్థిక సహాయం, మార్కెటింగ్, బ్రాండింగ్ తదితర అంశాల్లో ప్రభుత్వం, సంబంధిత శాఖలు సంపూర్ణ సహకారం అందిస్తాయని ఆమె భరోసా ఇచ్చారు. పరిశ్రమలు స్థాపించాలనే ఆసక్తి ఉన్న యువత, మహిళలు, రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో కాయర్ బోర్డు నిపుణులు కాయర్ పరిశ్రమల ప్రస్తుత పరిస్థితి, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, నాణ్యత ప్రమాణాలు, ఎగుమతుల ప్రాధాన్యత, వ్యాపార విస్తరణకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా వివరించారు.( ఎంఎస్ఎంఇ) అధికారులు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, క్రెడిట్ గ్యారంటీ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. మహిళా పారిశ్రామికవేత్తలు తమ అనుభవాలను పంచుకుంటూ కాయర్ పరిశ్రమల ద్వారా ఉపాధి, ఆదాయ వృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు. ప్రదర్శనలో కాయర్తో తయారు చేసిన వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు, అలంకరణ వస్తువులు, గృహోపకరణాలు, ఉద్యానవన ఉత్పత్తులు, పర్యావరణ హిత ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సదస్సు ముగింపు సందర్భంగా పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత తమ సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాయర్ బోర్డు ప్రతినిధులు, ఎం ఎస్ ఎం ఇ అధికారులు, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు, స్థానిక మహిళా పారిశ్రామికవేత్తలు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## పార్కిన్సన్స్ బాధితులకు 'డీబీఎస్' పునర్జన్మ...
### మందులు పనిచేయని మొండి దశలో అద్భుత ఫలితాలు.... యువతనూ వెంటాడుతున్న నరాల క్షీణత రుగ్మత.... నిపుణుల అవగాహన సదస్సు.





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూలై17,ప్రభాతవార్త. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని శారీరకంగా, మానసికంగా కుంగదీస్తున్న పార్కిన్సన్స్ వ్యాధికి ఇప్పుడు అత్యాధునిక చికిత్సా విధానాలు ప్రాణదాతలుగా మారుతున్నాయి. ఒకప్పుడు వృద్ధాప్యానికే పరిమితమైన ఈ నరాల క్షీణత సమస్య, నేడు మారుతున్న జీవనశైలి కారణంగా యువతను సైతం బలితీసుకుంటుండటం ఆందోళనకరం. మెదడులో కదలికలను నియంత్రించే డోపమైన్ ఉత్పత్తి నిలిచిపోవడం వల్ల చేతులు, కాళ్లు విపరీతంగా వణకడం, కండరాలు బిగుసుకుపోవడం, నడకలో తడబాటు వంటి సమస్యలు తలెత్తుతాయి. అవగాహన లోపంతో చాలామంది ఈ రుగ్మతతో నరకప్రాయమైన జీవితాన్ని గడుపుతున్న నేపథ్యంలో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అమలాపురంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రి (హైటెక్ సిటీ) ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరో సర్జరీ, మూవ్‌మెంట్ డిజార్డర్స్ నిపుణుడు డాక్టర్ రాజేష్ అలుగోలు మాట్లాడుతూ.. వ్యాధి ప్రారంభ దశలో మందులతో నియంత్రించినా, క్రమేణా వాటి ప్రభావం తగ్గి పరిస్థితి జటిలంగా మారుతుందన్నారు. మందులు ఏమాత్రం పనిచేయని క్లిష్ట దశలో 'డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్' (డీబీఎస్) శస్త్రచికిత్స రోగులకు వరంగా మారుతోందని స్పష్టం చేశారు. ఈ ఆధునిక విధానం ద్వారా మెదడులోని అసాధారణ చర్యలను అత్యంత కచ్చితత్వంతో క్రమబద్ధీకరించి, రోగులు పరుల మీద ఆధారపడకుండా తమ పనులు తాము చేసుకుంటూ ఆత్మగౌరవాన్ని తిరిగి పొందేలా అద్భుత ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ఇటీవల కాలంలో ప్రచారంలోకి వచ్చిన కోతలేని అల్ట్రాసౌండ్ పద్ధతుల కంటే డీబీఎస్ విధానమే వైద్య ప్రమాణాల ప్రకారం అత్యుత్తమమైనదని డాక్టర్ రాజేష్ అలుగోలు కుండబద్దలు కొట్టారు. డీబీఎస్ ద్వారా మెదడుకు ఇరువైపులా సురక్షితంగా చికిత్స చేయడంతో పాటు, రోగి భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా పరికరం పనితీరును మార్చుకునే వెసులుబాటు ఉండటం దీని ప్రధాన బలమన్నారు. సరైన సమయంలో అత్యాధునిక సాంకేతికత కలిగిన ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటే బాధితులు సైతం సాధారణ, సంతోషకరమైన జీవితం గడపవచ్చని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి కోస్టల్ ఆంధ్రా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వి. సాయి కిరణ్ పాల్గొన్నారు.

## అయినవిల్లి మండలంలో మట్టి మాఫియా



అయినవిల్లి జూలై 17 ప్రభాతవార్త అయినవిల్లి మండలం మట్టి మాఫియా కేంద్రబిందువుగా మారుతుంది బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం మడిపల్లి గ్రామం నుండి అక్రమం మట్టి తవ్వకాలు ఇతర మండలాలకు యదేచ్చిగా సాగుతున్నాయి కొందరు రాజకీయ నాయకులు ప్రమేయం ఉండటం వల్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం రాత్రి సమయంలో యదేచ్చగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి రావులపాలెం కొత్తపేట తదితర మండలాలకు సరఫరా చేస్తున్నారు మండలంలో అధికారులు మట్టి లారీలను వదిలేయడంతో గురువారం రాత్రి వాడపాలెం వద్ద కొత్తపేట పోలీసులు సాధారణ తనిఖీల్లో భాగంగా మట్టి లారీలను పట్టుకున్నారు అయినవిల్లి మండలం నుండి గత కొంతకాలంగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నారని పక్క రైతులు ఆరోపిస్తున్నారు

## కరెంట్ షాక్ తో ప్రోక్లైనర్ ఆపరేటర్ మృతి...



సఖినేటిపల్లి జూలై17, ప్రభాత వార్త: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్యి గ్రామ పంచాయతీ వెంకటగిరి -2కు చెందిన కంచరాన రమేష్ వయసు 41 సం.లు ప్రోక్లైనర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నట్లు ది 16 తేదీ ఉదయం 9:30 గంటల సమయంలో బి శివ రొయ్యల చెరువు వద్ద ప్రోక్లైన్ తో మట్టి తవ్వుతూ ప్రోక్లైన్ గట్టు పైకి తీసుకుని వచ్చి చైన్ కింద భాగంలో మట్టిని తీయు చుండగా గట్టు మట్టిలో కింద ఉన్న కరెంటు వైర్లు కట్ అయి సప్లై కరెంట్ వచ్చి అక్కడికక్కడే చనిపోయినట్లు నిర్ధరణ, తగు చర్య నిమిత్తం అతని అక్క అయినా బిమ్మిడి రత్నకుమారి ఫిర్యాదు చేయగా సదర్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు, పంచ నామాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సత్యారావు తెలిపారు.

## శరభవరం బాలికల హాస్టల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన దేవీపట్నం ఎస్ఐ షరీఫ్




దేవీపట్నం, జూలై 17 ప్రభాతవార్త : దేవీపట్నం మండలంలోని శరభవరం బాలికల హాస్టల్‌లో మహిళల భద్రత, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు మరియు అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళల రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్యపరమైన సమస్యలు, సైబర్ మోసాల నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశాలపై వివరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన పోలీసు, మహిళా భద్రత హెల్ప్‌లైన్ నంబర్ల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినులు నిర్భయంగా సమస్యలను తెలియజేయాలని, అనుమానాస్పద సంఘటనలపై వెంటనే పోలీసులను సంప్రదించాలని దేవి పట్నం ఎస్ ఐ షరీఫ్ సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సాగునీటి పారుదలకు అడ్డంకులు కలిగించిన కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయ్యండి..
### జిల్లా ఎస్పీకి సూచించిన మంత్రి రామానాయుడు..




అంబాజీపేట,జూలై 17 (ప్రభాతవార్త): నీటిపారుదల శాఖ అనుమతి లేకుండా ముక్కామల- నడిపూడి కాలువ గట్టు ప్రాంతంలో రివిట్ మెంట్ (సీసీ వాల్) నిర్మాణాన్ని చేపడుతున్న కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయ్యాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకు సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో సాగునీటి కాలువల పర్యవేక్షణకు విచ్చేసిన ఆయన ముక్కామల, మొసలపల్లి సమీపంలో నిర్మిస్తున్న రిటైనింగ్వాల్ ను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీరు విడుదల సమయంలో పనులు ఎందుకు ప్రారంభించారని సంబంధింత కాంట్రాక్టర్ను మంత్రి ప్రశ్నించారు. ఈ సమయంలో పనులు చేపట్టడం వల్ల వేలాది ఎకరాలలో సాగునీటి ఎద్దడి వచ్చి పంటలకు నీరు అందడంలేదన్నారు. దీనికి సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని సూచించారు. అలాగే ఎవ్వరి అనుమతితో పనులు చేపడుతున్నారని మంత్రి అధికారులు, కాంట్రాక్టర్ను ప్రశ్నించారు. దీంతో ఆర్అండ్ బి శాఖ అనుమతితో పనులు ప్రారంభించామని చెప్పడంతో మంత్రి నిమ్మల కాంట్రాక్టర్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ సంబంధం లేకుండా పనులు చేపడతారా అంటూ మండిపడ్డారు. అలాగే కాలువను సగం మూసివేయడంపై ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆరాతీశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో ఆయన ఫోన్లో మాట్లాడారు. సంబంధిత శాఖ అనుమతులు లేకుండా కాంట్రాక్టర్ పనులు చేపట్టి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాంట్రాక్టర్పై క్రిమినల్ కేసు నమోదు చేయ్యాలని ఎస్పీని ఆదేశించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చెయ్యాలని సూచించారు. పనులు వద్ద మిషన్లు ఎక్కువగా ఏర్పాటు చేసి ఫ్లడ్లైట్ల సాయంతో రాత్రి, పగలు పనిచేయ్యాలని సూచించారు. అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఇరిగేషన్ శాఖాధికారులపై మంత్రి రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లక్కవరం అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ వెదజల్లిన అటవీశాఖ



మోతుగూడెం జూలై:17 ప్రభాతవార్త పోలవరం జిల్లా చింతూరు మండలం లక్కవరం గ్రామంలోని లక్కవరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పీపుల్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు అటవీ శాఖ సంయుక్తంగా ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీపుల్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ నాగేంద్ర గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అటవీ విస్తీర్ణం పెంపు జీవ వైవిధ్య సంరక్షణ కోసం సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా పాల్గొని తయారు చేసిన సీడ్ బాల్స్ను అటవీ ప్రాంతంలో వెదజల్లడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయకుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సరిత కుమారి ఫారెస్ట్ బేస్ క్యాంప్ ఆఫీసర్లు భద్రయ్య, భీమయ్య నవీన్ వెంకటేష్ అలాగే పీపుల్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ముమ్మడి అశోక్ పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డలారా 20 న భారీ బహిరంగ సభకు చలో రంపచోడవరం



వి.ఆర్.పురం,జూలై 17, ప్రభాతవార్త

మన్యంలోని గిరిజనులకు రక్షణ కవచమైన 1/70 చట్టం పరిరక్షణ, జిఒ నెంబర్ 3 పునరుద్ధరణ కొరకు 20 వ తేదీన రంపచోడవరంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన, ఆదివాసీ భారీ బహిరంగ సభకు గ్రామ గ్రామం నుండి గిరిజనం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కారం.సుందరయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని కుంజవారిగూడెం గ్రామంలో జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో సుందరయ్య పాల్గొని మాట్లాడారు. గిరిజన చట్టాలను నిర్వీర్యం చేయాలనే కుట్రతో కేంద్ర ప్రభుత్వం 1/70 చట్టాన్ని ఎత్తివేయాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. గిరిజనుల హక్కుల సాధన, చట్టాల పరిరక్షణ కోసం ఐకమత్యంతో పోరాడదామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సోయం.చిన్నబాబు, మోసం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక వార్త


## చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారిని సన్మానించిన ట్రైఫెడ్ ప్రతినిధులు.




చింతూరు జూలై 17 ప్రభాత వార్త. చింతూరు ఐ టీ డి ఏ లో నిర్వహించిన గిరిజన మేళా విజవంతం కోసం కృషి చేసిన చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ ను ట్రైఫెడ్ ప్రతినిధి ఎస్. జి. చల్వాది డిప్యూటీ మేనేజర్ ట్రైఫెడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గిరిజన ఉత్పత్తులను ట్రైఫెడ్ ద్వారా దేశీయ మార్కెట్ లో కి తీసుకొని వెళ్ళటానికి వచ్చిన ట్రైఫెడ్ ఎస్. జి.చల్వాదిని చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ ఘనంగా సన్మానం చేసి పైడిగూడెం టాస్సార్ ఉత్పత్తులను బహుమానంగా ఇచ్చారు.

## మరిడమ్మ అమ్మవారికి బంగారు కనురెప్పలు బహుకరణ



పెద్దాపురం జూలై 17 (ప్రభాత వార్త ) కోరిన కోరికలు తీర్చే ఇల వేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడ మ్మ అమ్మవారికి దాతలు బంగారు కనురెప్పలు బహుకరించినట్లు ఆలయ ఈఓ కె.విజయలక్ష్మి తెలిపారు. దాతలు పడాల కృష్ణ దంపతులు మొక్కులో భాగంగా 30 గ్రాముల బంగారంతో తయారు చేసిన కనురెప్పలు బహుకరించారు. ఈఓ విజయలక్ష్మి దాతలకు ఆలయ అర్చకులచే వేద ఆశీర్వచనం, అమ్మవారి శేష వస్త్రం,ప్రసాదం,చిత్ర పటం అందించి సత్కరించారు.

## మహిళా చట్టాలపై గ్రామాల్లోకి మరింత అవగాహన కల్పించాలి..
### సి. ఐ. సన్యాసినాయుడు




రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త అంగన్వాడీ వర్కర్స్ గ్రామాల్లో మహిళా చట్టాలు, శక్తి యాప్ పై విస్తృతంగా అవగాహనను కల్పించాలని రాజవొమ్మంగి సి. ఐ. సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఇన్ ఛార్జి సిడిపిఓ క్రాంతికుమారి అధ్యక్షతన ఎస్. ఐ. వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ప్రాజెక్ట్ సమావేశం సి. ఐ. మాట్లాడుతూ ఆన్ లైన్ మోసాల్లో భాగంగా ఓ టి పి చెప్పితే మీకు నగదు జమచేస్తామని వచ్చే ఫోన్ కాల్స్ కు స్పందించి మోసపోవద్దని అన్నారు. గంజాయి వల్ల జరిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలు జరుగకుండా పోలీసులు సహకారంతో నిర్మూలన చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలను ఎస్. ఐ. వెంకట్రావు అవగాహనను కల్పించారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగితే సి. ఐ. 9440900764, రాజవొమ్మంగి ఎస్. ఐ. 9440900765, జడ్డంగి ఎస్. ఐ. 9440900766 కు ఫోన్ చేసి తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో సి. డి. పి. ఓ. క్రాంతికుమారి, సూపర్ వైజర్స్ జి. వీరయ్యమ్మ, అమ్మిరాజు, బి. పి. ఏ సోని, చక్రవేణి, కానిస్టేబుల్ దేవుడు, సిబ్బంది,103 మంది వర్కర్స్ పాల్గొన్నారు.

## జగన్ 2.0 సూపర్ యాప్ ను ప్రారంభించిన మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



తుని, జూలై 17,( ప్రభాతవార్త ) జగన్ 2.0 సూపర్ యాప్ ను మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షుడు దాడిశెట్టి రాజా శుక్రవారం ప్రారంభించారు. తుని మండలం ఎస్ అన్నవరంలోని వైసిపి కార్యాలయ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైసిపి నేతలు,కార్యకర్తలతో కలిసి జగన్ 2.0 సూపర్ యాప్ పోస్టర్ ను మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 80 శాతం మీడియాని అధికార పార్టీకి అనుకూలంగా మలుచుకున్నారన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు వాడే సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారన్నారు. జగన్ 2.0 సూపర్ యాప్ కార్యకర్తలకు నేతలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం జాతి శ్రేయస్సు కోసం ఉన్నత పదవులను సైతం తృణప్రాయంగా విడిచిపెట్టిన మహా నేత అని కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు రేలంగి రమణ గౌడ్,లగుడు శ్రీను, గంటా చక్రరావు, దుంగల నాగేశ్వరరావు, బోడపాటి సతీష్, చింతకాయల చిన్నబాబు పాల్గొన్నారు.

## లోవ శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్న ఆషాడమాస ఉత్సవాలు
### సామూహిక కుంకుమ పూజల లో పాల్గొన్న ఎమ్మెల్యే యనమల దివ్య



తుని, జులై 17,( ప్రభాతవార్త ) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గా విరాజిల్లుతున్న తుని మండలం లోవ శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి ఆషాడ మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దేవస్థాన ప్రాంగణంలో 1008 మంది సుహాసిని లతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆషాడ మాస ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ విప్, తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య శ్రీ తలుపులమ్మ అమ్మవారికి చీర,సారె సమర్పించారు. అనంతరం సామూహిక కుంకుమ పూజలలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్యే యనమల దివ్య కు వేద ఆశీర్వచనం అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తుని నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థినులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజలలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి కుంకుమ,ప్రసాదం అందజేశారు. ఆషాడ మాస ఉత్సవాలను పురస్కరించుకొని అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన చైర్మన్ పెంటకోట భాస్కర సత్యనారాయణ, దేవస్థానం ఈవో పెనుమత్స విశ్వనాథరాజు దేవస్థాన సిబ్బంది, ధర్మకర్తల మండల సభ్యులతో కలిసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, కూటమి నేతలు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

సీతానగరం, జూలై 17, (ప్రభాతవార్త): ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు వరి సాగుపై ఆధారపడకుండా, నీటి లభ్యతను బట్టి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టిసారించాలని మండల వ్యవసాయ అధికారి ఏ.గౌరీదేవి సూచించారు. వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున జొన్న, సజ్జ, రాగులు, పెసర, మినుము, కంది, నువ్వులు వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు తమ నేల స్వభావం, నీటి వనరులను బట్టి రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి తగిన పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. శాస్త్రీయ సాగు పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి, ఆదాయం మెరుగుపరచుకోవచ్చని ఆమె తెలిపారు. ౦౦

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps